ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వర్షారౌత్‌ను ప్రశ్నించిన ఇడి అధికారులు 5లో
తైవాన్ కీలక అధికారి అనుమానాస్పద మృతి

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

7-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 188, పేజీలు : 10+4 వెల : 8.00

# రాష్ట్రంలో 16 హెల్త్ హబ్‌లు



## మూడేళ్లలో రూ.100కోట్లతో 100పడక ఆస్పత్రులు నిర్మించేవారికి ఉచితంగా ఐదెకరాల భూమి

## అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి

## అవినీతి విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు6 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైద్యఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు16 హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారుకనీసం రూ.100కోట్లు పెట్టుబడితో 100 పడకల మల్టీ/సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని 3 ఏళ్లలో పూర్తి చేసే విధంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు.ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి ప్రతి జిల్లా కేంద్రంలోను,నగరపాలక సంస్థ పరిధిలోను హెల్త్‌హబ్‌ను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.ఏపీ ఈ విషయంలో జిల్లాల కలెక్టర్లుకు,నగరపాలక సంస్థల కమిషనరులకు ప్రభుత్వం తరపున మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 5 ఎకరాలు వరకు భూమిని ఉచితంగా మార్గదర్శక పద్దతిలో కేటాయించాలని ఆదేశించారు.ముందుకుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో హెల్త్‌హబ్‌లు ఏర్పాటు చేసి,క్రమంగా దశల వారిగా అన్ని జిల్లా కేంద్రాల్లోను హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది.ఈ క్రమంలోనే అన్ని జిల్లా కేంద్రాల్లో హబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను సమూలంగా మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆధునీక వైద్యం,సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ఇక జిల్లా,రాష్ట్రం దాటి పోనవసరంలేదన్నారు.క్యాన్సర్,గుండె సంబంధిత చికిత్సలు,నెప్రాలాజీ, యురాలజీ, ఆర్థోపెడిక్ చికిత్సలతో సహా అన్ని ఇతర వ్యాధులకు సూపార్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులకు 50శాతం బెడ్లు కేటాయించడం ద్వారా అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలాజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు ఇంటి దగ్గరల్లో లభ్యమగుతాయన్నారు,ఆరోగ్యంతో పాటుగా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ముఖ్యంగా సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.ప్రతి సంక్షేమ వసతి గృహాన్ని తరచుగా వైద్య ఆరోగ్యకార్యకర్తలు,వైద్యాధికారులు సందర్శిస్తారన్నారు.ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న కార్యచరణను అనుసరించి నాడు-నేడులో భాగంగా హాస్టళ్ళలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా ≫2



## ఉపరాష్ట్రపతిగా
# ధన్‌ఖడ్ ఎన్నిక

మొత్తం పోలయిన ఓట్లు: 725
ధన్‌ఖడ్- 528
మార్గరెట్ ఆల్వ- 182
11న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారత ఉపరాష్ట్రపతిగా పశ్చిమబెంగాల్ గవర్నర్ జగదీప్ ధన్‌ఖడ్ ఎన్నికయ్యారు. విపక్ష కూటమి అభ్యర్థి మార్గరెట్ ఆల్వాపై ఆయన విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. పోలింగ్‌లో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ అభ్యర్థిగా పోటీ చేసిన జగదీప్‌ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు రాగా ఆయనపై పోటీ చేసిన విపక్షాల అభ్యర్థి మార్గరెట్ ఆల్వాకు 182 ఓట్లు మాత్రమే వచ్చాయి.శనివారం పార్లమెంటు హాలులో పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు జరిగింది. మొత్తం 780మంది ఓటర్లలో 725మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 15ఓట్లు చెల్లని ఓట్లుగా ప్రకటించారు. మొత్తం 92.94 శాతం ఓట్లు పోలయినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. విజేతకు 356 ఓట్లు రావాల్సి ఉంటుంది. అదే ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు రావడంతో ఆయనే విజేతగా ప్రకటించారు. చెల్లుబాటు అయిన ఓట్లలో ధంకర్‌కు 74.36 శాతం ఓట్లు వచ్చాయి. గడచిన ఆరు పర్యాయాలు జరిగిన ≫2




## వినూత్న రాకెట్ నేడు నింగిలోకి

ఇస్రోకు గేమ్ ఛేంజర్ ఎస్ఎస్ఎల్‌వి

అమెరికా స్పేస్ ఎక్స్ కన్నా తక్కువ రోజుల్లో తయారీ

అంతరిక్షంలోకి ఆజాది శాట్, ఈవోఎస్2 ఉపగ్రహాల ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 6 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో కీలక ఘట్టానికి చేరువయ్యారు. తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం అనే లక్ష్యంతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ) పేరుతో సిరీస్‌లోని తొలి రాకెట్ నిర్మించి ప్రయోగిస్తున్నారు. భారత్ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలు స్వయంగా తయారు చేసుకోవడం ప్రారంభించిన తర్వాత ఇది 6వ రకం ఉపగ్రహ ప్రయోగ వాహకనౌక. శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎల్‌వీ), ఆగ్మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వీ), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ), జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ)లతో పాటు అతి పెద్ద రాకెట్ జీఎస ఎల్‌వీ మార్క్3 సిరీస్‌లను భారత శాస్త్రవేత్తలు విజయవంతంగా రూపొందించి ఉన్నారు. ప్రస్తుతం 6వ తరహా రాకెట్ శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. ప్రతికూల వాతావరణం భయపెట్టినప్పటికీ శనివారం ఆకాశం మరోసారి ప్రశాంతంగా మారడంతో శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లుగానే ఆదివారం ఉదయం 9.18 గంటలకు ఎస్ఎస్ఎల్‌వీ-డీ1 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి కేవలం 7 గంటల కౌంట్‌డౌన్ సమయాన్ని తీసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున 2.18 గంటలకు కౌంట్‌డౌన్ మొదలవుతుందని ఇస్రో వర్గాలు వెల్లడించాయి. ఈ రాకెట్ ద్వారా భారత భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-02తో పాటు 750 మంది బాలికలు రూపొందించిన ఆజాద్‌కి శాట్ ఉపగ్రహాలను భూమినుంచి 356 కిలో ≫2



## తెలంగాణ సహా
# 7 రాష్ట్రాల్లో హై అలర్ట్

## అధికంగా పెరుగుతున్న కరోనా కేసులు

## ఒక్క రోజులో 19 వేలు పైనే, మరో 49 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతోకేంద్రం ఏడు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీచేసింది. ఢిల్లీతోపాటు మరు ఆరు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతుండటంతో పరీక్షలు పెంచాలని, కేసులను వెంటనే గుర్తించి కొవిడ్ నిబంధనలు వెంటనే అమలుచేయాలనిఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్‌భూషణ్ హెచ్చరికలు జారీ చేసారు. రానున్న పండుగ లసీజన్‌లో జనసమూహాలు మరింతపెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల వైరస్ వ్యాప్తికి ఎక్కువ దోహదకారి అవుతుందని వెంటనే కట్టడి కార్యాచరణ వేగవంతంచేయాలని ఆదేశించారు. ఏడురాష్ట్రాల్లోని అన్ని జిల్లా ల్లోను ముందు పరీక్షలు ముమ్మరంచేయాలని ఆర్‌టిపిసిఆర్, ర్యాపిడ్ యాంటిజెన్ పరీక్షలు మరింతగాచేయాలని సూచించారు. ఎక్కువ కేసులున్న జిల్లాలను మరింతగా పర్యవేక్షణచేయాలని, పాజిటివ్‌రేటు ఎక్కువ ఉన్న క్లస్టర్లపై ప్రత్యేకకార్యాచరణ అమలుచేయాలని కోరారు. ఢిల్లీకిరాసిన లేఖలో దేశరాజధానిలో కూడా ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని, సగటున రోజుకు 811కేసులు చొప్పున గడచిన ≫2

# విశాఖలో తొలి మంకీపాక్స్?

## ఆందోళనలో ప్రజలు: భయం అక్కరలేదంటున్న జిల్లా వైద్యశాఖాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి

**జ్ఞానాపురం (విశాఖపట్నం), ఆగస్టు 6, ప్రభాతవార్త:** విశాఖలో తొలి మంకీఫాక్స్ వైరస్ కేసు నమోదైనట్టు తెలుస్తోంది. ఈ కేసు పుర్వాపరాలను చెప్పడానికి జిల్లా వైద్యశాఖ ఇష్టపడటం లేదు. విశాఖలో మంకీఫాక్స్ తొలికేసు నమోదు కావడంతో నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇప్పటివరకు సుమారు నాలుగు మంకీఫాక్స్ కేసులు నమోదు కావడం, తాజాగా విశాఖలో ఈ కేసు వచ్చినట్టు వైద్యులు బహిర్గతం చేయడంతో మంకీఫాక్స్ అనుమానిత కేసు విశాఖ చేరిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 23ఏళ్ళ వైద్య విద్యార్థికి ఈ వ్యాధి సోకినట్టు వైద్యవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ విద్యార్థి ఇటీవల హైదరాబాద్ నుంచి విశాఖ వచ్చినట్టు తెలుస్తుంది. దీనిపై జిల్లా వైద్యశాఖాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. వైద్య విద్యార్థిని కెజిహెచ్‌లో చికిత్స అందించేందుకు తొలుత జిల్లా వైద్యశాఖ కెజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి అంగీకరించలేదని తెలుస్తోంది. ఇప్పటికే కోవిడ్ కేసులు, అత్యవసరంగా వైద్యం అందించే కేసులకు అవసరమైన వసతులు మాత్రమే ≫2

## కుప్పం టౌన్‌బ్యాంక్‌లో
# రూ 2.43కోట్లకు తేలని లెక్కలు

## రీ ఆడిటింగ్‌లో స్పష్టం

## తాత్కాలిక ఉద్యోగులకు కీలక కుర్చీలు ఇచ్చే యత్నాలు?

## బ్యాంకు మనుగడపై ఖాతాదారుల్లో ఆందోళన



కుప్పం పట్టణంలోని సహకార టౌన్‌బ్యాంక్

**కుప్పం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** సుమారు వంద సంవత్సరాల చరిత్రకు దగ్గరవుతున్న కుప్పం సహకార కోఆపరేటివ్ టౌన్‌బ్యాంక్‌లో గత ంలో బంగారు రుణాల పేరిట, నగదు లోన్ల పేరిట దాదాపు 2 కోట్లకు పైగా నిధులు పక్కదారి పట్టిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఈ నగదుకు సంబంధించి ప్రస్తుతం మరోమారు బ్యాంకు పాలకవర్గం 2018-19సం॥ కుగాను రీ ఆడిటింగ్ చేయించగా సుమారు 2.43కోట్ల రూపాయలకు సంబంధించి లెక్కలు తేలలేదని ఆడిటింగ్ అధికారులు నిర్ధారణ చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. దీంతో బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో ఖాతాదారులు ఆందోళనకు గురవుతున్నారు. వైకాపా అధికారంలో వచ్చాక 2020లో టౌన్‌బ్యాంక్ ఛైర్మన్‌గా పివి ఉపేంద్రకుమార్ మరో ఇద్దరి ్ని పిఐసి కమిటీ సభ్యులుగా నియమించారు. నూతన బ్యాంకు కమిటీ బ్యాంకు పరిధిలో సుమారు రెండు కోట్ల మేర నిధులు పక్కదారి పట్టాయని అవకతవకలు వెలికితీయడంతో ఈ విషయం చర్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో బ్యాంకుకు చెందిన ఐదుమంది ఉద్యోగులను అప్పట్లోనే తొలగించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ వ్యవహారంలో మరో ఇద్దరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు నిర్ధారించి వారిని విధులనుంచి తొలగించారు. గతంలో 2కోట్ల రూపాయల పక్కదారి వ్యవహారంలో సుమారు 70లక్షల దాకా మాత్రమే రికవరీ అయినట్లు సమాచారం. అయితే బ్యాంకులో జరిగిన కుంభకోణం వెలికితీసిన పాత పాలకవర్గాన్ని కాదని ఈ వ్యవహారం ఇలాగే కొనసాగుతుండగా టౌన్‌బ్యాంక్‌కు ఈఏడాది ఫిబ్రవరిలో ఛైర్మన్‌గా భాగ్యరాజ్ ప్రభంజన్ ఛైర్మన్‌గా మరో ఇద్దర్ని సభ్యులుగా కొత్త పాలకవర్గాన్ని నియమించారు. నూతన పాలకవర్గం గతంలో బ్యాంకులో జరిగిన అవకవతకలకు సంబంధించి విధుల నుంచి తొలగించిన ఇద్దర్ని అధికార పార్టీ నేతల ఒత్తిడితో మరలా ఉద్యోగంలో తీసుకున్నట్లు సమాచారం. రీ ఆడిటింగ్‌లో వారి తప్పు లేదని తెలిస్తే కొనసాగిస్తామని లేకుంటే విధులనుంచి తొలగిస్తామని చెప్పి పాలకవర్గం ≫6

# సిఎం జగన్ హస్తినకు పయనం

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.ఆయన శనివారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస జూనియర్ కాలేజీ మైదానంలో జరిగిన శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ కుమారుడి వేడుకల్లో పాల్గొన్నారు.వధువరులను దీవించారు.అనంతరం విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.ఈరాత్రికి వన్‌జన్‌పథ్‌లో ఆయన బస చేస్తారు.ముఖ్యమంత్రి ఢిల్లీ చేరుకున్న సందర్భంలో పార్టీకి చెందిన ఎంపీలు ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి 7వ తేది ఆదివారం ఉదయం 9జ30గంటలకు రాష్ట్రపతిభవన్ చేరుకుంటారు.ఆ తరువాత నుంచి సాయంత్రం 4.30గంటల వరకు అక్కడే జరిగే నీతి ఆయోగ్ గవరి ్నంగ్ కౌన్సిల్ ఏడవ సమావేశంలో పాల్గొంటారు. సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షాలను కలుసుకునే అవకాశం ఉంది.

## ప్రధానితో చంద్రబాబు భేటీ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాత వార్త ప్రతినిధి:** అజాదీకా అమృ త్సోవ్ సందర్భంగా శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన సమావేశంలో ఏపీ విపక్షనేత చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం చంద్రబాబుతో ప్రధాని నరేం ద్రమోడీ చాలా స్వల్పకాలం పాటు ముచ్చటించారు.వీరిద్దరు మాట్లాడుకోవడం విపక్షవర్గాలు ప్రాధాన్యతంశంగా ప్రచారం చేస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత మోడీ, చంద్ర బాబులు ప్రత్యేకంగా సమావేశమైన సందర్భాలు లేవు.అయితే నేటి పరిణామం రాజకీయ దిశలో చోటు చేసుకుందనే ప్రచారం జరుగుతుంది. ఏపీలో పవన్ నేతృత్వంలో జెసీపీ. బీజేపి, టీడీపి నడుమ పొత్తు ఉండే అవకాశాలున్నాయనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని చంద్రబాబుతో మాట్లాడటం విశేషతతో కూడుకున్న అంశంగా ప్రచారం జరుగుతుంది. ప్రచారంలో వున్న మరో సమాచారాన్ని అనుసరించి మోడీ చంద్రబాబుల నడుమ అయిదు నిమిషాలకు మించి చర్చ జరగలేదంటున్నారు. చంద్ర బాబును మోడీ ఆయన ఆరోగ్యం గురిం, ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరి గురించి ఆరా తీసారంటున్నారు.

## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 58.80 కోట్లు |
| మరణాలు | 64.34 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 19,406 |
| మరణాలు | 49 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 652 |
| మృతులు | 0 |





శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ధన్‌ఖడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎంపి విజయసాయిరెడ్డి

## ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌ఖడ్‌ను అభినందించిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** భారతదేశ 14వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌కర్‌కు శనివారం వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ ఛైర్మన్‌గా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రజల సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో ధన్‌కర్ చారిత్రక పాత్ర పోషిస్తారని తాను ఖచ్చితంగా అనుకుంటున్నట్టు విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా వివరించారు.

## ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ఎన్నిక

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతోగెలిచిన అభ్యర్థిగా జగదీప్ ధన్‌ఖడ్‌నిలిచారు. 1997నుంచి చూస్తే ధన్‌ఖ డ్‌కే అత్యధిక మెజార్టీ లభించింది. సుమారు 55 ఎంది ఎంపిలు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓట్లు వేయలేదని అధికారికంగా నిర్ధారణ జరిగింది. బెంగాల్ తృణమూల్‌కాంగ్రెస్‌కు మొత్తం 36 మంది ఎంపిలున్నారు. వారిలో 23గ్గురు లోక్‌సభలో ఉన్నారు. వీరంతా కూడా ఎన్నికల్లో పాల్గొనలేదు. అయితే ఇద్దరు ఎంపిలు మాత్రం తమ ఓట్లువేసారు. విపక్ష అభ్యర్థి మార్గరెట్ ఆల్వా ధంకర్ విజయంపై ఆయన్ను అభినం దించారు. వివిధప్రతిపక్షాల నాయకులకు కూడా ఆమె తనకు సహరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యాయి. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాసామ్యపటిష్టత, పార్ల మెంటు హుందా తనాన్ని పునరుద్ధరించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని ఆళ్వా ఈసందర్భంగా పేర్కొన్నారు. 1951 లో జాట్‌కుటుంబంలో జన్మించిన ధంకర్ రాజస్థాన్‌లోని కిథానాఅనే చిన్నగ్రామంనుంచి అంచలెంచెలుగా ఎదిగారు. ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి చీఫ్ జెపినడ్డాలు ధన్‌ఖడ్‌ను అభినందించారు. ధంకర్‌కు ఎన్డీయేతర పక్షాలనుంచి కూడా మద్దతు లభించింది. నవీ న్‌పట్నాయక్ బిజుజనతాదళ్, జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్, మాయా వతి బహుజన్‌సమాజ్‌పార్టీ, చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ, జార్ఖండ్‌ముక్తి మోర్చా, అకాలిదళ్, ఏక్‌నాథ్‌షిండే శివసేన వర్గాలు మద్దతిచ్చాయి. తెలంగాణ రాష్ట్ర సమితి, ఆమ్‌ద్మీపార్టీ, శివసేన ఉద్ధవ్ థాకే వర్గానికి చెందిన తొమ్మిది మంది ఎంపిలు మాత్రం మార్గరెట్ ఆల్వాకు మద్దతిచ్చారు.



శనివారం పార్లమెంట్ భవనం వద్ద టీడీపి పార్లమెంట్ సభ్యులతో చంద్రబాబు

# రాష్ట్రంలో 16 హెల్త్ హబ్‌లు

అందజేయాలి. కాబట్టి హాస్టళ్ళలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్ళలో మార్పులు చేస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటిం చామన్నారు. అన్నట్లుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన అనేక సంక్షేమ పథకాలపై ఆయా ప్రభుత్వ యంత్రాంగానికి చెందిన అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. ఈ విషయంలో విషయంలో క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత యంత్రాంగం వరకు అలసత్వం ఉండకూడదన్నారు. అధికార యంత్రాంగంతో సహా ఏ రంగంలోనైనా అవినీతిని ఎంత మాత్రం సహించేది లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. అవినీతి నిరోధానికి తీసుకున్న చర్యలపై 14400 కాల్‌సెంటర్, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక, ఐఐఎమ్ అహ్మదాబాద్ నివేదిక, రివర్స్‌టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ తదతర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు..1902 నెంబర్‌ను ఏసీబీతో అనుసంధానం చేయలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి అవినీతిపై వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను మానిటరింగ్ చేసే వ్యవస్థ బలంగా ఉండాలన్నారు, 1902కు వచ్చే కాల్స్‌పై బలోపేతమైన అమలు విభాగం ఉండాలన్నారు., దీనికి కలెక్టర్ కార్యాలయాను కూడా అనుసంధానం చేయాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కారంలేని విధానాలతో మనం ముందుకు వెళ్ళాలన్నారు. అవినీతి అంటే భయపడే స్థాయికు రావాలన్నారు. 14400 నెంబర్‌పై మరింత ప్రచారం నిర్వహించాలని, పర్మినెంట్ హోర్డింగ్స్ పెట్టాన్నారు. కొన్ని అవినీతి కేసుల విచారణ 25 ఏళ్ళుగా కొనసాగుతుందంటే అవినీతి నిరోధకత విషయంలో సీరియస్‌గా లేమనే సంకేతాలు ప్రజల్లోకి వెడుతున్నాయన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత వెంటనే చర్యలు తీసుకునేలా విధానాలు ఉండాలన్నారు. దీనికోసం అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చేలా బిల్లును రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పైస్థాయిలో ఉన్న 50% అవినీతిని నిర్మూలించామన్నారు. మిగిలిన 50% అవినీతిని కూడా నిర్మూలించాలన్నారు. విద్యవ్య వస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. ప్రతి జిల్లా.పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత, నేత, మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రజల మధ్యకు వెళ్ళి, వారి సమస్యలను నేరుగా గమనించినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలపాలు అమలులోకి వచ్చాయన్నారు. 60లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందిం చగలుగుతున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజ ల్లోనే ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగుతామన్నారు. వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు. కార్యకర్తలు పార్టీ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళ్ళాలన్నారు. వీటిపై కొందరు సృష్టించే అపోహాలను ప్రజల నుంచి తొలిగించాలన్నారు .ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత, సంఘటితను ఆశిస్తుందన్నారు. ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు. మనం సంక్షేమంపై సంతకం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

## 7 రాష్ట్రాల్లో హై అలర్ట్

నెలరోజులుగాపెరుగుతున్నట్లు తెలిపారు. ఈనెల ఐదో తేదీన ఏకంగా 2202 కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. పాజిటివిటీరేటు కూడా 10శాతానికిపైబడింది. దేశంలోని మొత్తం వారం కేసుల్లో ఒక్క ఢిల్లీలోనే 8.2శాతం కేసులునమోదయ్యాయి. 1.86 రెట్లు కేసులుపెరుగుతున్నట్లు వెల్లడించారు. గతనెల 29వ తేదీ 1492 కేసులునమోదయితే ఆగస్టు ఐదో తేదీ ఏకంగా 2202 కేసులు వచ్చాయి. 5.90శాతం ఉన్న పాజిటివిటీరేటు రానురాను 9.86శాతానికి చేరింది. కేరళలో కూడా 2347 కేసులు సగటున ప్రతిరోజు వస్తున్నాయి. మహారాష్ట్రలో 2135 కేసులు కూడా ఉన్నాయి. జిల్లాల వారీగా వైరస్ పెరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణీకులు దేశంలోకి రాగానే వారి నమూనాలుసేకరించి జన్యుకణాలతో బేరీజువేయాలనిసూచించారు. అలాగే ఏడురాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా అర్హులైన జనాభాకు వ్యాక్సినేషన్‌కూడా వేగవంతంచేయాలని సెప్టెంబరు 30వ తేదీవరకూ కొవిడ్ వ్యాక్సినేషన్ అమృత్ మహోత్సవ్ నడుస్తున్నందున ఈ లోపే వ్యాక్సినేషన్‌ను పూర్తిచేయాలని సూచించారు. కాగా గడచిన 24 గంటల్లో దేశంలో 19,406 కేసులునమోదుకాగా 49 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు మొత్తం 0.31శాతంగ ఆఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.50శాతం కాగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. ఇక రోజువారి పాజిటివిటీరేటు సగటు, 4.96శాతం కాగా వారం ప్రాతిపదికన గణిస్తే 4.63శాతంగా ఉంది. ఇక దేశవ్యాప్తంగా 205.92 కోట్ల కరోనా టీకాలువేసినట్లుకేంద్రం వెల్లడించింది. గత 24 గంటల్లో రికవరీలు 19,928మందివరకూ ఉన్నారు. కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువగా నమోదుకావడం కొంత ఊపిరినిచ్చే అంశం. రాష్ట్రాల వారీగాచూస్తే మహారాష్ట్రలో 2024 మందికిసోకి ఐదుగురుచనిపోయారు. కేరళలో 1303 మందికిసోకి 12 మంది చనిపోగా కర్ణాటకలో 2042 మందికిసోకి ఇద్దరుచనిపోయారు.

తమిళనాడులో 1141, ఆంధ్రప్రదేశ్‌లో 231, ఉత్తరప్రదేశ్‌లో 878, పశ్చిమబెంగాల్‌లో 783, ఢిల్లీలో 2419, ఒడిశాలో 836, రాజస్థాన్‌లో 431, గుజరాత్‌లో 947, ఛత్తీస్‌ఘర్‌లో 435, మధ్యప్రదేశ్‌లో 169, హర్యానాలో 1055, బీహార్‌లో 212, తెలంగా ణలో 984, పంజాబ్‌లో 461, జమ్ముకాశ్మీర్‌లో 823, ఉత్తరాఖండ్‌లో 331, జార్ఖండ్‌లో 125, హిమాచల్‌ప్రదేశ్‌లో 780, గోవాలో 156, మిజోరమ్‌లో 181, త్రిపురలో 118, ఛండీఘర్‌లో 126, సిక్కింలో 100 చొప్పున కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి.

వారం - వర్జ్యం
7-8-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
దశమి రా.7-18; అనూరాధ మ.1-06
వర్జ్యం రా.6-21 ల 7-51
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** భూ తగాదాలు తీరుతాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**మిథునం:** వ్యాపారులకు లాభదాయకం. అనుకోని వార్తలు వింటారు.

**కర్కాటకం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కన్య:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఊహించని ధన లాభ సూచన.

**తుల:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. పెట్టుబడులు లాభిస్తాయి. గృహ యోగం.

**ధనుస్సు:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మకరం:** ప్రయాణం లాభిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**కుంభం:** మొండి బకాయిలు వసూలవుతాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**మీనం:** ఆరోగ్య సమస్యలను అలక్ష్యం చేయకండి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## శ్రీశైలంలో 1 క్రస్ట్‌గేట్ ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 6,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లు నాలుగింటిని మూసివేసి కేవలం 1 క్రస్ట్‌గేట్‌ను మాత్రమే నీటి విడుదల చేయండ జరుగుతుంది. 1 క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 2.7937 క్యూసెక్కుల నీరు దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఎగువ దూరాల నుండి గేట్ల ద్వారా 32.324 కూసేక్కుల నీటి విదుడల చేస్తుండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 41.191 క్యూసెక్‌ల నీరు, సుంకేసుల నుండి 62.040 కూసెక్కుల నీరు మొత్తం 1,35,555 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతుంది శనివారం సాయం త్రం ఆరు గంటల సమయానికి శ్రీశైలం జలాయం నీటి మట్టం 884.70 అడుగులు ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 213.8824 టీయంసీలుగా నమోదు అయింది. కాగా శ్రీశైలం కుడిగట్టు విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తుత్పత్తి చేస్తూ 31693 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎదమగట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తత్పి 31784 కూ..నీటిని విడుదల చేస్తున్నారు.



SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:06/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 459276
2nd Prize Rs.7000/- 64019
3rd Prize Rs.3500/-
38259 41026 44994 51449 52798
77849 82579 82780 83774 99748
4th Prize Rs.200/-
0576 0872 1794 3087 3574 3809 4379
6039 6788 8391
5th Prize Rs.100/-
1893 2076 2347 2915 3546 5303 7358
7933 8684 9944
6th Prize Rs.50/-
0042 1115 3112 4371 5938 7833 8973
0172 1349 3131 4506 6397 7962 9071
0187 1480 3217 4592 6437 8100 9096
0272 1496 3331 4692 6619 8199 9207
0474 1545 3412 4759 6761 8246 9456
0538 1776 3447 4737 7007 8247 9638
0614 2023 3614 4933 7134 8332 9665
0645 2307 3718 5133 7160 8580 9738
0689 2385 3759 5236 7292 8650 9778
0737 2507 3834 5293 7332 8695 9789
0849 2605 3853 5403 7425 8730
0900 2718 3948 5591 7437 8767
0972 2841 4173 5596 7589 8781
1062 2917 4233 5717 7718 8810
1078 3079 4312 5838 7794 8869

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 963952
2nd Prize Rs.7000/- 63553
3rd Prize Rs.3500/-
00331 00854 04040 16296 16928
22898 49147 80761 81195 90438
4th Prize Rs.200/-
3367 4079 4100 4798 5689 8451 8866
9492 9846 9883
5th Prize Rs.100/-
0832 0919 2496 3826 4278 4738 5206
8251 8613 8696
6th Prize Rs.50/-
0031 1322 2762 4406 6562 7961 9228
0328 1324 2854 4928 6563 7985 9535
0431 1404 2899 4965 6590 8021 9539
0484 1677 2926 5075 6592 8119 9647
0486 1707 3087 5231 6797 8371 9673
0502 1815 3256 5273 6871 8675 9722
0527 1847 3435 5275 7008 8707 9781
0626 1848 3442 5488 7015 8854 9988
0868 2037 3858 5776 7055 8917 9989
0910 2061 3947 5934 7311 8932 9995
1174 2076 4007 5939 7471 9000
1219 2158 4031 5979 7476 9003
1245 2342 4134 6006 7538 9083
1250 2343 4156 6116 7569 9141
1307 2476 4232 6126 7728 9145

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:06/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 643625
2nd Prize Rs.7000/- 47270
3rd Prize Rs.3500/-
03522 17178 28531 40002 42771
44926 48218 53179 82563 95185
4th Prize Rs.200/-
1717 3039 4201 4865 4867 5013 5633
6513 8691 9345
5th Prize Rs.100/-
1616 1639 3833 4176 5461 6026 6446
7191 8480 8950
6th Prize Rs.50/-
0092 1496 2852 4683 6072 7123 8970
0098 1631 3038 4698 6081 7129 9130
0228 1705 3108 4884 6122 7386 9165
0247 1968 3235 4927 6131 7406 9211
0398 2022 3403 5032 6202 7523 9297
0540 2140 3495 5103 6405 7529 9489
0559 2266 3553 5482 6418 7546 9535
0569 2292 3626 5541 6461 7751 9628
0618 2314 3784 5541 6962 8656 9878
0667 2345 3816 5550 6752 7824 9940
0807 2362 3905 5603 6793 7995
0811 2452 4009 5617 6912 8210
0840 2469 4379 5665 7000 8420
1117 2615 4613 5698 7041 8449
1480 2620 4646 5911 7103 8635

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 786349
2nd Prize Rs.7000/- 71862
3rd Prize Rs.3500/-
05107 15541 28580 38324 42252
42627 57298 69770 74421 96255
4th Prize Rs.200/-
0430 0760 3282 3799 5125 6485 7757
7945 8336 9226
5th Prize Rs.100/-
1817 1974 2597 3670 3835 5779 6286
6382 8093 8332
6th Prize Rs.50/-
0082 1653 3319 4550 6296 8121 9262
0224 1763 3346 4622 6426 8217 9309
0382 1787 3348 4658 6518 8312 9400
0662 1807 3435 4739 6552 8464 9480
0829 1808 3476 5114 6647 8469 9494
0973 1867 3645 5198 6796 8532 9576
1014 1902 3735 5289 6875 8539 9626
1036 1973 3788 5297 6939 8615 9686
1327 2357 3805 5341 6962 8656 9878
1342 2504 3923 5418 7045 8683 9991
1343 2509 3983 5783 7198 8737
1359 2616 3998 5796 7219 8743
1407 2855 4164 5838 7524 8984
1489 2967 4457 5874 7526 9016
1507 3091 4510 6147 7601 9206

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:06/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 125694
2nd Prize Rs.7000/- 53858
3rd Prize Rs.3500/-
25480 37987 48828 49762 51627
56304 68005 68048 80428 96316
4th Prize Rs.200/-
0238 0343 0556 5597 6214 7369 8265
8446 9609 9962
5th Prize Rs.100/-
2529 2584 4077 4414 4669 4734 5268
6476 6559 9296
6th Prize Rs.50/-
0098 1414 3980 5134 6506 7726 9521
0304 2160 4013 5142 6814 7751 9526
0491 2258 4131 5193 7067 7758 9562
0498 2380 4161 5280 7158 8130 9567
0527 2540 4163 5352 7174 8297 9629
0734 2541 4218 5715 7213 8300 9639
0835 2564 4242 5816 7426 8302 9695
0856 2701 4289 5839 7483 8543 9706
0998 2792 4351 5859 7546 8578 9757
1005 2898 4442 5976 7620 8682 9976
1065 2947 4589 6178 7641 8899
1109 2971 4814 6237 7650 8939
1183 3284 4841 6253 7656 8996
1391 3332 4854 6257 7685 9110
1407 3606 5033 6468 7706 9173

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 376138
2nd Prize Rs.7000/- 97905
3rd Prize Rs.3500/-
18472 22522 30454 34701 35035
73176 77699 91384 97148 99132
4th Prize Rs.200/-
2605 3310 4297 6396 6623 8203 8669
9305 9367 9632
5th Prize Rs.100/-
0012 0719 1519 1614 4337 4413 5687
6701 9184 9315
6th Prize Rs.50/-
0003 1661 3136 4658 6053 7142 8789
0056 1785 3196 4667 6080 7211 8960
0092 1855 3325 4797 6111 7220 9015
0132 2082 3401 4853 6135 7615 9242
0460 2133 3492 4888 6198 7633 9344
0529 2161 3499 4926 6329 7643 9359
0653 2252 3596 4978 6442 7743 9455
1012 2337 3741 5127 6458 7776 9624
1094 2478 3789 5331 6503 7826 9866
1257 2638 3803 5341 6527 7843 9965
1281 2644 3910 5403 6760 7873
1357 2658 3953 5421 6773 7932
1457 2697 3983 5554 6805 7933
1549 2858 4080 5575 6810 8435
1606 2942 4612 5778 7069 8467

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:06/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 315194
2nd Prize Rs.7000/- 42071
3rd Prize Rs.3500/-
03297 12884 18424 26317 27991
30971 43299 53094 53544 59260
4th Prize Rs.200/-
1080 1371 1855 4512 5085 5089 5966
6470 6872 8718
5th Prize Rs.100/-
0036 1831 4039 4086 4271 5557 5698
5750 8553 8870
6th Prize Rs.50/-
0246 1566 3584 4651 6111 7541 9358
0304 1689 3696 4741 6131 7841 9445
0576 1786 3846 4754 6160 8351 9463
0645 2293 3917 4837 6191 8442 9488
0843 2420 3955 5110 6341 8521 9538
1056 2577 4066 5171 6452 8623 9554
1098 2627 4121 5210 6720 8788 9701
1105 2682 4181 5261 6771 8958 9761
1113 2725 4195 5289 6843 8994 9831
1122 2801 4311 5393 6876 9065 9917
1150 2968 4334 5399 6992 9111
1155 3198 4345 5450 7031 9113
1189 3287 4365 5473 7050 9174
1431 3425 4582 5807 7291 9285
1534 3502 4587 6107 7412 9296

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 827339
2nd Prize Rs.7000/- 51524
3rd Prize Rs.3500/-
10888 21828 47840 50929 53502
65044 77823 90034 93947 99965
4th Prize Rs.200/-
0367 1137 2632 2641 2710 6673 6901
7414 7851 9808
5th Prize Rs.100/-
1539 2192 3030 5318 5999 6927 7831
8868 9418 9644
6th Prize Rs.50/-
0008 1204 2539 4729 5974 7261 8986
0159 1298 2578 4797 5992 7294 9047
0264 1339 2696 4876 6157 7368 9066
0289 1467 2862 4970 6196 7467 9186
0290 1535 2891 5092 6300 7569 9233
0295 1597 3152 5345 6377 7916 9466
0504 2159 3295 5535 6438 7925 9558
0587 2256 3405 5547 6503 7953 9731
0673 2266 3766 5613 6530 7974 9736
0758 2283 3970 5618 6657 8098 9912
0773 2298 4203 5638 6719 8323
0785 2344 4244 5747 6869 8507
0890 2407 4421 5763 6987 8527
0959 2426 4598 5779 7108 8607
1020 2519 4715 5927 7244 8815

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:06/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 462810
2nd Prize Rs.7000/- 72827
3rd Prize Rs.3500/-
02141 04441 07786 24647 57239
59770 66243 66782 79151 92519
4th Prize Rs.200/-
2144 4679 5555 5824 6985 8069 8649
8984 9052 9290
5th Prize Rs.100/-
1073 2067 2081 2754 3824 4637 4731
5091 8607 9058
6th Prize Rs.50/-
0122 2055 3270 4322 5729 7758 9409
0363 2176 3315 4345 5738 7943 9498
0991 2217 3416 4396 5943 8014 9512
1159 2219 3473 4499 6004 8063 9566
1191 2246 3648 4502 6144 8127 9640
1208 2311 3687 4529 6183 8259 9644
1218 2341 3737 4576 6246 8317 9655
1268 2398 3774 4638 6375 8394 9707
1315 2517 3871 4776 6838 8467 9713
1431 2594 3929 4826 6924 8545 9865
1649 2613 3953 4897 7025 8639
1675 2658 4065 5030 7073 8887
1705 2694 4102 5263 7082 8985
1707 3110 4247 5280 7087 8994
2009 3146 4314 5628 7701 9265

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 947913
2nd Prize Rs.7000/- 45699
3rd Prize Rs.3500/-
13713 36025 37887 58967 59644
66741 71267 77627 85091 93379
4th Prize Rs.200/-
0133 0317 1702 3942 4545 4825 8286
8551 8562 9336
5th Prize Rs.100/-
0203 0708 2244 2351 2632 3928 4121
4612 5489 5555
6th Prize Rs.50/-
0095 1260 3513 5183 6317 7885 9518
0147 1276 3798 5287 6380 7950 9521
0199 1509 3959 5335 6788 8036 9582
0247 1916 4126 5348 6805 8425 9586
0281 2136 4223 5428 6951 8432 9621
0475 2175 4244 5430 6971 8504 9648
0543 2426 4453 5441 6973 8573 9784
0593 2500 4569 5597 7189 8702 9793
0770 2698 4604 5621 7216 8746 9846
0809 2807 4834 5639 7396 8777 9872
0850 3017 4961 5641 7463 8853
0910 3250 4963 5683 7522 8923
0952 3256 5070 6066 7536 9026
1061 3296 5135 6198 7654 9256
1253 3441 5137 6316 7809 9516

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:06/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 126965
2nd Prize Rs.7000/- 94281
3rd Prize Rs.3500/-
15398 26442 37636 48234 59510
59947 61657 72809 83398 94707
4th Prize Rs.200/-
0405 1753 2977 6329 6466 8106 8738
9035 9263 9405
5th Prize Rs.100/-
0878 2106 2752 3125 3204 3974 4175
4463 6383 9837
6th Prize Rs.50/-
0007 1263 2309 4360 5671 7908 8938
0150 1297 2350 4699 5701 7953 8971
0179 1560 2474 4719 5797 8000 9020
0253 1564 2520 4753 6362 8023 9102
0340 1575 2632 4805 6484 8187 9176
0390 1632 2760 4962 6602 8265 9177
0418 1634 3101 4989 6616 8366 9330
0670 1652 3163 5202 6713 8404 9478
0821 1665 3210 5205 6814 8531 9479
0967 1740 3437 5306 7197 8581 9784
1031 1826 3495 5411 7240 8661
1107 2087 3822 5504 7402 8789
1159 2113 3843 5510 7436 8868
1197 2185 3847 5518 7724 8924
1237 2251 4200 5557 7850 8932

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 647523
2nd Prize Rs.7000/- 82377
3rd Prize Rs.3500/-
14464 25576 47353 47993 58549
69174 71363 71729 82997 93297
4th Prize Rs.200/-
0740 0891 1633 1733 2162 6081 7706
7969 8867 9697
5th Prize Rs.100/-
1112 1218 1260 6252 6493 6980 7253
8949 9213 9571
6th Prize Rs.50/-
0297 2149 3663 4854 6165 7503 9136
0346 2242 3705 4908 6283 7563 9142
0600 2282 3732 5119 6317 7708 9159
0663 2287 3801 5139 6335 7767 9164
0683 2338 4076 5236 6413 7980 9260
1038 2439 4114 5296 6425 7983 9361
1053 2588 4179 5593 6510 8082 9528
1078 2644 4190 5602 6569 8125 9564
1416 2800 4288 5605 6609 8129 9741
1630 2951 4380 5616 6680 8221 9899
1782 2996 4442 5753 6732 8242
1871 3502 4492 5768 6790 8365
1880 3570 4530 5808 6877 8378
1949 3592 4674 5919 7066 8608
1988 3596 4837 6144 7406 8767

# వినూత్న రాకెట్ నేడు నింగిలోకి

మీటర్ల తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు.

**సరికొత్త రాకెట్ ప్రయోగానికి సర్వంసిద్ధం:** 10 కిలోల నుంచి 500 కిలోల తేలికైన బరువు కలిగిన ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి మన శాస్త్రవేత్తలు ఈ ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్‌ను రూపొందించారు. మినీ, మైక్రో, నానో ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో చేర్చడానికి శాస్త్రవేత్తలకు తక్కువ ఖర్చుతో కూడిన ఎస్ఎస్ఎల్‌వీ ఒక మంచి ఆయుధంగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. తక్కువ ఎత్తులో పరిభ్రమిస్తున్న కారణంగా అదనపు ఆదాయాలు ఉంటాయని కూడా విశ్వసిస్తున్నారు. దీనివల్ల కక్ష్యలోకి చేరిన ఉపగ్రహం భూమి చుట్టూ ఎక్కువసార్లు ప్రదక్షణలు చేసే అవకాశం ఉంటుందని, ఈ కారణంగా ఎక్కువ ప్రాంతాలను గుర్తించి తనలో ఉన్న కెమెరాలతో ఛాయాచిత్రాలు తీసి పంపగలదని శాస్త్రవేత్తలు అంటున్నారు. గతంలో ఎక్కువ దూరంలో శాటిలైట్లు ప్రవేశపెట్టినప్పుడు రోజుకు 14 మార్లు మాత్రమే ప్రదక్షణలు చేసే సామర్థ్యం కలిగి ఉండేవి. ప్రస్తుతం ఈ సంఖ్య 18కి చేరుతుందని అంటున్నారు. గత ఆరేళ్లగా ఈ తరహా రాకెట్ల తయారీపై శాస్త్రవేత్తలు దృషిపెట్టారు. రూ.169 కోట్లతో ప్రాజెక్టుకు సంబంధించిన పరిశోధనలు, ముందస్తు పరీక్షలు ఇప్పటికే విజయవంతంగా నిర్వహించారు. అయితే అంతా సిద్ధం చేసుకున్నాక మధ్యలో కొవిడ్ మహమ్మారి కారణంగా ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగం ఆలస్యమైంది. ఆదివారం ఉదయం ఈ సరికొత్త రాకెట్ ప్రయోగానికి సరిపోయే ముహూర్తం కుదిరింది.

**స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 కన్నా తక్కువ రోజుల్లోనే..**

అమెరికాలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రైవేట్ సంస్థ స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ తయారీ, ప్రయోగాలకు 21 రోజుల సమయం తీసుకుంటుంది. అయితే మన తాజా ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ కేవలం మూడంటే మూడురోజుల్లో తయారీ ప్రయోగానికి సిద్ధం చేసుకోవచ్చు. భారత శాస్త్రవేత్తలకు గఘన విజయాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పీఎస్ఎల్‌వీ రాకెట్ల తయారీకి కూడా 60 రోజుల సమయం పడుతుంది. ప్రస్తుతం స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ 34 మీటర్ల ఎత్తులో రెండు మీటర్ల వెడల్పుతో మూడు ఘన ఇంధన మోటార్ల దశ కలిగి, ప్రయోగ సమయంలో 120 టన్నుల బరువు ఉండేలా రూపొందించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నిరూపించుకునేందుకు ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్లను ఇస్రో ఉపయోగించుకోనుంది. రాకెట్ శీర్ష భాగాన ప్రత్యేకంగా వెలా సిటి ట్రిమ్మింగ్ మాడ్యూల్ (వీటీఎం)ను ఏర్పాటు చేశారు. 50 లీటర్ల ద్రవ ఇంధనంతో నిండిన ఈ వీటీఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శ్రీహరికోటలోనే ఉండి ఎస్ఎస్ఎల్‌వీ డీ-1 ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన మహేంద్రగిరిలోని ఎల్‌పీఎస్‌సీ డైరెక్టర్‌గా ఉన్న సమయంలోనే ఎస్ఎస్ఎల్‌వీ ప్రాజెక్టుకు ఒక రూపం వచ్చింది. అంతకుముందు పీఎస్ఎల్‌వీ రాకెట్ తయారీలో వెహికల్ డైరెక్టర్‌గా ఉన్న హటన్‌తో పాటు పలువురు ఇస్రో ఛైర్మన్లు స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అవసరాన్ని గుర్తించారు.

ఈ కారణంచేత మాజీ ఛైర్మన్లు కె.శివన్, రాధాకృష్ణన్, కిరణ్‌కుమార్ వంటివారు సిరీస్ తొలి రాకెట్ ప్రయో గం సందర్భంగా షార్‌కు వస్తున్నట్లు తెలిసింది. రెండురోజుల ముందే ఇస్రో ఛైర్మన్ తిరుమల, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేటలలోని ఆలయాల్లో ఎస్ఎస్ ఎల్‌వీ విజయాన్ని కోరుతూ పూజలు చేశారు. శనివారం ఉదయం షార్ డైరె క్టర్ రాజరాజన్ ఆధ్వర్యంలో ఎంఆర్‌ఆర్ సమావేశం అనంతరం లాంచ్ ఆథ రైజేషన్ బోర్డు సమావేశాలు జరిపి వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసి రాకెట్ ప్రయోగ సమయాన్ని నిర్ధారించారు. ప్రయోగం తర్వాత సాధారణ రాకెట్ల లాగా క్రింది భాగాన స్ట్రాపాన్ బూస్టర్లు లేకపోవ డంతో ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ తొలి దశ నుంచే మండటం ప్రారంభిస్తుంది. మూడు ఘన ఇంధన దశలు ఒక్కొక్కటిగా పూర్తయిన తర్వాత చివరిగా వీటీఎం అంటుకొని మొదట ఈవోఎస్-02 ఉపగ్రహాన్ని, అనంతరం ఆజాదీ శాట్‌ను అంతరిక్షంలోకి రాకెట్ ప్రవేశపెడుతుంది. భూమి నుంచి 356 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఉపగ్రహాలను విడిచిపెట్టడానికి కేవలం 13.2 నిమిషాల సమయం మాత్రమే ఉండేలా శాస్త్రవేత్తలు ప్రణాళిక సిద్ధం చేశారు.

## విశాఖలో తొలి మంకీపాక్స్?

మాత్రమే ఆసుపత్రిలో ఉండటంతో ఆమె అనుమానిత మంకీఫాక్స్ కేసు చికిత్సకు అంగీకరించలేదని తెలుస్తోంది. ప్రభుత్వ టిబి, ఐడి ఆసుపత్రిలో కూడా అనుమానిత రోగిని చేర్చలేదని ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ వైద్య విద్యార్థిని ప్రైవేటు వైద్య కళాశాలలో చేర్పించి చికిత్సఅందిస్తున్నారు. ఐసోలేషన్ వార్డును ఈ విద్యార్థికి కేటాయించి గోప్యంగా చికిత్స అందిస్తున్నట్టు తెలుస్తుంది. అదే ఆసుపత్రిలో ఈ వైద్య విద్యార్థికూడా స్టూడెంట్ కావడంతో అక్కడే చికిత్సను అందిస్తున్నట్టు తెలుస్తుంది. రోగికి ముందుగా జ్వరం రావడం, అనంతరం చర్మంపై చిన్నపాటి పొక్కులు రావడంతో స్వతహాగా విద్యార్థి కూడా వైద్య కోర్సులో ఉండటంతో అనుమానంతో వైద్యులను సంప్రదించడం, చికిత్సకు హుటాహుటిన తరలించే ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తుంది. ఏది ఏమైన ముందస్తు చర్యలో భాగంగా జిలా వైద్యశాఖ రోగి నుంచి సేకరించిన శాంపిల్స్‌ను పూణేలో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ విభాగానికి పంపించారు. పూర్తి సమాచారం వచ్చే వరకు రోగిని ఐసోలేషన్ గదిలోనే ఉంచి చికిత్స అందించనున్నట్టు డిఎంహెచ్‌ఒ తెలిపారు.

**ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి:** మంకీఫాక్స్ విశాఖ చేరిందన్న వార్తను సమాచార మాంధ్యమాల ద్వారా తెలుసుకున్న విశాఖవాసులు ఆందోళన చెందుతున్నారు. హైరిస్క్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ వైరస్‌గా ప్రభుత్వం గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భారత్‌లో ఈ తరహా కేసులు ఇప్పటి వరకు నాలుగు గుర్తించినట్టు తెలుస్తుంది. విశాఖ వైద్య విద్యార్థికి ఈ వ్యాది సోకినట్టు నిర్ధారిస్తే ఇది ఐదవ కేసుగా నమోదుకానుంది. ఈ వైరస్ పోక్స్‌వైరిడీ కుటుంబానికి చెందినదిగా వైద్యులు చెబుతున్నారు. జంతువుల నుంచి మనుషులకు అలాగే మనుషుల నుంచి మనుషులకు కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉండటంతో ఐసోలేషన్‌లో ఉంచి రోగికి చికిత్స అందించాల్సి ఉంది. తొలి ఐదు రోజుల్లో జ్వరం, శరీర నొప్పులు, లింఫ్స్‌నోడ్స్ వాయిడం, ముఖంపై చిన్నపాటిపొక్కులు వచ్చేఅవకాశాలున్నట్టువైద్యులు చెబుతున్నారు.

# బ్రహ్మోత్సవాలకు ఘాట్‌లో విద్యుత్ బస్సులు నడిచేనా?

## 50 కొత్తబస్సుల మాటేమిటో?




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంప్రదాయంగా తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి నూతన బస్సులు నడపడం ఆనవాయితీ. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా బ్రహ్మోత్సవాలను ఆలయానికే పరిమితం చేసి ఏకాంతంగా నిర్వహించిన విషయం విదితమే. ఇప్పుడు ఈ ఏడాది సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా భక్తుల మధ్య జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకుఆర్టీసి విద్యుత్ బస్సులు నడిపేందుకు సిద్ధమవుతోంది. తిరుమల ఘాట్‌లో డీజిల్‌తో నడిచే బస్సుల వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణం కలుషితమైపోయిందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేశారు. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాల ముందే తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో డీజిల్ వాహనాలకు బదులు విద్యుత్‌తో నడిచే వాహనాలను నడపాలనే ఆలోచనకు వచ్చారు.అయితే ఆచరణ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. ఆదేశ రోజురోజుకూ అంతర్జాతీయ మార్కెట్లో డీజిల్ ధరలు కూడా ఆకాశాన్నంటి పెరిగి ఆర్టీసికి డీజిల్ భారం మరింత గుదిబండలా తయారైంది. తిరుమలఘాట్‌లో విద్యుత్ బస్సులు నడిపే ప్రయోగాన్ని ఆర్టీసి అధికారులు పరిశీలించారు. ఘాట్‌లో విజయవంతంగా నడవడంతో మరిన్ని బస్సులను తీసుకువచ్చి పూర్తిస్థాయిలో విద్యుత్ బస్సులు నడపాలనే ఆలోచన ఉంది. ఇందుకు ఇప్పటికే కొన్ని డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా రీ మోడల్ చేసే పనిలో ఉన్నారు. కొన్ని బస్సులను రీమోడల్ చేశారు. ఇంజన్, గేర్‌బాక్స్, డీజిల్ పైపులైన్లను తొలగించి వాటి స్థానంలో విద్యుత్ బ్యాటరీలను అమర్చారు. ఏడాది క్రిందటే తిరుమల ఘాట్‌లో విద్యుత్ బస్సును పరీక్షించారు. తొలుత విద్యుత్ బస్సులు జులై మొదటి వారంలో ఘాట్‌లో చక్కర్లు కొడతాయని భావించారు. అయితే అందుకు తగ్గట్లు మౌళిక వసతులు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు, అలిపిరి,తిరుమల డిపోల్లో విద్యుత్ బస్టాండు మార్పుచేసే పనులు మొదలు కాలేదు. ఇప్పటికీ ఈ రెండు డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులకోసం అదనపు సౌకర్యాలు ఏర్పాట్లు ఎక్కడివేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ఈ నేపథ్యంలో రానున్న సెప్టెంబర్‌లో బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. ఆ రోజుకు తిరుమలకు కొత్త బస్సులు రావలసి వుంది. అయితే విద్యుత్‌తో నడిచే బస్సులు వస్తాయా?లేక డీజిల్ బస్సులను తీసుకువస్తారా అనేది స్పష్టతరావడంలేదు. పైగా తిరుమల-తిరుపతి మధ్య 50వరకు విద్యుత్‌తో నడిచే బస్సులను వినియోగించాలని ఆర్టీసి అధికారులఅభిప్రాయం కూడా. రెండుగంటలు పాటు ఛార్జింగ్ చేస్తే 200కిలోమీటర్లు వరకు ప్రయాణించవచ్చు. ఆరు హెవీడ్యూటీ బ్యాటరీలు ఉంటాయి. వీటి ఛార్జింగ్‌కు 2గంటలు సమయం పడుతుంది. ఈబస్సులకోసం తిరుపతి,తిరుమలలో40వరకు ఛార్జింగ్‌పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆలోచన.తిరుమల-తిరుపతితోపాటు రేణిగుంట విమానాశ్రయం వరకు విద్యుత్ బస్సులు నడపాలనేది ప్రతిపాదనలు. తిరుపతి అలిపిరిడిపోలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా చూడనున్నారు. విద్యుత్‌బస్సులు ఘాట్‌లో ప్రయాణించేప్పుడు ప్రయాణీకులకు సౌలభ్యంగా వుంటుందని చెబుతున్నారు. మరి రానున్న నెలన్నరరోజుల్లో విద్యుత్ బస్సులు తీసుకువచ్చే దిశగా ఆర్టీసి అధికారులు చర్యలు వేగవంతం చేస్తారా అనేది వేచిచూడాలి. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇప్పటికే విద్యుత్‌తో నడిచే కార్లను వినియోగిస్తున్నారు. వీటికి ఛార్జింగ్ పాయింట్లు కూడా గ్యారేజీలలో ఏర్పాటు చేశారు.



## నవీముంబైలో 21న శ్రీవారి ఆలయ భూమిపూజ

### మహారాష్ట్ర సిఎంను ఆహ్వానించిన టిటిడి

**తిరుమల,ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశవాణిజ్యరాజధాని ముంబైనగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ఈనెల 21న భూమిపూజ చేపట్టనుంది. నవీముంబైలో సుమారు 500కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని విరాళంగా మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. రేమండ్స్‌కంపెనీ అధినేత గౌతం సింఘానియా ఈ భూమిలో స్వామివారి ఆలయనిర్మాణానికి ముందుకు వచ్చారు. ఆగస్టు 21న నవీముంబైలో జరిగే ఆలయ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ శనివారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అర్చకులతో కలసి మహారాష్ట్రకు చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్‌లను కలసి ఆహ్వానించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి ఆహ్వానంతో సంతోషంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇద్దరూ హాజరవుతామని తెలిపారు. ప్రస్తుతం ముంబై నగరంలో శ్రీవారి ఆలయం కేవలం వెయ్యిచదరపు అడుగుల విస్తీర్ణంలో ఇరుకైన ప్రాంతంలో రెండు దశాబ్దాలుగా ఉంది. ఆటువంటి ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం విశాలమైన ప్రాంగణంలో నిర్మించేందుకు ఆ ప్రభుత్వం సహకరించడం చారిత్రాత్మకంగా టిటిడి భావించింది.

## వారాంతంలో మళ్లీ కొండ కిటకిట

**తిరుమల,ఆగస్టు 6 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు శనివారం ఉదయానికి పెద్ద సంఖ్యలో చేరారు. శనివారం సాయంత్రానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి నాలుగు గంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 58వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు పంపిణీ చేస్తున్నారు.



డివిజన్ సమస్యలను కమిషనర్‌కు తెలుపుతున్న వైఎస్సార్సీ ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ

## రాణీగారితోటలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపర్చాలి

### కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** రాణీగారితోటలో పారిశుద్ధ్య, డ్రెయిన్ల నిర్వహణను మెరుగుపర్చాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డివిజన్ కార్పొరేటర్, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యన్నారాయణతో కలిసి రాణీగారితోట,సిమెంట్ గోడౌన్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, డ్రెయిన్ నందలి మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్ వెంకట సత్యన్నారాయణ పలు సమస్యలతో పాటు 20వ డివిజన్‌కు సంబంధించి 100,101 వార్డ్ సచివాలయాలను మార్చడం, ఉర్దూ స్కూలు నిర్మాణ కోసం స్థలం ఏర్పాటు, సచివాలయం,స్వయం సహాయక సంఘాల వారు సమావేశాలు నిర్వహించుటకు వీలుగా రూం ఏర్పాటు,108 వారికి ఆఫీస్ రూం కేటాయించడం,తాడికొండ సుబ్బారావు ఎలిమెంటరీ స్కూల్‌కు దారి ఏర్పాటు చేయడం తదితర అంశాలను కమీషనర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికాఉలకు సూచించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్‌లైన్ పనులను వేగవంతం చేయడంతో ఆపటు డివిజన్ పరిధిలో సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులను కూడ సత్వరమే చేపట్టేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఉన్న పార్క్ నిర్వహణ,పార్క్ నందు చిన్నారులకు అందుబాటులో ఉన్న ఆట పరికరాలు తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్,ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలపాల తియోథర్ అలియాస్ డోర్ నగర బహిష్కరణ: కమినర్ కాంతిరాణా టాటా



**విజయవాడ క్రైం,ఆగస్టు 6,ప్రభాతవార్త:** మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని, మారుతీనగర్‌కు చెందిన,శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్న కలపాల తియోథర్ అలియాస్ డోర్‌ను నగరం నుండి బహిష్కరించినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటా తెలిపారు. కలపాల తియోథర్ వివిధ నేరా లకు సంబంధించి అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బయటకు వచ్చిన అనంతరం కూడ తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోవడం వలన,శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నందున అతనిని నగరం నుండి బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 12 మందిని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నందుకు నగర బహి ష్కరణ విధించినట్లు ఆయన తెలిపారు.

## పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్ ప్రభుత్వం: మంత్రి అంజాద్ బాషా

**కడప, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్ ప్రభుత్వం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని 15వ డివిజన్ 1వ వార్డులోని బహుజన్ నగర్, సాగర్ కాలని, ఎలక్ట్రిసిటి కాలనీ వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లబ్ధిదారులకు చేకూరిన పథకాలను ముఖ్యమంత్రి సంతకం చేసిన బుక్‌లెట్ అందజేస్తూ వారి చేకూరిన ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్ర మంలో మహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, మాసీమ బాబు, సోహైల్ బాషా, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, 15వ డివిజన్ కార్పొరేటర్ పూర లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష



**నెల్లూరుటౌన్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** భక్తి విశ్వాసాలకు నెలవుగా నెల్లూరు బారా సాహెబ్ దర్గా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని,రెండు సంవత్సరాల విరామం తరువాత రొట్టెల పండుగ జరుపుకోవడం ఆనందనీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని బారా సాహెబ్ దర్గా రొట్టెల పండుగకు ఏర్పాట్లను శనివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించి అధికారులతో సమీక్ష జరిపారు. బారా సాహెబ్ దర్గాను సందర్శించి పెద్దల ఆశీర్వాదం అందుకున్నారు. ఈసందర్భంగా నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్ మంత్రికి సంప్రాయ పగడి(తలపాగా)చుట్టారు.ఆగస్టు 9 నుండి 13 వరకు జరిగే రొట్టెల పండుగకు వివిధ జిల్లాల నుండి లక్షలాది మంది ప్రజలు భక్తి విశ్వాలతో హాజరవుతారని,అందుకు తగ్గట్టుగా సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిం చవలసిందిగా అధికారులకు మంత్రి కాకాణి సూచించారు.రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి, సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మంత్రి కాకాణి శాఖల వారీగా సమీక్షిస్తూ,శానిటేషన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దర్గా ప్రాంతంలో నిరంతరం తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలన్నారు.తాగునీరు లభించే ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.లక్షలాది మంది ప్రజలు హాజరవుతున్నందున రాత్రి వేళల్లో పగలు అనిపించేవిధంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. స్వర్ణాల చెరువు ఘాట్‌ల వద్ద బారికేడుల సరిపడ ఏర్పాటు చేసి పోలీసుబం దోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికా రులకు సూచించారు. రెస్క్యూ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. దర్గా ప్రాంతంలో నెల్లూరు నగరంలో పండుగ రోజుల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.104,108 వాహనాలతో పాటు డాక్టర్లను అందుబాటులో ఉం చుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.స్వర్ణాల చెరువులో నీరు సమృద్ధిగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులకకు ఆదేశించారు. 5 రోజులు జరిగే పండుగలో లోపాలు తలెత్తితే వెంటనే సరిచేసుకునే యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఏర్పా ట్లలో ఎటువంటి అలసత్వాన్ని సహించేదిలేదని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈసమావేశంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కోవిడ్‌తో గత రెండు సంవత్సరాలుగా రొట్టెల పండుగను నిర్వహించుకోలే కపోయామని, లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు బ్రహ్మాండమైన సౌకర్యాలు కల్పించి,వారు సంతృప్తిగా వెనుదిరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే 80శాతం పనులు పూర్తయ్యాయని,మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ సహకారం అందిస్తున్నారని, అదేవి ధంగా అధికారులు కూడా తమ వంతు సహకారం అందిస్తూ పనులు పూర్తి చేస్తున్నారని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత,మేయర్ స్రవంతి జయవర్ధన్,ఏఎస్‌పి చౌడేశ్వరీ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కనకదుర్గా భవాని, స్థానిక కార్పొరేటర్ వాసంతి, వక్‌బోర్డు జిల్లా ఇన్స్పెక్టర షేక్.అహమ్మద్‌భాషా, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలి




**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంటును ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశాడు. శనివారం నెల్లూరు నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన వామపక్ష నేతలతో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య థర్మల్ కేంద్రాన్ని అంబానికి అంటగడితే దాని వల్ల అందులో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు కూడా నష్టపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా థర్మల్ కేంద్ర పరిరక్షణ సమితి, కార్మికుల జేపసి ఆధ్వర్యంలో ఆందోళన చేట్టి 200 రోజులు పూర్తి కావస్తున్నాయన్నారు. అయినా కూడా జగన్ మనసు కరగకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము.వీర్రాజు కూడా వచ్చి దానిని ప్రైవేటీకరణను తాము వ్యతిరేకిస్తున్నామని ఖరాఖండిగా చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. ఉద్యోగులకు పూర్తిగా భద్రత లేకుండాపోతుందన్నారు.నిర్వాసితులు, ఆ పరిసర ప్రాంతాల ప్రజల పరిస్థితులను పట్టించుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పవర్‌ప్లాంటు కోసం భూములను ఇచ్చిన వారిని పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇది అదాని చేతిలోకి పోతే ఎవరైతే దీని కోసం అన్ని వదులుకున్నారో వారేకాక, ప్రజలు కూడా నష్టపోతారన్నారు. జగన్ నియంతృత్వ పరిపాలన చేస్తున్నాడని త్వరలోనే ఆ పాలనకు చెక్ పెట్టే రోజు దగ్గరలోనే రానుందని ఆయన హెచ్చరించారు. గతంలో ఉద్యోగుల విషయంలో విజయవాడకు రాకుండా అడ్డుకునేందుకు దిగ్భంధనం చేశారు. అప్పుడు లక్షల మంది ఉద్యోగులు వచ్చారని అలాంటి పరిస్థితి కూడా రాకుండా చూసుకోవాలంటే ప్రైవేటీకరణను ఆపాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గత ప్రభుత్వాలు శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిని చర్యలకు పిలిచి వారి డిమాండ్లు గురించి మాట్లాడే వారన్నారు. వైకాపా మాత్రం నియంత పాలన సాగిస్తూ, పోలీసుల అండతో ఉద్యమాలను అణచివేసేందుకు ప్రయత్నాలు చేస్తూ కార్మికులు థర్మల్ కేంద్రం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేయడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ థర్మల్ పవర్ ప్లాంటుతో యూనిట్ కరెంటు ధర రూ.4.30పైసలు పడుతుందని, దానిని ప్రైవేటీకరణ చేస్తే 15రూపాయలు పడుతుందని వివరించారు. దేశంలోనే అత్యంత ఆధునికి సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి, అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే దీనిని అంబానీకి అంటగట్టాలని చూస్తే ప్రజలుపై కరెంటు కొనుగోలులో పెనుభారం పడుతుందన్నారు. ఇది దృష్టిలో ఉంచుకుని రైతులు, కార్మికులు అనే తేడా లేకుండా అందరు 8తేదీకి ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం చేపట్టి ఈనెల 8నాటికి 200 రోజులు పూర్తి కావస్తున్న సందర్భంగా ఆరోజు భారీ ఎత్తున సభను ఆ కేంద్రం వద్ద నిర్వహిస్తున్నామని ఇందులో ఇతర పార్టీలు, ప్రజలు పాల్గొని ఆ ప్లాంటును ప్రైవేటుపరం కాకుండా చేసి కాపాడుకోవాలని చంద్రమోహన్‌రెడ్డి వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. అలాగే మరణించిన ఉదయగిరి.నారాయణ విషయంలో జిల్లాకి ఎస్సీ, ఎస్టీ కమిషన్ కమిషనర్ వచ్చాడని జిల్లా ఎస్పీకి మొగుడు వచ్చాడని, నారాయణ హత్య విషయమై ఎస్పీ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నారాయణ. హత్యలు, పవర్‌ప్లాంటుల ఈ మూడు విషయాలపై న్యాయం జరిగే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా.అంకయ్య, ఏఐటియుసీ జిల్లా అధ్యక్షుడు వి.రామరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.రాంబాబు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు, జేఏసీ నాయకులు కె.రవి,ఏ.అనిల్, ఎం.రవీంద్ర, పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ విజిలెన్స్ సిఐ సహెరా బేగంకు అరుదైన గౌరవం



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ విజిలెన్స్ సీఐ సహెరా బేగంకు అరుదైన గౌరవం దక్కింది.అమెరికాలో జరిగే అంతర్జాతీయ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌లోని యుఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాల యం నుంచి ఆహ్వానం అందింది.మహిళలపై దాడులు,హింసం అంశంపై ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు వరకు అమెరికాలో ఈ సదస్సులు జరుగుతాయి. మహిళల పట్ల పురుషుల బాధ్యత.మహిళలపై అకృత్యాలు తదితరంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు.వివిధ దేశాలనుంచి,మన దేశంలోని కొన్ని రాష్ట్రాలనుంచి పలువురు ప్రతినిధులు ఈ సదస్సుల్లో పాల్గొంటారు. తమతమ దేశాల్లో మహిళల పరిస్థితిపై తమ అభిప్రాయాలను పరస్పరం పంచుకుంటారు. మహిళలపై విశ్వవ్యాప్తంగా జరు గుతున్న దాడుల నియంత్రణ,ఇందుకు సంబంధించి నేరాలను అరికట్టడంలో అనుస రించాల్సిన విధానాలప ఈ సదస్సుల్లో కీలకంగా ప్రస్తావించి పలు నిర్ణయాలను తీసుకుంటారు.విజయవాడ విజిలెన్స్ సీఐ సహెరాకు ఈ సదస్సులో పాల్గొనేందుకు అవకాశం లభించడంపట్ల ఏపీ ప్రభుత్వం అభినందనలు తెలిపింది.ఆమె అవసరమైన సహకారాన్ని ప్రభుత్వంఅందించనున్నది సహెరా వృత్తిపరంగాబాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ,ప్రజలగుర్తింపును పొందారు.



## మంత్రిగారూ... ఇదీ అలికాం-బత్తిలి ప్రధాన రహదారి దుస్థితి

### మంత్రి కాన్వాయ్‌కి తప్పని రోడ్డు తిప్పలు

**కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండలంలో అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గం పరిస్థితి పాఠకులకు తెలిసిన విషయమే. శనివారం సాక్షాత్తు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు కాన్వాయ్‌కే రహదారి తిప్పలు తప్పలేదంటే మండలంలో రహదారి మార్గాల దుస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం పరిశీలనకు విచ్చేసిన మంత్రికి రిజర్వాయర్‌కు కూతవేటు దూరంలో పారాపురం గ్రామ శివారులోని సందెమ్మతల్లి గుడి వద్ద ఈ పరిస్థితి ఎదురైంది. సాధారణ ప్రజల రహదారి కష్టాలు ఆర్‌అండ్‌బి అధికారులకు ఎలాగూ పట్టడం లేదు. కనీసం మంత్రి వస్తున్నారన్న విషయాన్నీ కూడా మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్న విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. రహదారుల పరిస్థితి స్వయంగా తిలకించిన రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి ఇప్పటికైనా సంబంధిత రవాణాశాఖామంత్రి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ప్రధాన రహదారుల తీరు మారుస్తారన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపి మాధవ్ వీడియో వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** హిందుపురం ఎంపీ గోర్లంట్ల మాధవ్ వీడియో వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏపీ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటన సత్వర విచారణ చేపట్టాలని ఆమె డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేకంగా శనివారం లేఖ రాసారు.మహిళా లోకానికి తలవంపులు తెచ్చిన ఈ ఘటనలో నిజానిజాలను త్వరగా నిగ్గుతెల్చాలని కోరారు.మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారు ఎవ్వరనా,ఎంతటి స్థాయిలో ఉన్నా ఉపేక్షించేది లేదని వాసిరెడ్డి పద్మ స్పష్టం చేసారు.ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ మాధవ్ ఈ విషయంలో ఇచ్చిన వివరణ,వీడియోలను పరిశీలించాలన్నారు.అయితే ఆయన అనుచిత రీతిలో ఉన్న వీడియోలకు సంబంధించి వచ్చిన అభియోగాలను సీరియస్‌గాన తీసుకోవాలన్నారు.మాధవ్ చెప్పినట్లు అది మార్ఫింగ్ చేసిన వీడియోనో కాదో తగిన సాంకేతిక పరీక్ష చేయాల్సి వుందన్నారు.మాధవ్ విషయంలో ఆయన నేరం చేసినట్లు ఉంటే పోలీసు తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కమీషన్ స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే ప్రతి ఘటనల్లోను తీవ్రంగానే స్పందించిందని తెలిపారు. కొన్ని కేసులను సమోటోగా స్వీకరించి.పోలీసు చర్యలకు ఆదేశించిందన్నారు.గోరంట్ల నేరం చేసినట్లయితే చట్టరీత్యా శిక్షార్హుడవుతారన్నారు.

## పార్లమెంట్ చరిత్రకే మాయని మచ్చ: రాజ్యలక్ష్మి

**నరసాపురం - ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యుడైన గోరంట్ల మాధవ్ చేసిన గలీజ్ పనికి ఉభయ తెలుగురాష్ట్రాల ఎంపిలుతో పాటు దేశంలో మిగతా ఎంపిలు కూడా తీవ్రనష్టం జరిగిందని పార్లమెంట్ చరిత్రకే మాధవ్ మాయని మచ్చ తెచ్చారని మహిళా కమిషన్ పూర్వ సభ్యురాలు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఎద్దేవా చేసారు. ఆయన చేసిన సిగ్గుమాలిన చర్యవల్ల అందరూ తలదించుకోవల్సి వచ్చిందన్నారు.

## పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి అంబటి

**కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలో గల పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను శనివారం రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు, స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతితో కలిసి సందర్శించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిస్థితులను మంత్రికి వివరించారు. ప్రధానంగా రిజర్వాయర్ కింద 14 గ్రామాలకు చెందిన 3800 ఎకరాల భూమికి సాగునీరు అందక బీడు భూమిగా మారిందని మంత్రికి వివరించారు. 14 గ్రామాలకు చెందిన రైతులందరూ వంశధార ప్రాజెక్టుకు తమ భూములను ఇచ్చినవారేనన్న సంగతిని మంత్రికి గుర్తు చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇవ్వగా మిగిలిన భూములకు సాగునీరందక నిరంతరం పండక ఆయా గ్రామాల చిన్న సన్నకారు రైతులందరూ అనేక ఇబ్బందులకు గురౌతున్నారని ఆమె తెలియజేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007 సంవత్సరంలో పారాపురం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించుటకు సర్వే చేయుటకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన మరణానంతరం పారాపురం ఎత్తిపోతల పథకం అమలుకు నోచుకోలేదన్నారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి నిమిత్తం అలాగే రైతుల చిరకాల కోరిక అయిన పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల పథకం మంజూరు చేసి 14 గ్రామాలకుచెందిన 3800 ఎకారల భూమిని సాగులోకి తీసుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని రైతుల తరపున ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంత్రిని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆమె మంత్రికి అందజేశారు. ఇదే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం అమలుకు తనవంతు కృషి చేస్తానంటూ మంత్రి అంబటి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హామీ ఇచ్చారు. అంతక ంటే ముందు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ తోట నందకుమార్ మంత్రి అంబటి రాంబాబుకు పుష్పగుచ్చం ఇచ్చి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైకాపా నేత జిల్లాగ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, కొత్తూరు జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధ రావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనంద రావు, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూక రాజు, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్‌కాలనీ సర్పం చ్ పి.సాధుబాబు, మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి మొజ్జాడ చక్రపాణి, మెట్టూరు బిట్2 సర్పంచ్ వై.ధర్మారావు, ఓం డ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వైకాపా నాయకులు తోట కిరణ్‌కుమార్ వరాహలింగం చీఫ్ ఇంజనీర్ డోల తిరుమలరావు, కార్యనిర్వాహణ ఇంజనీర్ పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టం ఎవరిదీ బాధ్యత?

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురిసిన వర్షాలు, వరదలు యావత్ ప్రజానీకాన్ని కలవరానికి గురిచేశాయి. రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. అందులో ఎక్కువగా వ్యవసాయానికి సంబంధించి పంట నష్టం భారీగా సంభవించింది. పలు చేలల్లో ఇసుక మేటలు వేయగా, మరికొన్ని పంటలు నీటిలో మునిగి కుళ్లిపోయాయి. వర్షాలు, వరదలతో రైతులకు జరిగిన పంటల నష్టాలకు పరిహారం, సబ్సిడీలు ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. ముఖ్యంగా పంటల బీమా పరిహారానికి సంబంధించి కేంద్రం అమలు చేస్తున్నవాటినితెలంగాణ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతుల పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో వారికి పరిహారం రావడం లేదు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి ఎవరిదీ బాధ్యత అనేదానికి సమాధానం లేకుండా పోయింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారాన్ని అందించడంతో ఒకింత అన్నదాతలకు ఊరట కలిగింది. ఇటీవల తెలంగాణలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో పచ్చని పంటపొలాలు ఎడారిలా మారిపోయాయి. దీంతో రైతులు ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూముల హద్దులు ఎక్కడ ఉన్నాయో గుర్తు తెలియని పరిస్థితి ఏర్పడింది. అలాగే భారీవర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా పంటలు భారీ స్థాయిలో దెబ్బతిన్నాయి. దీంతో ప్రస్తుత వానాకాలం సీజనులో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు మరోసారి వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో మళ్లీ సాగుచేసేందుకునాట్లు, విత్తనాలు, కూలీలు తదితర వాటికి దాదాపు 1,100 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా. అతి భారీ వర్షాలు, వరదల నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులకు మరోసారి విత్తేందుకు అవసరమైన విత్తనాలు, అందుకు కావాల్సిన పెట్టుబడి అందడం లేదు.

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు ఆసరా కొరవడింది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా పాలనా విధానాలు అమలవుతుండడంతో కొన్ని రాష్ట్రాలు కేంద్ర బీమా పథకాలను అమలు చేయకుండా మిన్నకుండిపోతున్నాయి. గత ఐదేళ్లలో దేశంలో వివిధ సీజన్లలో 4.72 కోట్ల ఎకరాల్లో పంటలు వరదలకు దెబ్బతిన్నాయి. విపత్తులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను ఆదుకునేందుకు కేంద్రం ప్రధాన మంత్రి పంటల బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని తీసుకొచ్చినా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా 6రాష్ట్రాల్లో దీన్ని అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. తెలంగాణలో ఎలాంటి పంటల బీమాపథకంకూడా అమల్లో లేకపోవడంతో విపత్తులు సంభవిస్తే రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారంగా అందడం లేదు. కొన్ని రాష్ట్రాల్లో పంటల బీమా పథకాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేయడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారాన్ని ఇస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపని చోట్ల రైతులకు మొండి చెయ్యి మిగులుతోంది. వర్షాకాలం ప్రారంభం అయినప్పటి నుండి గత నెలాఖరు వరకూ దేశంలోని 272 జిల్లాల్లో సాధారణం కన్నా చాలా ఎక్కువగా వర్షాలు కురిశాయి. మరో 233జిల్లాల్లో అసలు వర్షాలే లేక ఖరీఫ్ పంటల సాగు అంతంత మాత్రంగానే ఉంది. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో సాధారణం కన్నా 110శాతం అధిక వర్షపాతం నమోదైంది. అదే సమయంలో బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పంటల నష్టాలు అంచనా వేయడం, సహాయం అందించడం వంటివి కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న పార్టీల మద్దతు ఉన్న రాష్ట్రాల్లో ఒక రకంగాను, మిగిలిన రాష్ట్రాల్లో మరో రకంగాను ఉంటున్నాయి. గత నెలలో కురిసిన వర్షాలకు మహారాష్ట్రలో 12 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు అక్కడి వ్యవసాయ శాఖ అంచనావేసింది. గుజరాత్‌లోనూ 2 లక్షల ఎకరాల్లో పంట నీటిపాలు కాగా, ఈ నష్టాలను అంచనా వేసి పరిహారం చెల్లించేందుకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 10 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతినగా, ఇటీవల పలువురు రైతులకు పరిహారం అందించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. ప్రీమియంను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. సాగు చేసిన ప్రతీ ఎకరాన్ని ఈ-క్రాప్‌లో నమోదు చేయించి బీమా రక్షణ కల్పిస్తోంది. పంట నష్టాన్ని కూడా సైంటిఫిక్‌గా అంచనా



వేస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో ప్రకృతి విపత్తులు, చీడపీడల వల్ల పంటనష్టపోయిన 15.61 లక్షల మంది రైతులకు ఇటీవల 2,977.82 కోట్ల రూపాయల మేర బీమా పరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అయితే తెలంగాణలో పంట నష్టాల వివరాల సేకరణ చేయడంలో వ్యవసాయ శాఖ పట్టించుకునే పరిస్థితి లేదు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు దాదాపు 16 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వరదలకు పంటభూముల్లో బురద, ఇసుక మేటలు వేశాయి. ఇసుక మేటలు వేస్తే రైతులకు ఎకరానికి 5వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని జాతీయ విపత్తు నిర్వహణ నిబంధనలు చెబుతున్నాయి. కాగా ప్రధానమంత్రి బీమా యోజన పథకం వల్ల ఎక్కువ మందికి పరిహారం అందడం లేదని తెలంగాణ తదితర కొన్నిరాష్ట్రాలు నిలిపివేశాయి. అయితే దానికి ప్రత్యామ్నాయంగా మరో పథకం ద్వారానైనా రైతులకు భరోసాకల్పించాల్సి ఉంది. వరికి బదులుగా పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, నూనెగింజలు, పత్తి తదితర పంటలు వేయాలంటూ రాష్ట్రాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా వరదల వంటి విపత్తుల వేళ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనికోసం విపత్తు సహాయనిధి పేరుతో వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు జరపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తెలంగాణలో రెండేళ్లుగా పంటల బీమా అమలు చేయడం లేదు. బెంగాల్ తరహాలో రాష్ట్రంలో ప్రత్యేకంగా పంటల బీమా పథకాన్ని తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆదిశగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. దీంతోకేంద్రం అమలు చేస్తున్న పంటల బీమా యోజన పథకం అమలుచేయక, ఇటు రాష్ట్రంలో ప్రత్యేక బీమాపథకం లేక అకాల వర్షాలు, విపత్తుల్లో ఏటా రైతులు నష్టపోతున్నారు. రైతులకు భరోసా ఇవ్వడం కోసం పంటల బీమా తప్పనిసరిగా అమలు చేయాలన్న నిబంధనలు ఉన్నా అమలు కావడం లేదు. గతంలో దేశ వ్యాప్తంగా జాతీయ పంటల బీమా పథకం అమల్లో ఉండగా, 2016నుండి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా, యూనిఫైడ్ ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేస్తోంది. తెలంగాణలో 2016 నుండి 2019 వరకూ నాలుగేళ్ల పాటు ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేశారు. అయితే ఆ తర్వాత 2020 వానాకాలం నుండి పంటల బీమ పథకాన్ని నిలుపుదల చేశారు. 2020 వానాకాలం, యాసంగి సీజన్లలో భారీ వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులతో రైతులు భారీగా నష్టపోయారు. అలాగే 2021లో పలు జిల్లాల్లో అకాల వర్షాలతో వరి, పత్తి, మిరప రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లి చిల్లిగవ్వ రైతులకు అందలేదు. ఇక ఇన్‌పుట్ సబ్సిడీని కూడా నిలిపివేశారు. అంతేకాకుండా గడచిన రెండేళ్లలో పంటల బీమాకు వార్షిక బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. గత నెలలో కురిసిన వర్షాలు, వరదలకు వివిధ శాఖల్లో దాదాపు రూ.1,400 కోట్లమేర నష్టం జరిగినట్లు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించింది. రోడ్లు భవనాల శాఖకు రూ.498 కోట్లు, పంచాయితీరాజ్‌కు రూ.449 కోట్లు, నీటి పారుదలకు రూ.33 కోట్లు, మున్సిపాల్టీలకు రూ.379 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.7 కోట్లమేర నష్టం వాటిల్లినట్లు ఆయా శాఖలు అంచనాలు వేశాయి. ఈ నేపథ్యంలో తక్షణ సాయంగా 1,000కోట్ల రూపాయలను విడుదలచేయాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. అయితే వ్యవసాయ శాఖ అంచనాలు వేయలేదు. భారీ వర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా పంటలు భారీ స్థాయిలో దెబ్బతిన్నాయి. దీంతో ఈ సీజనులో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు మరోసారి వేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఇందుకు నాట్లు, విత్తనాలు, కూలీలు తదితర వాటికి దాదాపు 1,100 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా. విత్తనాలు, అందుకు కావాల్సిన పెట్టుబడి రైతుల వద్ద లేదు. విత్తనాలు అందుబాటులో ఉన్నా అన్నీ ప్రైవేటులో కొనుగోలు చేయాల్సి వస్తోంది. భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క పత్తిపంట 8లక్షల ఎకరాల్లో దెబ్బతినగా ఈ విత్తనాలకే దాదాపు 120కోట్ల రూపాయల వరకూ ఖర్చువుతుంది. సోయాబీన్ విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో వీటిని అధిక ధరలకు ప్రైవేటులో కొనుగోలు చేయాల్సి ఉంది. సోయాబీన్ విత్తనాల 30కేజీల బస్తా 6,500 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. అలాగే వరి, మిర్చి, కంది, పెసర, మినుము, కూరగాయలు తదితర వాటికి సైతం పెద్దఎత్తున పెట్టుబడి అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో రైతుబంధు సొమ్ము కాస్తో కూస్తో వస్తే దాన్ని బ్యాంకులు పాత బకాయిలకు సంబంధించి వడ్డీల కింద జమ చేసుకున్నాయి. అంతేకాకుండా కొత్త రుణాలు మంజూరు చేయడం లేదు. వరదలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ●

# ‘మాయా’ వ్యూహం!

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి, ఇప్పుడు ఆ వెలుగులను తలచుకొంటూ కూర్చోవడంగాక, మళ్లీ ఏ కొంచెమైనా వెలుగును సృష్టించడానికి తాపత్రయపడే వ్యక్తులెవరనుకొంటే- రాజకీయంగా కనిపించే నేత మాయావతి. ఉత్తరప్రదేశ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించి, ముఖ్యమంత్రిగా, రాజ్యసభ ఎంపిగా హోదాలను వరించి, తమ బిఎస్‌పినిజాతీయ పార్టీగా మలచడంలో ఓరెండు దశాబ్దాలుపైగా విశేషమైన కృషినే చేశారు ఆమె. అటు కాంగ్రెస్‌ను, ఇటు సమాజ్‌వాది పార్టీని ఎదుర్కొంటూ తమ బిఎస్‌పి (బహుజన్ సమాజ్‌పార్టీ)ని అధికారంలోకి తేగలిగారు. అయితే 2007 తర్వాత మళ్లీ అధికారంలోకి రాలేకపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే జాతీయ రాజకీయాలపై కూడా కన్ను వేసి అవసరమైతే ప్రధాని సీటు కూడా కైవసం చేసుకోగలనంటూ సంచలనం సృష్టించగలిగారుగాని ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పలేకపోయారు. ఇప్పుడు ఆలోటును కొంతవరకైనా భర్తీ చేయాలనుకున్నారేమో! అధికార పార్టీకి ‘అండదండలు’అందిస్తూ మళ్లీ ఢిల్లీలో ఎంతో కొంత ప్రభావం చూపాలనుకొంటున్నట్లు కనిపిస్తున్నారు. ఇటీవల రాష్ట్రపతి ఎన్నిక విషయంలో గాని, తాజాగా ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో గాని ఆమె వ్యవహరించిన తీరు చూస్తే, భవిష్యత్తులో బిజెపికి దగ్గరై మళ్లీ రాష్ట్రరాజకీయాల్లో చక్రం తిప్పాలనుకొంటున్నట్లుగా కనిపిస్తుంది. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగ్‌దీప్ ధన్‌ఖడ్‌ను ప్రకటించడంతో తొలుత కొంత అసమ్మతి వినిపించినా, తర్వాత క్రమంగా చల్లబడి కొన్ని విపక్షాలు కూడా ఆయనకే మద్దతు ప్రకటించాయి. రాష్ట్రపతి ఎన్నికల్లో జరిగినట్లే ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూడా జరిగే సూచనలు దీనిని బట్టి స్పష్టమవుతున్నాయి. రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే పక్షాల నుంచి లభించే సంఖ్యాబలంతో బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశాలున్నప్పటికి, ఇతర విపక్షాల మద్దతు కోసం బిజెపి గట్టిగా ప్రయత్నించిందని జరిగిన క్రాస్ ఓటింగ్‌ను చూస్తే స్పష్టమవుతుంది. ఇప్పుడు ఉప రాష్ట్రపతి ఎన్నికలో కూడా అదే పరిస్థితి పునరావృత మయ్యే అవకాశం ఉండడంతో బిజెపికి వ్యతిరేకంగా వెళ్లి సాధించేదేమీ లేదుగనుక, ప్రత్యక్షంగా మద్దతు ప్రకటించడమే మంచిదని మాయావతి భావించినట్లుగా కనిపిస్తుంది. అందుకే ధన్‌ఖర్‌కు ఆమె మద్దతు ప్రకటించారనిపిస్తుంది. గత రెండు నెలల్లో బిజెపికి అనుకూలంగా మాట్లాడడం, ప్రకటనలు చేయడం మాయావతి నిత్యకృత్యంలో భాగమైపోయింది. జూన్‌లో ఆజమ్‌ఘర్, రామ్‌పూర్ లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలు జరిగిన సమయంలో కూడా మాయావతి ఇదే విధమైనమద్దతు ప్రకటించినట్లుగా కనిపిస్తుంది. దళిత ఓట్లలో చీలిక రాకూడదనే ఉద్దేశ్యంతో రామ్‌పూర్‌లో అభ్యర్థికి బిఎస్‌పి పరోక్ష మద్దతును ప్రకటించింది. ఆ రెండు సీట్లలోనుబిజెపి విజయం సాధించడంలో



మాయావతి

బిఎస్‌పి కృషికూడా ఎంతో ఉన్నదని విశ్లేషకులంతా భావించారు. అది జరిగిన కొద్ది రోజులకే, రాష్ట్రపతి అభ్యర్థిగా ముర్ముకు తమ మద్దతు తెలుపుతున్నట్లు మాయావతి ప్రకటించారు. బిజెపిపై ప్రేమకంటె ఎస్‌పితో గల శత్రుత్వమే ఆమె చేత ఇటువంటి ప్రకటన చేయించి ఉంటుందని చాలా మంది బాహాటంగానే విమర్శించారు కూడా. మొదటి నుంచి బిజెపిని వ్యతిరేకించే బిఎస్‌పి వైఖరిలో ఇలా హఠాత్తుగా మార్పురావడం పట్ల నిజానికి అంతా ఆశ్చర్యపోయారు. ‘ఒక గిరిజన మహిళకు రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవి ఇస్తున్నారు. మా వైఖరి కూడా అదే. గిరిజనులకు చేయూత ఇవ్వాలనే బిఎస్‌పి కూడా ప్రయత్నిస్తోంది.’ అంటూ జూన్ 25వ తేదీన మాయావతి ఒక ప్రకటన చేశారు. అప్పుడే అంతా అనుకొన్నారు. మాయావతి యుటర్న్ ఏం ఆశించి జరుగుతున్నదో అని. తర్వాత మొన్న బుధవారం (3,ఆగస్టు) మాయావతి మరో ప్రకటన చేస్తూ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ధన్‌ఖడ్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ‘ప్రజా ప్రయోజనాల’ దృష్ట్యా తాము మద్దతు ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ధన్‌ఖడ్ ఎన్నిక అనివార్యం గనుక, వ్యతిరేకించడం కంటె సానుకూలంగా ఉంటే భవిష్యత్ ప్రయోజనాలు బాగుంటాయని ఆమె భావించి ఉండవచ్చు. ఏమైనా గానీ, మాయావతిలో వచ్చిన ఈ మార్పు రాష్ట్ర రాజకీయాలపై విశేషమైన ప్రభావాన్నే చూపగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. గతమార్చిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒక్క సీటుకే పరిమితమైన బిఎస్పీ ఇక కోలుకోలేదనే అంతా భావించారు. ఆ ఫలితాల్లో 111 సీట్లు సాధించిన సమాజ్‌వాది పార్టీని ఎదుర్కొని తిరిగి రాష్ట్రంలో బలపడడం బిఎస్‌పికి ఇప్పట్లోసాధ్యంకాదనే అంతా అనుకున్నారు. నిజానికి ఇప్పటికీ అదే పరిస్థితి. తర్వాత జరిగిన స్థానిక ఎన్నికల్లో గాని, ఉప ఎన్నికల్లో గాని మాయావతి పార్టీ నిజానికి ఎలాంటి ప్రభావం చూపలేకపోతుంది. బహుజనుల నేతగా 95,97,2002,2007లో నాలుగు సార్లు యుపిసిఎం పీఠం అధిష్టించిన మాయావతికి మార్చి ఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే లభించడంతో ఇక బిఎస్‌పి లేవలేకపోవచ్చనే అంతా భావించారు. ఓట్ల శాతం కూడా 2017 ఎన్నికల్లో 22.23 శాతంనుంచి తాజా ఎన్నికల్లో 12.6శాతానికి పడిపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గట్టి దెబ్బతినడంతో, మాయావతి కూడా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే వైఖరి మార్చుకొనడంతో, బిజెపికి అనుకూలం కావడంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్‌పి తిరిగి ప్రభావం చూపగలదని అనుకుంటు న్నారు. బిజెపితో బిఎస్‌పి పూర్తిగా జతకట్టకపోయినా, కొన్ని సీట్లలో అవగాహనకు రావడం వల్ల తిరిగి బల పడవచ్చని మాయావతి భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. బిఎస్‌పి బలపడడాన్ని ఎస్‌పి సహించగలదా? చూడాలి.●

# అల్‌జవహరి మృతిపై డిఎన్‌ఎ అనుమానాలు?

అమెరికా

**గన్ని మోహన్**


ప్రపంచదేశాలను సైతం గడగడలాడించిన అంతర్జాతీయ నిషేధిత ఉగ్రవాదిని అమెరికా మాటువేసి చాకచక్యమైన వ్యూహంతో ఎలాంటి శబ్దాలులేని ఆయుధాలను ఉపయోగించి ఈ వారంలో మట్టుపెట్టింది. 2011 నాటి ట్విన్‌టవర్స్ దాడులనుంచి అల్‌ఖైదా వ్యవస్థాపకులను మట్టుపెట్టడంలో అమెరికా నిఘా విభాగం అత్యంత చురుకుగాను, చాకచక్యంగాను వ్యవహరిస్తోంది. పాకిస్తాన్‌లోని అబొట్టాబాద్‌లోని సురక్షిత భవనంలో ఉంటున్న బిన్‌లాడెన్‌ను మట్టుపెట్టిన సిఐఎ ఈవారంలో ఆఫ్ఘానిస్థాన్‌లోని షేర్పూర్‌వంటి అత్యంత భద్రత కలిగిన కట్టుదిట్టమైన భవనంలో నివసిస్తున్న అల్‌ఖైదా ప్రస్తుత చీఫ్ అయ్‌మెన్ అల్‌జవహరిని మట్టుబెట్టింది. డ్రోన్లసాయంతో అత్యంత పదునైన ఆయుధాలను ఉపయోగించి జవహరి అని నిర్ధారించుకున్న తర్వాతనే అతడిని మట్టుపెట్టింది. 71 ఏళ్ల అల్‌జవహరికి ఉన్న అలవాటే అతడి మరణానికి చేరువచేసిందని చెప్పాలి. ప్రతి నిత్యం ఇంటి బాల్కనీలో కూర్చుని లేదా అటూ ఇటూ నడుస్తూ దినపత్రికలు ఇతర పుస్తకాలు చదువుకునే అలవాటు అల్‌జవహరికి ఉంది. ఆఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల ప్రభుత్వం ప్రారంభం అయినప్పటినుంచి తన స్థావరాన్ని మొత్తం కాబూల్ సమీపంలోని షేర్పూర్‌కే మార్చివేసిన అల్‌జవహరి హక్కాని నెట్‌వర్క్ ఇన్‌ఛార్జి సిరాజుద్దీన్ హక్కానికి చెందిన భవనంలో నివసిస్తున్న సంగతి తెలిసిందే. ఆరునెలల క్రితమే సమాచారం పసిగట్టిన సిఐఎ గతంలో బిన్‌లాడెన్, ఐసిస్ చీఫ్ అబూబాకర్ బాగ్దాది ఇతర ఉగ్రనేతలను మట్టుపెట్టిన వ్యూహంతో కాకుండా సరికొత్త వ్యూహాన్ని అనుసరించింది. తాలిబన్ల రాజ్యం కావడం, అమెరికాపై యుద్ధం ప్రకటించిన తాలిబన్లకు ఎలాంటి అనుమానాలు కలుగకుండా సుదూర లక్ష్యం ఛేదించే డ్రోన్లసాయంతో మట్టుబెట్టేందుకు నిర్ణయించింది. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆమోదముద్ర వేసిన తర్వాత సిఐఎలోని శత్రుస్థావరాలను ఛేదించగలిగిన అధికారిని ఒకరిని అదేపనికి నియమించిన సిఐఎ జవహరి దినచర్యను మొత్తం గమనిస్తూ వచ్చింది. ప్రతినిత్యం అతడు ఇంటి బాల్కనీలోకి వచ్చి స్వచ్ఛమైన గాలిని పీల్చే అలవాటును కలిగి ఉన్నాడని గుర్తించింది. అతడు అల్‌జవహరియే అని నూరుశాతం నిర్ధారించుకున్న తర్వాతనే మట్టుబెట్టేందుకు పథకం అమలుకు తెచ్చింది. శతృదేశంలో ఎలాంటి అనుమానాలు రాకుండా శతృవును ముక్కలు చేసే విధంగా అత్యంత పదునైన ఆయుధాలను ప్రయోగించాలని నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా వ్యూహాన్ని అమలుచేసింది. ముక్కలుముక్కలుగా చేసే డ్రోన్‌ను ఉపయోగించి హత మార్చింది. అక్కడికి విజయం సాధించినట్లే భావించిన అమెరికా అసలు మరణించింది అల్‌జవహరియేనా అన్న అనుమానాలకు జవాబివ్వలేకపోతోంది. అల్‌జవహరి డిఎన్‌ఎ మూలాలు తమవద్దలేవని, అయితే తాము టార్గెట్ చేసింది



అల్‌జవహరి


మాత్రం అల్‌జవహరియేనని స్పష్టంచేసింది. శ్వేత సౌధం ప్రతినిధి జాన్‌కిర్బీచేస్తున్న వాదనలుచూస్తుంటే అసలు డిఎన్‌ఎ మూలాలు తెలియకుండా చనిపోయింది అల్‌జవహరియేనని ఎలా చెప్పగలుగుతున్నదన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మధ్య కాబూల్‌లోని షేర్పూర్ భవనంలో అల్‌జవహరి టార్గెట్ కిల్లింగ్‌కు సంబంధించి తమవద్ద ఎలాంటి డిఎన్‌ఎ ధృవీకరణలేదని శ్వేతసౌధం ప్రకటించింది. అయితే చనిపోయింది మాత్రం అల్‌జవహరియేనని చెపుతోంది. డిఎన్‌ఎ నిర్ధారణ చేసుకోకుండానే అమెరికా అల్‌జవహరి చనిపోయాడని ప్రకటించిందా అన్న అనుమానాలున్నాయి. బిన్‌లాడెన్‌ను అయితే అతని మృతదేహాన్ని సీల్స్ దళం వచ్చిన హెలికాప్టర్‌లోనే తరలించి సముద్రంలో విసిరివేసినట్లుగా అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. అప్పటికీ అతడిని అయితే బిన్‌లాడెన్ అని నిర్ధారించారు. అయితే ప్రత్యక్షంగా దాడుల్లో పాల్గొనకుండా సుదూరలక్ష్యంను ఛేదించే డ్రోన్లకు అమర్చిన పదునైన ఆయుధాలతో అల్‌జవహరిని మట్టుబెట్టామని చెపుతున్న అమెరికా చనిపోయింది అల్‌జవహరియేననడానికి ఎలాంటి డిఎన్‌ఎ తమవద్ద లేదని అసలు కబురు చల్లగా చెప్పింది. అయితే తాము ఇతర మార్గాలద్వారా నిర్ధారించుకున్న తర్వాతనే అల్‌జవహరి అని ప్రకటించామని సిఐఎ చెపుతోంది. దీనికితోడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా అల్‌జవహరిని డ్రోన్ దాడిలో మట్టుబెట్టినట్లు ప్రకటించారు. మాకు డిఎన్‌ఎ నిర్ధారణలేదు. ఉన్నా పరిగణనలోనికి తీసుకోబోమని, బహుళ మూలాలు, పద్ధతుల ఆధారంగా గడచిన ఆరేళ్లుగా తమ నిఘా సంస్థల పరిశోధన ఆధారంగా స్పష్టమైన సమాచారంతోనే నిర్ధారించుకున్నట్లు చెపుతోంది. మాకు దృశ్యనిర్ధారణ ఉందని ఇతర అన్ని మూలాలనుంచి కూడా నిర్ధారణ జరిగిన తర్వాతనే టార్గెట్ ఛేదించినట్లు వైట్‌హౌస్ భద్రతా ప్రతినిధి జాన్ కిర్బీ కొత్తభాష్యం చెప్పడంతో ఇపుడు చనిపోయింది అల్‌జవహరియేనా అన్న సందేహాలు ప్రపంచదేశాల్లో వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి అల్‌జవహరి మరణం నిర్ధారించిన తర్వాత తాలిబన్లు ఆ భవనం మొత్తం ఖాళీచేయించారు. జవహరి కుటుంబసభ్యులను సురక్షితప్రాంతానికి తరలించారు. భవనం చుట్టూ పూర్తి భద్రతా వలయాన్ని ఏర్పాటుచేసిన తాలిబన్లు తమ ఆమోదం లేకుండా ఒప్పందానికి విరుద్ధంగా తమ దేశంలో నివసిస్తున్న అల్‌ఖైదా అధినేతను మట్టుబెట్టడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నా పైకి ఒక్కప్రకటన కూడా విడుదల చేయక పోవడం గమనార్హం. అంతేకాకుండా ఎలాంటి ప్రతీకార చర్యలపైనా ప్రకటనలు కూడా తాలిబన్లు విడుదల చేయలేదు. ప్రత్యేకించి తాలిబన్ల రాజ్యంలో ఈ హత్యాపథకం అమలైనందున ఆఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ల ప్రకటన ఒక్కటే అల్‌జవహరి మరణంపై పూర్తి స్పష్టత ఇస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.●

# చేనేతలకు గతవైభవం ఎప్పటికి!



**అంకం నరేష్**

సృజనాత్మక కళా నైపుణ్యానికి, దేశ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక మన చేనేత రంగం. అగ్గిపెట్టెలో ఇమిడే చీరలు నేసి ప్రపంచానికి చేనేత కళావైభావన్ని చాటి చెప్పిన ఘనత మన నేతన్నలది. అలాంటి చేనేత రంగం నేడు మనుగడ కోసం జీవన పోరాటం చేస్తున్నది. లక్షల సంఖ్యలో కార్మికులు పొట్టచేత పట్టుకుని ఇతర వృత్తుల బాట పడుతుండటం ఇలాగే కొనసాగితే ఇంకొన్నేళ్లలో అద్భుత కళ అంతర్ధానమవుతుందని జాతీయ చేనేత జనగణన అధ్యయనం చెబుతోంది. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తుంది చేనేత రంగమే. బెనరస్, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం చీరలు ఒకప్పుడు అంతర్జాతీయ ఖ్యాతిని పొందాయి. కానీ కరోనా విలయతాండవం ఎగుమతుల రంగం ఆశాజనకంగా లేకపోవడం వలనచేనేత కార్మికుల జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ప్రస్తుతం భారతదేశంలో 38లక్షలమంది చేనేత కార్మికులు ఉన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో40533 మంది చేనేత కార్మికులు, 35,588 పవర్‌లూమ్స్ 615 వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. ఒకప్పుడు దేశంలో 290పైగా జిల్లాల్లో విలసిల్లిన చేనేత రంగం నేడు 80 జిల్లాలకు కుదించుకుపోయింది. దేశంలో గడిచిన మూడేళ్లలో చేనేత పథకాల కింద లబ్ధిపొందిన కార్మికుల సంఖ్య ఆశాజనకంగా ఉన్న ఈ రంగం వైపు యువత పెద్దగా మొగ్గుచూపడంలేదు. జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద 897854, సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం కింద 23909,నూలు సరఫరా పథకం కింద 657999 చేనేత వివర్స్ కాంప్రహెన్సివ్ వెల్ఫేర్ స్కీం కింద 310200 కార్మికులు లబ్ధిపొందారు. ఆకలిచావులు బలవన్మరణాలు వలసలకు చిరునామాగా మారిన ఈ చేనేత రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతున్నది. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం, నూలు సరఫరా పథకం, చేనేత నేత సమగ్ర సంక్షేమ పథకం వంటి కార్యక్రమాల ద్వారా కార్మికులకు ముడిసరుకు, సాధారణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, దేశీయ/విదేశీ మార్కెట్లలో చేనేత హస్తకళల ఉత్పత్తుల మార్కెటింగ్, మౌలిక వసతులు పరికల్పన సాంకేతిక శిక్షణ, చేనేత కార్మికులకు తగినఉపాధి ముద్ర రుణాలు హస్తకళల రంగంలో నైపుణ్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. గడిచిన మూడేళ్లలో హ్యాండ్ మేడ్ కార్పెట్లతో సహా హస్తకళ ఎగుమతుల్లో సానుకూల వృద్ధి సాధించడం శుభపరిణామం. అలాగే గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాంతాలలో ఏడు ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్, అపెరేల్ (పిఎమ్ మిత్ర) పార్కులు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటి కొరకు ఏడేళ్ల కాలానికి రూ.4445 కోట్లు కేటాయించింది. అలాగే రాష్ట్ర,కేంద్ర సుంకాల రాయితీ పథకం 31 మార్చి 2024 వరకు కొనసాగించనుంది. ముఖ్యమైన చేనేత అభివృద్ధి కార్యక్రమాలతో కేంద్రప్రభుత్వం నేతన్నల ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్న, కొన్ని విషయాల్లో నమ్మెదితనం కార్మికుల పాలిట శాపంగా మారింది. వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితులు, గిరాకీకి అనుగుణంగా మార్కెట్ సౌకర్యం కల్పించక పోవడం, పత్తి, నూలు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగిపోవడం, నిరంతర ఉపాధి ఉండకపోవడం, ప్రభుత్వ రంగ సంస్థ నుంచి ఆర్డర్లు తక్కువగా ఉండటం వల్ల కార్మికులకు ఉపాధి అందని ద్రాక్షగా మారింది. భారతదేశంలో సాంకేతిక వస్త్ర రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి నేషనల్ టెక్స్‌టైల్ మిషన్ ఏర్పాటు ఆహ్వానించదగ్గ పరిణామం. దీనికొరకు 2020-21 నుండి 2023623 వరకు గల నాలుగేళ్ల కాలానికి రూ.1480 కోట్లు కేటాయించడం చేనేత రంగానికి సాంకేతిక నవశకం ప్రారంభమయిందని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో చేయూత పథకం చేనేత మిత్ర లాంటి పథకాలు అమలు చేసిన నిధుల కొరతతో చేనేత రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కార్మికుల కష్టాన్ని పెట్టుబడి వ్యయాన్ని తగ్గించే విధానాలు ఏవి చేనేత రంగంలో రాకపోవడం, వారు నేసే వస్త్రాల విక్రయాలకు అనుగుణమైన మార్కెట్ లేకపోవడం వలన చేనేత రంగం నష్టాల బాటలో పయనిస్తోంది. ఇప్పటికీ పాతకాలపు మగ్గాలు రట్నాలు



నేడు జాతీయ చేనేత దినోత్సవం

కనిపిస్తాయి. రంగులు రసాయనాలు కలిపే పద్ధతిలో మార్పు రాలేదు. మాస్టర్ వివర్స్ వాళ్లు సూచించిన ప్రకారమే వారు వస్త్రాలు నేయాలి. ఈ మేరకు వచ్చే ప్రతిఫలాన్ని తీసుకోవాలి. సొంతంగా వస్త్రాలను నేసిన వాటిని వ్యాపారులు నిర్ణయించిన ధరలకే దుకాణాలలో విక్రయించాలి. తెలంగాణ నేలపై పోచంపల్లి, వరంగల్, గద్వాల్, నారాయణపేట వంటి పట్టణాల్లో నేతన్నలు నేసే చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవి. ఆర్మూర్‌లోని పట్టుచీరలు మెదక్‌జిల్లా సిద్ధిపేట పరిసర గ్రామాల్లో చేతిమగ్గం మీద పైనే గొల్లభామ చీరలకు ఉన్న ఆదరణ వెలకట్టలేనిది. కాని ఈ ప్రాంతాలలో చేనేత కార్మికులకు సరైన సహకారం లేక పెట్టుబడి వ్యయం అందక ఇతర రంగాలకు వలసపోతున్నారు. 2010 సంవత్సరం నుంచి నేతన్నల ఆత్మహత్యలు పెరుగుతూ వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం సింథటిక్, రెడిమేడ్ వస్త్రాలవైపు ప్రజలు ఆకర్షితులు కావడమే. అంతేకాకుండా ప్రభుత్వాలు విధించే జిఎస్టీ పన్నులు, నేతన్నలు తయారు చేసిన వస్త్రాలకు సరైన

*కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి కేటాయింపులు పెంచాలి. నూలు, పత్తి, ఇతర ముడివస్తువులకు రాయితీ కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులతో చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చు. ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచ స్థాయి పోటీకి చేనేత వస్త్రాలను ఎదగనివ్వాలి. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ విస్తారంగా ఉన్న తెలంగాణలో టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికుల సృజనాత్మకత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. దీన్ని కాపాడుకోవడం ద్వారా జాతి ఔన్నత్యం పెంపొందుతుందని పాలకులు గుర్తించాలి.*

మార్కెటింగ్ లేకపోవడం, ప్రభుత్వాలు వారిని ఆదుకోకపోవడంతో నేతన్నలు ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. కొంత మంది నేతన్నల కుటుంబ సభ్యులు ఉపాధిలేక ఇతర రంగాలవైపు మళ్లుతున్నారు. వరంగల్‌లో మెగా జౌళి పార్కు సిరిసిల్లలో మరమగ్గాల పార్క్ ప్రతిపాదనలకే పరిమితం అయ్యాయి. సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్కులో ఆధునిక మరమగ్గాలపై వస్త్రోత్పత్తి నిలిచిపోవడం వల్ల 1500 మందికార్మికులు రోడ్డునపడ్డారు. అలాగే గత నాలుగేళ్లుగా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. నాలుగేళ్లుగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి గడువును పొడిగిస్తూ పాలకవర్గాలను పర్సనల్ ఇన్చార్జిలుగా కొనసాగిస్తున్నారు. ఎన్నికలు లేకపోవడంవల్ల వాటిపరిధిలో చేనేత కార్మికులకు చేయూత కరవైంది. వేల సంఖ్యలో మగ్గాలు రట్నాలు పనిచేసిన స్థానంలో ప్రస్తుతం వాటిసంఖ్య తగ్గుతూ వస్తుంది. పలు సంఘాలు నష్టాల్లో కూరుకుపోయి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం, సబ్సిడీ రుణాలు అందకపోవడం వల్ల చేనేత కార్మికుల జీవనం దుర్భరంగా మారింది. రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు బీమా తరహాలో చేనేత కార్మికులను ఆదుకోవడానికి త్వరలో చేనేత బీమా అమలు చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామం. బతుకమ్మ చీరలు చేనేత కార్మికులకు కొంత అన్నంపెట్టి ఆదుకున్నాయి. అదేవిధంగా బీమా పథకాన్ని పక్కాగా అమలు పరిచి చేనేత కార్మికుల సంక్షేమానికి పాటుపడాలి. చేనేత వస్త్రాలు ఎగుమతులపై కేంద్రంతోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా దృష్టి సారించాలి. నవ్యత, నైపుణ్యం, నాణ్యత ఎగుమతులకు ప్రాణప్రదమైనవి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక డిజైన్లను అందుబాటులోకి తేవడం ద్వారా చేనేత జౌళిరంగం పుంజుకొనడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి కేటాయింపులు పెంచాలి. నూలు, పత్తి, ఇతర ముడివస్తువులకు రాయితీ కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులతో చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చు. ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచ స్థాయి పోటీకి చేనేత వస్త్రాలను ఎదగనివ్వాలి. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ విస్తారంగా ఉన్న తెలంగాణలో టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికుల సృజనాత్మకత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. దీన్ని కాపాడుకోవడం ద్వారా జాతి ఔన్నత్యం పెంపొందుతుందని పాలకులు గుర్తించాలి. ●

# తైవాన్ కీలక అధికారి అనుమానాస్పద మృతి

**తైపే, ఆగస్టు 6:** అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటనతో తైవాన్, చైనా మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పెలోసీ పర్యటనకు ప్రతీకారంగా ఆ ద్వీప దేశం చుట్టూ చైనా చేపట్టిన భారీ సైనిక విన్యాసాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో తైవాన్ రక్షణ రంగానికి చెందిన ఓ కీలక అధికారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తైవాన్ రక్షణశాఖకు చెందిన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ యూనిట్ డిప్యూటీ హెచ్ ఒయు యాంగ్ లి-హిసింగ్ అనుమానాస్పద రీతిలో కన్నుమూశారు. దక్షిణ తైవాన్‌లోని ఓ హోటల్‌లో శనివారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఆయన మృతికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. యాంగ్ తైవాన్ క్షిపణి అభివృద్ధి బృందానికి నేతృత్వం వహిస్తున్నారు. మరోవైపు చైనా సైనిక విన్యాసాలపై తైవాన్ తీవ్రంగా స్పందించింది. తమ ప్రధాన భూభాగంపై దాడికి డ్రాగన్ సన్నాహాలు చేస్తోందని ఆరోపించింది. తైవాన్ జలసంధిలో చైనాకు చెందిన యుద్ధ విమానాలు, నౌకలు భారీ సంఖ్యలో మోహరించి సైనిక విన్యాసాలు చేస్తున్నాయని, కొన్ని చోట్ల నియంత్రణ రేఖను దాటి ఈ నౌకలు తమ జలాల్లో ప్రవేశించాయని తైవాన్ రక్షణ శాఖ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవన్నీ చూస్తుంటే చైనా తమ భూభాగంపై దాడి చేయడం కోసమే ఈ సన్నాహాలు చేస్తున్నట్లు అర్థమవుతోంది. పేర్కొంది. విన్యాసాల్లో భాగంగా చైనా క్షిపణులు కొన్ని తైవాన్ మీదుగా ప్రయాణించినట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అదే నిజమైతే తైవాన్ సార్వభౌమత్వాన్ని డ్రాగన్ ఉల్లంఘించినట్లే. ఆసియా పర్యటనలో ఉన్న నాన్సీ పెలోసీ గత మంగళవారం తైవాన్ రాజధాని తైపేలో పర్యటించిన విషయం విదితమే. అయితే తైవాన్ తమ భూభాగమే అని చెబుతోన్న చైనా, ఈ పర్యటనను తీవ్రంగా పరిగణించి ప్రతీకార చర్యలకు పూనుకుంది. తైవాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా, గత గురువారం నుంచి ద్వీప దేశం చుట్టూ భారీ విన్యాసాలు ప్రారంభించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 19,406, మృతులు 49 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,26,994

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 19,406 కేసులు నమోద య్యాయి. 49 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,26,994కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,65,552 మంది కోలుకోగా 1,34,793మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,649కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,55,989కి చేరగా, 78,95,954మంది వరకు కోలుకున్నారు. 1,48,129మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,27,584కి చేరింది. అందులో 66,45,250మంది కోలుకున్నారు. 70,548మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,16,556కి చేరింది. అందులో 39,64,998మంది కోలుకున్నారు. 40,155 మంది మరణించారు.



## భార్యలు గెలిస్తే.. భర్తలు ప్రమాణ స్వీకారం

**భోపాల్, ఆగస్టు 6:** సాధారణంగా గ్రామాల్లో పంచాయతీ సభ్యులుగా మహిళలు గెలిస్తే వారి స్థానంలో భర్తలు విధులు నిర్వహించడం, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటివి తరచూ చూస్తూనే ఉంటాం. కానీ ఈ పంచాయతీ ఎన్నికల్లో మహిళలు గెలిచినా, వారి భర్తలు లేదా తండ్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విడ్డూరం మధ్యప్రదేశ్‌లోని కొన్ని గ్రామాల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మధ్యప్రదేశ్‌లో ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరిగాయి. గెలిచిన వారు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే సాగర్, దమోహ్ జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో గెలిచిన మహిళల స్థానంలో వారి కుటుంబంలోని మగ బంధువులు ప్రమాణం చేయడం స్థానికంగా వివాదాస్పదంగా మారింది. జైసినగర్ గ్రామంలో 10 మంది మహిళలు పంచాయతీ సభ్యులుగా ఎన్నికవ్వగా, ఓ మహిళ స్థానంలో ఆమె తండ్రి ప్రమాణం చేశారు. మరో ఇద్దరు మహిళల భర్తలు, మరో మహిళ బావ ప్రమాణ స్వీకారం చేశారు. దామోహ్ జిల్లాలోని గైసాబాద్, పిపారియా కిరౌ గ్రామాల్లోనూ ఇలాంటి ఘటనలే జరిగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం బయటికొచ్చింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవడంతో సాగర్ జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విచారణకు ఆదేశించారు.

## ఛత్తీస్‌గఢ్ రేగడగట్టలో అంతుచిక్కని వ్యాధి

**న్యూరాయ్‌పూర్, ఆగస్టు 6:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం లోని ఒక అంతుబట్టని వ్యాధి ఒక చిన్న కుగ్రామంలోని ప్రజలను కబళించేస్తోంది. ఒక్కొక్కరూ మృత్యువాతపడుతున్నారు. ఎందుకిలా అవుతోందని గ్రామస్తులతోపాటు అధికారులకు సైతం అంతుబట్టడంలేదు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మాజిల్లా రేగడగట్ట గ్రామంలో ప్రస్తుతం ఈ మరణాలు సంభవిస్తున్నాయి. గడచిన ఆరు నెలల్లోనే ఈగ్రామంలో 61 మంది చనిపోయారు. అయితే ఈగ్రామజనాభా కేవలం 800 మంది మాత్రమే. అయితే జిల్లా యంత్రాంగం మాత్రం 50 నుంచి 52 మంది అదికూడా గడచిన రెండేళ్లలోచనిపోయారని సమర్థించుకుంటున్నది. ఈ మరణాలకు కారణం ఉంటుందన్నది తెలియరాలేదు. గ్రామస్తులకు కాళ్లు, ఇతర అవయవాల్లో వాపు కనిపిస్తోంది. దీనితో అధికారులు బాధితుల రక్తనమూనాలను పరీక్షల కోసం పంపించారు. అలాగే నీరు, భూసార పరీక్షలు కూడా చేస్తున్నారు. ఈ మరణాలకు కిడ్నీ సమస్యలు కారణమయి ఉంటాయన్న అనుమా నిస్తున్నారు.



## తమిళ సినీ ప్రముఖుల ఇళ్లల్లో రూ.200 కోట్ల నల్లధనం గుర్తింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఇటీవల తమిళనాడు సినీ పరిశ్రమకు చెందిన పలువురు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఫైనాన్షియర్ల ఇళ్లల్లో ఆదాయపు పన్నుశాఖ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున నల్లధనం గుర్తించినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు శనివారం వెల్లడించింది. ఈ సోదాల్లో రూ.200 కోట్లకు పైనే లెక్కల్లో వెల్లడించని ఆదాయాన్ని గుర్తించినట్లు సిబిడిటి తెలిపింది. ప్రముఖ సినీ నిర్మాతలు కలైపులి ఎస్.థాను, అన్బుసెళియన్, ఎస్ఆర్ప్రభు, జ్ఞానవేల్ రాజా తదితరుల కార్యాలయాల్లో మూడు రోజుల పాటు ఆదాయపు పన్ను శాఖ సోదాలు నిర్వహించింది. చెన్నై, మధురై, కోయంబత్తూరులోని మొత్తం 40 చోట్ల ఈ తనిఖీలు చేపట్టింది. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని రూ.26 కోట్ల నగదు రూ.3 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు రూ.200 కోట్లకు పైగా అప్రకటిత ఆదాయాన్ని గుర్తించినట్లు సిబిడిటి తెలిపింది. లెక్కల్లో వెల్లడించని ఈ ఆదాయానికి సంబంధించిన కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. నిర్మాతల ఇళ్లల్లో చేసిన తనిఖీల్లో సినిమాల విడుదల ద్వారా వచ్చిన ఆదాయాన్ని తక్కువగా చూపించినట్లు అధికారులు గుర్తించారు. అంతేగాక సినిమా డిస్ట్రిబ్యూటర్లు థియేటర్ల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి ఆ మొత్తాన్ని లెక్కల్లో చూపించలేదని వెల్లడించారు. ముఖ్యంగా నిర్మాత అన్బుసెళియన్‌కు చెందిన చాలా ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. అతని బంధువులు, సన్నిహితుల నివాసాలు, మధురై, చెన్నైలోని అతని కార్యాలయాలు, సినిమా థియేటరు తదితర ప్రాంతాల్లో ఐటి సోదాలు జరిపారు. అన్బుసెళియన్ నిర్మాత, పంపిణీదారుడు, ఫైనాన్షియర్, సినిమా హాల్స్ తదితర పలు వ్యాపారాలు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన లెజెంట్ సినిమాను అన్బుసెళియన్ పంపిణీ చేసినట్లు సమాచారం. గతంలో రెండేళ్ల క్రితం ఆయన ఇళ్లు తదితర చోట్ల ఐటి సోదాలు నిర్వహించారు. అప్పుడు రూ.70 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇక కలైపులి ఎస్.థాను నిర్మించిన కబాలి, అసురన్, కర్ణన్ సినిమాలు మంచి వసూళ్లు సాధించాయి. ప్రముఖ నటుడు సూర్య బంధువు అయిన ఎస్ ఆర్ ప్రభు గతంలో కార్తి నటించిన ఖైదీ, సూర్య నటించిన ఎన్‌జికె సినిమాలను నిర్మించారు.

## ప్రతి పదిలక్షల జనాభాలో 75వేలమందికి కరోనా

### ప్రపంచలో 58.80 కోట్లకు పెరిగిన కేసులు

### 64.34 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా,ఆగస్టు 6:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 4.82 లక్షలమందికి కరోనాసోకినట్లు తేలింది. ప్రతి పదిలక్షల జనాభాలో 75,433 మందికి కరోనాసోకి వారిలో 826 మంది చనిపోతున్నారు. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 58.80 కోట్లమందికి కరోనాసోకి 64.34 లక్షలమంది చనిపోయారు. మరో 43,848 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.25 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 2.17 కోట్లకుపైగా కేసులునమోదయి 18.83 లక్షలమంది చనిపోయారు. మరో 9128 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 72.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.14 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,096 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 17.27 కోట్లకుపైగా కేసులుపెరిగి 14.50 లక్షలమరణాలు సంభవించాయి. మరో 12,887 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 16.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 74.24 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.26 కోట్లవరకూ కేసులునమోదుకాగా 13.18 లక్షలమంది చనిపోయారు. మరో 10,573 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 11.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 2,56,998 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,71,915 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా మొత్తం 1.16 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 17,401 మంది చనిపోయారు. రికవరీలు 1.11కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,51,484 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.



## సతీసమేతంగా గుజరాత్‌లో ఉపరాష్ట్రపతి పర్యటన

**అహ్మదాబాద్,ఆగస్టు 6:** ఢిల్లీలో తదుపరి ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు శనివారం పోలింగ్ నిర్వహణ కొనసాగుతుంటే ప్రస్తుత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సతీసమేతంగా గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. తన భార్య ఉషతో కలిసి శనివారం గుజరాత్‌లోని జామ్‌నగర్‌చేరిన వెంకయ్య నాయుడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలను సందర్శిస్తున్నారు. గుజరాత్ పర్యటనలోభాగంగా వెంకయ్య దంపతులు ఇప్పటికే ద్వారకాలోని నాగేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయం, ద్వారాకాదీశ ఆలయం, పోర్‌బందర్‌లోని కృతి ఆలయాలను సందర్శించారు. ఈరోజు గుజరాత్ పర్యటనను ముగించుకోనున్న వెంకయ్య రాత్రికి ఢిల్లీకి చేరుకుంటారు. ఈనెల 10న ఉపరాష్ట్రపతిగా వెంకయ్య పదవీ విరమణచేయనున్నారు. శనివారం కొత్తగా ఎన్నిక కానున్న ఉపరాష్ట్రపతి ఈనెల 11న పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. శనివారం జరిగిన పోలింగ్ 93శాతం నమోదయినట్లు తేలింది. బరిలో విపక్ష అభ్యర్థిగా మార్గరెట్ ఆళ్వా, ఎన్‌డిఎ అభ్యర్థిగా బెంగాల్ గవర్నర్ జగదీప్‌ధంకర్‌లు పోటీపడుతున్నారు. వీరిలో ధంకర్‌కే ఎక్కువ అవకాశాలున్నాయన్న సంగతి తెలిసిందే.

## కర్ణాటక సిఎంకు కరోనా పాజిటివ్

**బెంగళూరు, ఆగస్టు 6:** కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి కరోనా పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. స్వల్ప లక్షణాలు



కనిపించిన వెంటనే పరీక్ష చేయించుకుంటే పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ఐసోలేషన్‌లో ఉన్నారు. గత కొద్ది రోజులుగా తనను కలిసినవారంతా తక్షణమే ఐసోలేషన్‌లోకి వెళ్లాలని, పరీక్షలు చేయించుకోవాలని సిఎం విజ్ఞప్తి చేశారు. తనకు కరోనా సోకడంతో ఢిల్లీ పర్యటనలను రద్దు చేసుకుంటున్నట్లు తెలిపారు.

# వర్షారౌత్‌ను ప్రశ్నించిన ఇడి అధికారులు

**ముంబయి,ఆగస్టు 6:** మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన శివసేననేత ఎంపి సంజయ్‌రౌత్ భార్య వర్షారౌత్‌ను కూడా ఇడి అధికారులు విచారించారు. శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంఅధికారులముందు ఆమె హాజరయ్యారు. పాత్రాచాల్‌ప్రాజెక్టుకు సంబంధించి ఇతర లావాదేవీల్లో మనీలాండరింగ్ జరిగిందన్న అభియోగాలపై సంజయ్ భార్య వర్షారౌత్‌నుసైతం అధికారులు విచారణచేసారు. ఈవారంలోనే వర్షారౌత్‌కు ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. బల్లార్డ్ ఎస్టేట్‌లోని ఇడి కార్యాలయానికి ఆమె 10.40 గంటలప్రాంతంలో వచ్చారు. ఆమె, ఆమెభర్తతో కలిసి ఈ విచారణలో పాల్గొంటారు. ప్రస్తుతం సంజయ్‌రౌత్ ఇడి కస్టడీలోనే ఉన్నారు. మరికొందరు నిందితులను కూడా వర్షారౌత్ సమక్షంలోనే ప్రశ్నించనున్నట్లు సమాచారం. ఇడి కార్యాలయం ముందు భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. 1034 కోట్ల మేర కుంభకోణం జరిగిందన్న అభియోగాలపై ముంబయిలోని గోరేగాంవ్‌ప్రాంతంలోని పాత్రాచాల్ ప్రాజెక్టు ఆధునీకరణ కుంభకోణంలో భారీ ఎత్తున అవినీతిజరిగిందని, నిధులు బదలాయించారని సంజయ్‌రౌత్ మరికొందరిపై కేసులునమోదయ్యాయి. ఈనెల ఒకటవ తేదీనే సంజయ్‌రౌత్‌ను ఇడి అధికారులు అరెస్టులుచేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. ఆగస్టు 8వ తేదీవరకూ ఆయన్ను ఇడి కస్టడీకి అనుమ తించారు. సంజయ్‌రౌత్ ఆయన కుటుంబానికి ఈప్రాజెక్టు పరంగా కోటిరూపాయలు ముడుపులు అందా యని ఇడి అభియోగాలు నమోదు చేసింది. వర్షారౌత్‌కు చెందిన 11.15 కోట్ల ఆస్తులను ఇడి జప్తుచేసింది. వర్షారౌత్‌తోపాటు మరో ఇద్దరు సంజయ్‌రౌత్ అనుయాయులకు సంబంధించి కూడా



జప్తుచేసింది. ప్రవీణ్ ఎం రౌత్ పేరిట ఈ ఆస్తులున్నాయి. ప్రవీణ్ గురు ఆశీష్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్‌లిమిటెడ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. పాల్ఘర్‌జిల్లాలోని సాఫేల్ పట్టణం, పగ్‌డాల్లో ఈప్రాజెక్టులు నడుస్తున్నాయి. దాదర్‌సబర్బ్‌లోని ఒక ఫ్లాట్, కిహిమ్‌బీచ్‌వద్ద మరో ఎనిమిది ప్లాట్లు వర్షారౌత్, స్వప్న పట్కార్‌లు సంయుక్తంగా కలిగి ఉన్నట్లు తేలింది. సంజయ్‌రౌత్ సన్నిహితుడు సుజిత్ పట్కార్ సతీమణి స్వప్న పట్కార్ అని ఇడి అధికారులు తేల్చారు. పాత్రాచాల్‌ప్రాజెక్టు ఆధునీకరణకు గురు ఆశీష్ కన్‌స్ట్రక్షన్‌ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థకు హక్కులు లభించాయి. 47ఎకరాలు మహారాష్ట్ర హౌసింగ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకీ సంబంధించిన ప్రాంతంలో 672 మంది లీజుదారులున్నట్లు కూడా ఇడి వెల్లడించింది. ఈ ప్రాజెక్టులోనే అనేక అవకతవకలు, అవినీతిచోటుచేసుకున్నదని, రౌత్ కుటుంబానికి ప్రమేయం ఉన్నదని ఇడి అభియోగాలునమోదుచేసింది.

## థాయిలాండ్ నైట్‌క్లబ్‌లో ప్రమాదం 13 మంది సజీవదహనం

**చోన్బురి(థాయిలాండ్), ఆగస్టు 6:** థాయిలాండ్‌లో గతరాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 13 మంది సజీవదహనం కాగా 40 మందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. తూర్పు థాయ్‌చోన్బురి ప్రావిన్స్‌లోని సత్తాహిప్ జిల్లాలో ఈఘటన జరిగింది. రాజధాని బ్యాంకాక్ సమీపంలోని మౌంటెన్‌బి అనే నైట్‌క్లబ్‌లో రాత్రివేళ ఈప్రమాదం జరిగిందని స్థానిక పోలీస్ అధికారి ఉట్టిపోంగ్ సోమ్జైతెలిపారు. ఇప్పటివరకూ గుర్తించిన మృతుల్లో విదేశీయులు ఎవరూ లేరన్నారు. మృతులంతా థాయిలాండ్ పౌరులేనని గాయపడినవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. థాయిలాండ్ ప్రధాని ప్రయూత్‌చాన్ ఓఛా తీవ్ర విచారం వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా సాయం చేస్తామని అన్నారు. వైద్యానికి పూర్తిబాధ్యత తీసుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా వినోద విహార కేంద్రాల్లో ప్రమాదాలను నివారించే భద్రతా చర్యలుచేపట్టాలని అగ్నిప్రమాద నివారణకు ఏర్పాట్లు విధిగా చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు.



## కాలుష్యనివారణ వైఫల్యానికి రూ.100 కోట్లు జరిమానా

### ఢిల్లీ జల్‌బోర్డుకు ఎన్‌జిటి 50 కోట్ల జరిమానా

### మురుగుశుద్ధి వైఫల్యాలపై ఎన్జీటీ సీరియస్

**న్యూఢిల్లీ,ఆగస్టు 7:** జాతీయ హరిత ట్రిబ్యునల్ న్యూ ఓఖ్లా పారిశ్రామిక అభివృద్ధి ప్రాధికారసంస్థపై వందకోట్ల జరిమానా విధించింది. మురుగుజలాలను శుద్ధిచేసి పంపించడంలో ఘోరంగా విఫలం అయిందని, ఫలితంగా యమునానదిలో కాలుష్యవాతావరణం మితిమీరిందని ఎన్‌జిటి అభిప్రాయపడింది. ఎన్‌జిటి బెంచ్ ఛైర్‌పర్సన్ జస్టిస్ ఆదర్శకుమార్‌గోయల్ ఢిల్లీ జల్‌బోర్డుకు కూడా 50 కోట్ల జరిమానా విధించారు. నోయిడాలోని 95 గ్రూప్ హౌసింగ్ సొసైటీల్లో 56 సొసైటీలకు సీవరేజి ట్రీట్‌మెంట్‌సౌకర్యం సక్రమంగా లేదు. పాక్షికంగా శుద్ధి సౌకర్యాలతో ఉంది. దీనివల్లశుద్ధిచేయని మురుగుజలాలు నేరుగా డ్రెయిన్‌లలోకి పోయి తద్వారాయమునా జలాల్లో కలుస్తున్నట్లు ఎన్‌జిటికి ఫిర్యాదులు అందాయి. ఇందుకు సంబంధించిన అధికార విభాగాలు పూర్తిగా కట్టడిచేయడంలో విఫలం అయ్యాయని, ట్రిబ్యునల్ అనేక పర్యాయాలు సూచనలు, హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వశాఖలు పట్టించుకోలేదని తేల్చింది. గడచిన నాలుగేళ్లుగా హెచ్చరికలు పట్టించుకోలేదు. ట్రిబ్యునల్ నియమించిన కమిటీ నివేదికలను కూడా ప్రభుత్వశాఖలు అనుసరించలేదని అందువల్లనే క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించింది. తాము శుద్ధిప్రక్రియకు సంబంధించి సిబ్బంది నియామకాలను ఇంకా పూర్తిచేయలేదని న్యూఓఖ్లా ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎన్‌జిటికి తెలిపింది. రెండునెలల్లోపు కేంద్ర కాలుష్యనివారణమండలి రాష్ట్రాల బోర్డులకు ఆదేశాలు జారీచేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో కార్యాచరణజరగాలనిసూచించింది. అలాగే ఇందుకు సంబంధించి చర్యలు తీసుకున్న నివేదికలు మూడునెలల్లోపు ఎన్‌జిటికి అందచేయాలని ఆదేశించింది.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. అయిదుగురు మృతి

**వాషింగ్టన్, ఆగస్టు 6:** కొంత మంది నిర్లక్ష్యపూరితంగా, బాధ్యత రహితంగా రద్దీగా ఉండే రోడ్డుపై అతి వేగంగా కారు నడిపి ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుంటారు. వారి ప్రాణాలే కాకుండా పక్కవారి ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తారు. అలాంటి ఘోర రోడ్డు ప్రమాదం యుఎస్‌లోని లాస్ ఏంజిల్స్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హిల్‌స ఏరియాలో ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న మెర్సిడేస్ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో గర్భిణి మహిళ, ఆమె యేడాది వయసున్న చిన్నారితో పాటు ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం సంభవించిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు లేవడంతో రెండు కార్లు అక్కడికక్కడే అగ్నికి ఆహుతైపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఈ ప్రమాదానికి గల కారణాల గురించి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. నికోల్ లింటన్ అనే 37యేళ్ల నర్సు మెర్సిడేస్ కారుని అతి వేగంగా డ్రైవ్ చేస్తూ రోడ్డుపై ఉన్న వాహనాలను ఢీ కొట్టిందని తెలిపారు. దీంతో ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు ఎగిశాయని, దీంతో సంఘటన స్థలంలోని రెండు వాహనాలు ఆహుతైపోయాయని చెప్పారు.

## చైనా నిఘా నౌక ప్రయాణాన్ని వాయిదా వేయమని కోరిన శ్రీలంక



**కొలంబో, ఆగస్టు6:** తన నిఘా నౌక యువాన్ వాంగ్ 5 హంబనటోట నౌకాశ్రయ సందర్శనను వాయిదా వేయాలని శ్రీలంక ప్రభుత్వం చైనాను కోరింది. ఇరు దేశాల మధ్య తదుపరి సంప్రదింపులు జరిగే వరకు ఈ ప్రక్రియను నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. వాస్తవానికి ఈ నౌక ఆగస్టు 11న శ్రీలంకలో చైనా లీజుకు తీసుకున్న హంబన్‌టోట ఓడరేవు రావాల్సి ఉంది. అయితే తాజాగా శ్రీలంక విదేశాంగ శాఖ ఈ నౌక ప్రవేశానికి అనుమతిని వాయిదా వేసింది. దౌత్య మార్గాల ద్వారా చైనా విదేశాంగ శాఖకు ఈ విషయాన్ని తెలియచేసింది. ఇదిలా ఉండగా ఈ నౌక రాకపై భారత ప్రభుత్వం గత వారం శ్రీలంక ప్రభుత్వానికి తన ఆందోళనను వ్యక్తపరిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శ్రీలంక ప్రభుత్వ ప్రతినిధి గుణవర్ధన ఇటీవల స్పందిస్తూ కేవలం ఇంధనం నింపుకొనేందుకే ఆ నౌక హంబన్‌టొటకు వస్తోంది తప్ప ఇతర ప్రయోజనాల కోసం కాదన్నారు. దేశాధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు దీని గురించి వివరించినట్లు చెప్పారు. ఈ పరిణామాల నడుమ తాజాగా నౌకా ప్రయాణాన్ని వాయిదా వేయాలని చైనాను కోరడం గమనార్హం. యువాన్ వాంగ్ 5 క్షిపణి, ఉపగ్రహాలను ట్రాకింగ్ చేయగలదు. 750 కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలపై గగనతల నిఘా పెట్టగలదు. దీంతో పాటు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆరు భారతీయ పోర్టులపై ఈ నౌక నిఘా నేత్రం ఉంచగలదు. ఈ నేపథ్యంలో భారత్ ఈ నౌక విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## ఐఎఎస్‌తోపాటు 11 మంది అధికారుల సస్పెన్షన్ ఢిల్లీ ఎక్సైజ్ లోపాలపై లెఫ్టినెంట్ గవర్నర్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఢిల్లీ అబ్కారీ విధానానికి సంబంధించి జరిగిన విచారణలో లెఫ్టినెంట్ గవర్నర్ ఒక ఐఎఎస్ అధికారితోపాటు 11 మంది ప్రభుత్వ అధికారులు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలుతీసుకున్నారు. వీరందరినీ సస్పెండ్‌చేసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా ప్రకటించారు. రద్దయిన మద్యం పాలసీని పునరుద్ధరణలో వీరంతా అవకతవకలకు పాల్పడ్డారని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. ఆగ్ముట్ బ్యాచ్ ఐఎఎస్ అధికారి అరవ గోపీకృష్ణ, అప్పటి డిప్యూటి ఎక్స్‌జ్ కమిషనర్ 2003 బ్యాచ్ డానిక్స్ అధికారి ఆనందక్ష్‌కుమార్ తివారిలు కూడా సస్పెండ్ అయ్యారు. మరో ముగ్గురు తాత్కాలికపద్ధతిలో ఉన్న డానిక్స్ అధికారులు నలుగురు ఇతర ఎక్సైజ్‌శాఖకు చెందిన అధికారులు కూడా లెఫ్టినెంట్ గవర్నర్ సస్పెండ్‌చేసినవారిలో ఉన్నారు. కొత్త మద్యం విధానం అమలులో తీవ్రస్థాయి లోపాలున్నాయని, వీటిలో ఈ అధికారులు ప్రమేయం ఉందని లెఫ్టినెంట్ గవర్నర్‌కు నివేదికలు అందాయి. టెండర్లను ఖరారుచేయడం, ఎంపికచేసుకున్న విక్రేతలకు మాత్రమే టెండర్ ప్రయోజనాలు అందేటట్లు



చేయడం వంటివాటిని విజిలెన్స్ డైరెక్టరేట్ వెలుగులోకి తెచ్చింది. ఢిల్లీప్రభుత్వం గతవారంలోనే ఎక్సైజ్‌పాలసీ 2021:22ను రివర్ట్‌చేయాలని నిర్ణయించింది. రాబడులు సాధించడంలో ఆశించినంత ప్రయోజనాలు లేవని ఈ పాలసీని నిలిపివేసింది. ప్రస్తుత లైసెన్సీలకు పొడిగింపు ఇచ్చి ఆగస్టు 31వ తేదీవరకూ వారికి పొడిగించింది.

# సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి!

## - ప్రభుత్వానికి సంచార జాతుల సంఘం డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 6 ప్రభాతవార్త: అత్యంత వెనుకబడిన కులాలైన సంచార జాతులు(32)కు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రవి(అడ్వకేట్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బాలాజికాలనీలోని అంబేద్కర్ భవన్ నందు సంచార జాతుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక రిజర్వేషన్ కోరుతూ అంబేద్కర్ భవన్ నుండి పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావే శంలో రాష్ట్ర అధ్యక్షుడు రవి మాట్లాడుతూ తమ 32 సంచార జాతుల ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వాపోయారు. రాజకీయ నాయకులు తమను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప తమకంటూ ఏ విధమైన న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగం, ఆర్థిక, రాజకీయ రంగాలలో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎన్‌టి, డిఎన్‌టి, ఎస్ఎన్‌టి కుల సర్టిఫికెట్లను మంజూరు చేసి, 3వ షెడ్యూలులో తమను చేర్చాలని డిమాండ్ చేశారు. తమకు రిజర్వేషన్ కల్పించాలని స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి జాతీయ స్థాయిలో గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు అన్ని రకాలుగా న్యాయం చేయాలని రవి కోరారు. ఈ సమావేశంలో సంచార జాతుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఒంటెద్దుల నాగేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు చెంచయ్య, దొమ్మర సంఘం నుండి పెంచలయ్య, బొమ్మలాట సంఘం నుండి మల్లికార్జున, యువరాజు, లక్కిన రామయ్య, కులాయప్ప, జంగమ సంఘం రమణ, తదితరులు పాల్గొన్నారు.




# పునరుత్పాదక వస్తువులకు తక్కువ జిఎస్టీ స్లాబులు

## ఎపి సంస్కరణలకు మద్దతు ఇవ్వాలి

### పార్లమెంట్‌లో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి



**రాజంపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** పునరుత్పాదక వస్తువులకు తక్కువ జిఎస్‌టి స్లాబులు ఉండాలని వైకాపా పార్లమెంట్ పక్ష నాయకుడు, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం సంస్కరణలు చేపడుతుందని ఇది దేశానికి కూడ ఆదర్శమని తమ సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పార్లమెంట్‌లో ఇంజన్ పొదుపు సవరణ చట్టంపై చర్చలో భాగంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ఎపిలో ఇంజన్ రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొంటున్నారని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్తు 19 శాతం వినియోగించాల్సి ఉండగా ఎపిలో 22 శాతం వినియోగిస్తుందని పేర్కొన్నారు. పంపు స్టోరేజికి 18 శాతం, సోలార్‌కు 12 శాతం జిఎస్‌టిని పెంచడం పరిశ్రమకు మంచిది కాదని వాఖ్యానించారు. పునరుత్పాదక వస్తువులకు తక్కువ జిఎస్‌టి స్లాబులు ఉండాలన్నది తమపార్టీ అభ్యర్థన అని పేర్కొన్నారు. జిఎస్‌టిని మునుపటి స్థాయికి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఇందన రంగంలో ఆదర్శవంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఎపిలో 5300 మెగావాట్లతో ప్రపంచంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జి స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ఒక ్క ప్రాజెక్టు ద్వారా 17 మిలియన్ టన్నుల కార్బండయాక్సైడ్ లేదా 3 మిలియన్ కార్లు వల్ల వచ్చే ఉద్గారాలకు సమానమైన ఉద్గారాలను నియంత్రించబోతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గుజరాత్ నుండి యూరఫ్‌కు గ్రీమ్‌స్టీల్ ఎగుమతి చేయనున్న ఆర్సేలర్ మిట్టల్ కంపెనికి విద్యుత్తు అందించనున్నామన్నారు. దీనివల్ల గుజరాత్‌కు లాభం చేకూరుతుందని తద్వారా దేశానికి లాభం చేకూరినట్లేనన్నారు. 33 దిగావాట్ల పంపు స్టోరేజిని ఏర్పాటు చేసేందుకు ఎపికి మద్ధతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం సోలార్ విద్యుత్తుకు అధిక డిమాండ్ ఉందన్నారు. ఒక దిగావాట్ థర్మర్ విద్యుత్తు ఉత్పత్తి కోసం సుమారు 5 మిలియన్ టన్నుల బొగ్గు వినియోగించాల్సి ఉందన్నారు. దిగుమతులకయ్యే ఖర్చులతో పోల్చితే మనదేశంలో సొంతంగా 33 దిగావాట్ల పంపు స్టోరేజి ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. ఇదే జరిగితే ఒక కొత్త అద్యయానికి నాంది పలుకుతున్నట్లు అవుతుందన్నారు. దీనిద్వారా దేశం మొత్తానికి ఎపి ఒక హబ్‌గా తయారు కావడం ఖాయమన్నారు. భవిష్యత్తు అంతా పర్యావరణ హితమైన విద్యుత్తు ఉత్పత్తిదేనని వివరించారు. దీనివల్ల పెట్టుబడులు పెరుగుతాయన్నారు. ఆత్మనిర్బర్ భారత్‌లో భాగంగా ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఎంపి మిథున్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చంద్రబాబుకు సిఎం కుర్చీ భ్రమ మాత్రమే!

## వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలు 2024లో తమకు అధికారం అప్పగిస్తారనే భ్రమల్లో బతుకుతున్నాడని వైఎసా ్సర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబునాయుడుకు, ఆయన పార్టీ తెలుగుదేశం నేతలకు ఎప్పుడు కన్నుమూసినా ముఖ్యమంత్రి కుర్ ్చ కనిపిస్తోందట అని చెప్పారు. టీడీపీ నేతలు ఈ మధ్య పలు జిల్లాల్లో పర్యటిస్తూ, తాము అధికారంలోకి వచ్చాకే మీ అంతు చూస్తాం' అంటూ ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తూ, నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. షెడ్యూలు ప్రకారం ఏడాది 9 నెలల తరువాత జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తమదే గెలుపని పెదబాబు, చినబాబు సహా తెలుగుదేశం మాజీ మంత్రులందరూ తెగ కలలు కంటున్నారని, వారి కలలు కల్లలే అవుతాయని చెపే ్ప 'శ్రేయోభిలాషులు' ఇప్పుడు ఎవరూ చంద్రబాబుకు అందుబాటులో లేరని వివరించారు. ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019లో ఏపీలో అధికారపక్షంగా మారినట్టే తెలుగుదేశం కూడా ఐదేళ్ళ' అజ్ఞాతవాసం' తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు గెలవదు? అని పచ్చ చొక్కాలవాళ్ళు అడుగుతున్నారని, వారి వాదనలో పస లేదన్నారు. ఎందుకంటే వైఎస్సార్‌సీపీ బలం ఎన్నడూ తెలుగుదేశం మాదిరిగా దిగజారలేదని ఎన్నికల ఫలితాల గణంకాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుందని నొక్కి చెప్పారు.

2019 ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం పాలైంది

2014 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, చంద్రబాబు ముఠా దుష్ప్రచారం ఫలితంగా వైఎస్సార్‌సీపీ కేవలం 1.68 శాతం ఓట్లు తేడాతో అధికారానికి దూరమైందని వైఎసా ్సర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. 175 సభ్యులున్న అసెంబ్లీలో 66 సీట్లు గెలుచుకుని బలమైన ప్రతిపక్షంగా అవతరించిందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఐదేళ్లకాలంలో ఈ పార్టీ నిత్యం జనం మధ్యనే ఉంటూ ప్రజల కోసం పోరాడిందన్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంతర పాదయాత్రతో జనం సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు రూపొందించుకున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వాటిని విజయవంతంగా అమలుచేస్తున్నారని అయన పేర్కొన్నారు. ఆంధ్రులకు నవరత్నాలు అందించి జనులకు సంక్షేమ రత్నగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనిపిస్తున్నారని చెప్పారు. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ పది శాతం ఓట్ల తేడాతో వైఎస్సార్‌సీపీ చేతిలో ఘోర పరాజయం పాలైందని గుర్తుచేశారు. కేవలం 23 అసెంబ్లీ సీట్లతో కుదేలైన విషయం గుర్తుంచుకోవాలన్నారు. దీంతో పాటు, చంద్రబాబు అధికారం కోల్పోయిన మరుక్షణం నుంచి ప్రజలకు దూరమవుతూ వస్తున్నారని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బాధ్యతగల నిర్మాణాత్మక ప్రతిపక్షంగా నిర్వహించాల్సి న పాత్రను అటు పెదబాబు, ఇటు చినబాబు పూర్తిగా విస్మరించారని తెలిపారు. జగన్ సర్కారుపైనా, ఆయన పార్టీపైనా బురద జల్లుడు కార్యక్రమంలో వారు సంపూర్ణంగా మునిగిపోయారని మండిపడ్డారు.

టీడీపీ తన పది శాతం ఓట్ల లోటును భర్తీ చేసుకోవాలంటే ప్రస్తుత ఏపీ ప్రభుత్వం తప్పులు చేయాలి లేదా తెలుగుదేశం పనితీరు అనూహ్యరీతిలో మెరుగుపడాలన్నారు.

కాని ఇప్పుడు ఈ రెండూ జరగడం లేదు కాబట్టి చంద్రబాబు అండ్ కంపెనీ వచ్చే సాధారణ ఎన్నికల్లో గెలిచి రాజ్యమేలుతామన్న భ్రమల నుంచి బయటపడితే అందరికీ మంచిదని హితవు పలికారు. ఇప్పటి వైఎస్సార్‌సీపీ పాలనను క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రతిపక్షానికి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని రాజకీయ పండితులు, ఎన్నికల విశ్లేషకులకు అర్థమవుతోందని విజయసాయిరెడ్డి వివరించారు.

# పుత్తూరులో క్వారీలు రద్దు చేసి.. విజయపురంలో ఎలా ఇస్తారు:సిపిఐ

**విజయపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** నగరి నియోజకవర్గంలోని పుత్తూరులో కొత్తగా వచ్చిన క్వారీలను రద్దు చేయాలని అడుగుతున్న మంత్రి ఆర్.కె.రోజా విజయపురం మండలంలోని పాతార్కాడు గ్రామంలో అక్రమ క్వారీలను కూడా రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, టిడిపి మండల అధ్యక్షుడు రమేష్‌రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో వీరు మాట్లాడుతూ గ్రామ సభలు జరపకుండా స్థానికుల ఇబ్బందులు పట్టించుకోకుండా పాతార్కాడు గ్రామంలో 62 ఎకరాల్లో వ్యవసాయయోగ్యమైన భూముల్లో క్వారీలకు అధికారులు అనుమతిలిచ్చారని తెలిపారు. దీనిపై ధర్నా, రిలే నిరాహార దీక్షలు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు పంపిణీ చేయాల్సి న చదునైన భూములను క్వారీలకు ఇచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్తగా 106-1 సర్వే నెంబరులో కొత్తగా మరొక క్వారీకి అనుమతిచ్చారని తెలిపారు. మంత్రి ఈ విషయమై దృష్టి పెట్టి అధికారులతో సమీక్షించి క్వారీలను రద్దు చేయాలని కోరారు. ధర్నాలో సర్పంచ్ బొబ్బిలి, టిడిపి మండల నాయకులు శివలింగం, గోవిందరాజులు, రవిరెడ్డి, మురళీనాయుడు, పురుషోత్తం, శరత్, గ్రామస్తులు బాలసుబ్రమణ్యం రాజు, రాజా, కవిత తదితరులు పాల్గొన్నారు.


వార్డులో యువతతో మాట్లాడుతున్న భానుప్రకాష్

## ఎపి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 15వ తేది వరకు హార్ ఘర్ తీరంగా

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో "హార్ ఘర్ తీరంగా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా కోటి జాతీయ జెండాలు ఎగరేసేలా ఏర్పాట్లును ప్రభుత్వం చేస్తోంది. ఈ నెల 11 నుంచి 15వ తేది వరకు రాష్ట్రంలో "హార్ ఘర్ తీరంగా" కార్యక్రమాన్ని నిర్వహించే దిశలో ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నెల 12న జరిగే "హార్ ఘర్ తీరంగా" కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఇప్పటిక కోటి జెండాలను వివిధ శాఖల ద్వారా కొనుగోలుకు ఆదేశాలు జారీ చేసింది. వీటిని గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించింది. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తి కావొస్తోన్న సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తోంది, అందులో భాగంగా దేశ వ్యాప్తంగా "హార్ ఘర్ తీరంగా" అంటూ ప్రతి ఇంటిపై జెండా ఎగరేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 117.93 | 30,000 | 0 |
| నారాయణపూర్ | 37.64 | 35.12 | 4,000 | 4,000 |
| ఉజ్జయిని | 117.24 | 107.95 | 7,057 | 547 |
| జూరాల | 9.66 | 8.38 | 66,000 | 46,653 |
| తుంగభద్ర | 105.86 | 102.13 | 74,456 | 58,373 |
| శ్రీశైలం | 215.81 | 213.88 | 1,96,358 | 1,98,937 |
| నాగార్జునసాగర్ | 312.05 | 253.81 | 1,45,898 | 6.565 |
| మూసి | 4.46 | 2.90 | 14,292 | 10,307 |
| పులిచింతల | 45.77 | 39.93 | 19,744 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.16 | 2,189 | 2.189 |
| సింగూరు | 29.91 | 28.62 | 12,747 | 13,770 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 29,600 | 29,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 77.06 | 78,350 | 88.782 |
| మధ్యమానేరు | 27.50 | 20.30 | 9,000 | 17,774 |
| దిగువ మానేరు | 24.07 | 21.19 | 24,625 | 24,625 |
| కడెం | 7.60 | 3.12 | 6,357 | 8,608 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 15.73 | 1,85,129 | 1,71,101 |

# ఢిల్లీలో చంద్రబాబు, ఘనస్వాగతం చెప్పిన టిడిపి ఎంపిలు

## - కేశినేని నాని నిరసన

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత శనివారం ఢిల్లీ చేరుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమావేశంలో హాజరయ్యేందుకు ఆహ్వానం లభించడంతో అందులో పాల్గొనేందుకు చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబుకు తెలుగుదేశం ఎంపీలు ఘనం స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిని నవ్వుతూ పలకరిస్తూ ఉత్సహంగా వ్యవహరించారు. చంద్రబాబు ఢిల్లీలో ఎంపీ జయదేవ్ గల్లా ఇంటికి చేరుకున్నారు. అక్కడ టీడీపీ ఏంపీలతో బేటీ అయ్యారు. వారితో పలు రాజకీయంశాలతో పాటుగా వ్యక్తిగత విషయాలను చంద్రబాబు చర్చించారు. ఇంత హుషారుగా వున్న చంద్రబాబుకు ఢిల్లీలో అడుగుపెట్టిన సందర్భంలో ఏంపీలు స్వాగతం కార్యక్రమంలో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించేందుకు నిరాకరించారు. చంద్రబాబు గౌరవ సూచకంగా పుష్పగుచ్ఛాన్ని ఇవ్వాలని నానిని జయదేవ్ గల్లా కోరారు. అందుకు నాని అంగీకరించలేదు. ఈ ఘటనతో చంద్రబాబు నిర్ఘంత పోయారు. నాని చంద్రబాబుతో కలిసి నడిచేందుకు సైతం ఇష్టపడలేదు. అయితే నాని ఎంపీల సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. ఇటీవల హైదారాబాద్‌లో నాని కుమార్తె వివాహ నిశ ్చతార్ద కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. అప్పుడు ఆయనతో ఎంతో కలుపుగోలగా వ్యవహరించిన నాని, నేడు నిరసన వ్యక్తం చేయడం అందరికి ఆశ్చర్యం కలిగిస్తోంది. విజయవాడ రాజకీయాల్లో దేవినేని ఉమా మాటలు విని చంద్రబాబు తనకు ప్రత్యామ్నయంగా స్వయనా తన తమ్ముడు చిన్ని ప్రోత్స హిస్తున్నారనే ఆగ్రహంతో నాని ఉన్నారంటున్నారు.



# కుప్పం టౌన్‌బ్యాంక్‌లో రూ 2.43కోట్లకు తేలని లెక్కలు

≫ విధుల్లో చేర్చుకున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం రీ ఆడిటింగ్‌లో 2.43కోట్లకు సంబంధించి లెక్కలు లేకపోగా ఇదివరకే ఆ ఇద్దరు ఉద్యోగులు గతంలో జరిగిన అవకవతకల్లో తప్పు జరిగినట్లు రాతపూర్వకంగా అంగీకరించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం పాలకవర్గం కొత్తగా తిరిగి తీసుకున్న ఉదో ్యగుల్లో ఒకర్ని మేనేజర్‌గా నియమించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీంతో బ్యాంకు ఉద్యోగులు కూడా వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది.

టౌన్‌బ్యాంక్‌లో ఏం జరుగుతోంది..? కుప్పం టౌన్‌బ్యాంకులో జరుగుతున్న వ్యవహారాలపై ఖాతాదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు లాభాల బాటలో ఉన్నపుడు అందించే డివిడెంట్లను ఖాతాదారులకు అందించకపోగా అన్ని వ్యవహారాలు గుట్టుగా సాగడం చర్చకు దారి తీస్తోంది. అసలు బ్యాంకు నిబంధనల మేరకు పాలకవర్గ సభ్యులకు ఎలాంటి రుణాలు ఇవ్వరాదు. అయితే గతంలో ఇద్దరు పాలకవర్గ సభ్యులు బంగారు రుణాలు తీసుకోవడం ఆవిషయం ఆడిట్‌లో తేలడంతో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బిఐ) టౌన్‌బ్యాంకుకు జరిమానా విధించినట్లు తెలిసింది. ఇప్పటికే బ్యాంకులో ఉన్న ఉద్యోగుల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతోంది. విధులనుంచి తొలగించిన వారిని మరలా పాలకవర్గం ఎందుకు విధుల్లో చేర్చుకున్నారని బ్యాంకు ఉద్యోగులతోపాటు ఖాతాదారులు పేర్కొంటున్నారు. మరో పక్క బ్యాంకు వ్యవహారాలపై కుప్పంలోని అఃలపక్ష నేతలు పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నారు. బ్యాంకులో జరిగిన విషయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏది ఏమైనా కుప్పంలో ఘనచరిత్ర గల టౌన్‌బ్యాంకు వ్యవహారం మరోమారు చర్చనీయాంశంగా మారిపోయింది. మరి అధికార పార్టీ నేతలు బ్యాంకు విషయంగా ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

# దోస్త్ మొదటి విడతలో 1.12 లక్షల సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 మొదటి విడతలో 1,12,683 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేపట్టారు. సీట్లు పొందిన విద్యార్థులు నేటి(ఆదివారం) నుంచి 17 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రాష్ట్రంలోని 51 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 90 శాతం మంది ఇంగ్లీష్ మీడియంలో చేరగా.. తెలుగు మీడియంలో కేవలం 8 శాతం మంది మాత్రమే చేరారు. దోస్త్-2022లో రెండో విడతలో రూ. 400తో నేటి(ఆదివారం) నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియన తిరిగి ప్రారంభించనున్నారు. దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపును శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, దోస్త్ అధికారులు గజేంద్రబాబు, టీడీ దినేష్, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లింబాద్రి, నవీన్ మిట్టల్ మాట్లాడారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 1,44,300 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 1,18,898 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 1,12,683 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 6,215 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 51 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీట్లు కూడా కేటాయించలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 86,791 మంది(77శాతం)కి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 25,531 మందికి మొదటి విడతలోనే సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 39 శాతం మందికి కేటాయించారు. తరువాత స్థానంలో ఫిజిక్స్ 23 శాతం ఉంది. రాష్ట్రంలో 978 కాలేజీలోలన 4,20,318 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాదిలో కోర్సు ల కాంబినేషన్స్ 510 ఉన్నాయి. ఈ ఏడాది మొదటిసారిగా ఇడబ్ల్యూఎస్ కోటాను అమలు చేశారు. ఈ కోటాలో 338 మందికి సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 17 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది.



# నవీముంబైలో 21న శ్రీవారి ఆలయ భూమిపూజ

## మహారాష్ట్ర సిఎంను ఆహ్వానించిన టిటిడి

**తిరుమల,ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశవాణిజ్యరాజధాని ముంబైనగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ఈనెల 21న భూమిపూజ చేపట్టనుంది. నవీముంబైలో సుమారు 500కోట్ల రూపా యలు విలువైన 10 ఎకరాల భూమిని విరాళంగా మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. రేమండ్స్ కంపెనీ అధినేత గౌతం సింఘానియా ఈ భూమిలో స్వామివారి ఆలయనిర్మాణానికి ముందుకు వచ్చారు.

ఆగస్టు 21న నవీముంబైలో జరిగే ఆలయ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ శనివారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి అర్చకులతో కలసి మహారాష్ట్రకు చేరుకు న్నారు. అక్కడ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్ లను కలసి ఆహ్వానించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి ఆహ్వానంతో సంతోషంగా మహారాష్ట్ర ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి ఇద్దరూ హాజరవుతామని తెలిపారు. ప్రస్తుతం ముంబై నగరంలో శ్రీవారి ఆలయం కేవలం వెయ్యిచదరపు అడుగుల విస్తీర్ణంలో ఇరుకైన ప్రాంతంలో రెండు దశాబ్దాలుగా ఉంది. ఆటువంటి ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం విశాలమైన ప్రాంగణంలో నిర్మించేందుకు ఆ ప్రభుత్వం సహకరించడం చారిత్రా త్మకంగా టిటిడి భావించింది.

# ఇదేనా ఉచిత విద్యుత్?

## దళితుల రెండు ఇళ్లకు రూ.1.75 లక్షల బిల్లు!




**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటి వరకూ దళితులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుండగా, ఈ సారి అందుకు భిన్నంగా లక్షలాది రూపాయల మేర కరెంటు బిల్లులు చెల్లించాలంటూ విద్యుత్ శాఖ అధికారులు చెబుతుండడం వివాదా స్పదమవుతోంది. ఉచిత విద్యుత్ అంటూ ఇన్ని రోజులుగా దళితుల ఇళ్లకు కరెంట్ బిల్లు ఇవ్వ లేదు. అయితే ఈ సారి ఆ ఇళ్లకు కరెంట్ బిల్లులు వచ్చాయి. ఈ మొత్తాన్ని చూసిన వారు తమ ఇళ్లను అమ్మినా కరెంటు బిల్లులు కట్టే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన చెందుతున్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రం లోని రెండు ఇళ్లకు ఏకంగా 1,75,706 రూపాయల చొప్పున కరెంట్ బిల్లులు రావడంతో వినియోగ దారులు లారెత్తుతున్నారు. మండల కేంద్రానికి చెందిన పుల్లయ్య ఇంటికి గత నెల 16వ తేదీ నుండి ఈ నెల 5వ తేదీ వరకూ 8672 యూనిట్లు కరెంటన వాడుకున్నారని, ఇందుకుగాను 87,338 రూపాయలు చెల్లించాలని విద్యుత్ శాఖ సిబ్బంది బిల్లులు చేతులో పెట్టారు. అలాగే నిరంజన్ ఇంటికి 20 రోజులకు 8793 యూనిట్లు వాడుకున్నారని, ఇందుకుగాను 88,368 రూపాయలు చెల్లించాలని కరెంట్ బిల్లు ఇచ్చారు. నిరంజన్ ఇంటికి రెండు బల్బులు, ఒక ఫ్యాన్ ఉండగా వేల రూపాయల మేర కరెంట్ బిల్లులు ఎలా వేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకూ దళితులైన తమకు ఉచిత విద్యుత్ ఇచ్చారని, దీంతో అధికారులు రీడింగ్ తీయలేదని బాధితులు చెబుతున్నారు. ఇప్పుడు వేసిన బిల్లులు తమ ఇళ్లు అమ్మినా కరెంట్ బిల్లులకు సరిపోదని, దీనిపై విద్యుత్ అధికారులు పొంతన లేకుండా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మరో రూ.1,000 కోట్ల అప్పునకు 8న బాండ్ల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో 1,000 కోట్ల రూపాయల మేర అప్పు చేసేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించి బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా ఈ అప్పును సేకరించాలని ఆర్థిక శాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన బాండ్లను ఈ వేలం పాట వేయడం ద్వారా రుణాన్ని సేకరించనున్నారు. ఇప్పటికే ఈ నెల 2వ తేదీన 2,500 కోట్ల రూపాయల మేర అప్పును చేసింది.

# లాండ్రీల ఉచిత విద్యుత్‌కు రూ.25 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణలోని లాండ్రీలకు అందిస్తున్న ఉచిత విద్యుత్ నిమిత్తం 25 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ వెనుకబడిన తరగతుల శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బి వెంకటేశం దీనికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా 250 యూనిట్ల వరకూ లాండ్రీలకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోంది. మరోపక్క వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్‌కు కూడా 6.25 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మరో ఉత్తర్వులను జారీ చేశారు.

# తడిసిన ధాన్యంపై 8న తుదినిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గత నెలలో కురిసిన భారీ వర్షాలతో రైస్ మిల్లుల్లో తడిసిన ధాన్యం విషయమై ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలనే దానిపై మంత్రుల కమిటీ సోమవారం భేటీ కానుంది. కాగా ధాన్యం నిల్వలను వెంటనే మిల్లింగ్ జరిగేలా చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న 92 లక్షల టన్నుల ధాన్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత వానా కాలం సీజనుకు సంబంధించిన ధాన్యం వచ్చేలోపుగా మిల్లుల్లో ఉన్న నిల్వలను ఖాళీ చేయించే దిశగా అధికారులు సిద్ధమవుతున్నారు.

# మరోసారి తప్పు జరగకుండా చూసుకుంటా

## క్రమశిక్షణ సంఘం నోటీసులకు

## క్షమాపణ చెప్పిన అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌కు క్రమ శిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. చండూరు కాంగ్రెస్ సభలో ఎంపిక కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి అధ్యక్షతన సమావేశం న్విహించారు. దయాకర్‌పై చర్యలు తీసుకోవాలని పలు ఫిర్యాదు అందించిన నేపథ్యంలో క్రమి శిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీలను ఇచ్చింది. దీనిపై స్పందించిన అద్దంకి దయాకర్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి కలిసి లేఖ అందించారు. చండూరు సభలో ఎంపిక కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పారు. తాను స్వయంగా వెంకటరెడ్డిని కలిసి కూడా క్షమాపణలు చెబుతానని, ఏఐసిసికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి లేఖలు రాసి వివరణ ఇస్తానని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సభలో ప్రజల నుంచి రావడంతో తప్పు దొర్లిందన్నారు. కొంతమంది అసంతృప్తిగా ఉండడంతోనే నా వ్యాఖ్యలపై మరోసారి పునరాలోచించానన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మనోభావాలు దెబ్బతిన్నందున ఆయనకు వ్యతక్తిగతంగా క్షమాపణలు చెప్తున్నానన్నారు. నా వ్యాఖ్యలపై ఇబ్బంది పడుతున్న కోమటిరెడ్డి అభిమానులకు క్షమాపణలు చెప్పారు. తాను ఎప్పుడు పార్టీకి నష్టం చేయాలని ఎప్పుడు భావించన్నారు. షోకాజ్ నోటీసులు రాకముందే వివరణ ఇవ్వాలనుకున్నా, ఆ లోపే షోకాజ్ నోటీసులు ఇచ్చారన్నారు. మరోసారి తప్పు జరగకుండా చూసుకుంటానన్నారు.

# కెసిఆర్‌కు డబ్బులు, కమీషన్ల యావ తప్ప ప్రజాప్రయోజనాలు పట్టవని రుజువైంది

## బిజెపి శాసనసభాపక్ష నేత రాజాసింగ్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు డబ్బులు, కమిషన్ల యావ తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవనే విషయం మరోసారి రుజువైందని బిజెపి శాషనసభ పక్ష నేత రాజాసింగ్ అన్నారు. శనివారం రాజాసింగ్ ఒక ప్రకటన విడుదల చేసి, సిఎంపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సోయి తప్పి మాట్లాడినట్లు కనిపిస్తుందన్నారు. నీతి అయోగ్ సమావేశానికి సిఎం వెళ్లకపోవడం వల్ల తెలంగాణ ప్రజలకు నష్టమే తప్ప లాభం జరగదనే సోయి కెసిఆర్‌కు లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. నీతి అయోగ్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నియో అయోగ్ రాజ్యాంగ బద్ద సంస్థ అని, ఆ సంస్థ నిర్వహించే సమావేశాన్ని బహిష్కరించడమంటే రాజ్యాంగాన్ని, ప్రజలను అవమానించడమే అన్నారు. నీతి అయోగ్ సమావేశంలో మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వడం లేదని సిఎం కెసిఆర్ ఆరోపిడం హాస్యాస్పందంగా ఉందన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొనే సమావేశంలో సిఎం కెసిఆర్‌కు ఒకరని, మిగిలిన వారికి ఎంతసమయం ఇస్తారో, కెసిఆర్‌కు అంతే సమయం ఇస్తారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు కెసిఆర్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్-కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు గమనిస్తున్నాని, రెండు పార్టీకు కర్రకాల్చి వాతపెడతారన్నారు.

# రేవంత్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సారథి

## ఆయన వ్యక్తి కాదు.. పార్టీ చీఫ్: మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సారథి అని, పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అందరి అభిప్రాయాలు తీసుకోనే అత్యంత ప్రజాస్వామ్యయుతంగా చీఫ్‌గా నియమించారని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. ఆయన వ్యక్తి కాదని, కాంగ్రెస్ పార్టీ చీఫ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మునుగోడు సభకు వెళ్లేటప్పుడు ఘన స్వాగతం పలికారన్నారు. శుక్రవారం చుండూర్ మీటింగ్‌కు 10వేల మంది వస్తారని అంచనా వేస్తే 30వేల మంది వచ్చారన్నారు. ఇంత ప్రజాబలం, క్యాకర్తల బలం ఉన్న రేవంత్‌ను టార్గెట్ చేస్తూ కొందరు మాట్లాడుతున్నారన్నారు. పడిఎల్‌లో పనిచేశాడని జనం ఈటలను నమ్మారు. హుజురాబాద్‌లో కెసిఆర్‌ను ఓడించాలని ఈటలను గెలిపించారని, మునుగోడు హుజురాబాద్ కాదన్నారు. కాంగ్రెస్‌లో ఉండి బిజెపికి రాజగోపాల్ పనిచేస్తున్నాడని అందరికి తెలుసునన్నారు. వరంగల్ సమావేశానికి కూడా లేదన్నారు. కర్ణుడి రథసారధి సెల్యుడి తరహాలో రాజగోపాల్ పనిచేశాడన్నారు. రాజకీయాలు దిగజారాయని రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతున్నారని, అందుకే మీరు కారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి, ఎమ్మెల్యే అయి ఉండి కూడా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నాడన్నారు. దాసోజుశ్రవన్‌కు వల వేసి బిజెపిలోకి తీసుకున్నారన్నారు. రేవంత్‌ను దెబ్బతీస్తే కాంగ్రెస్ వీక్ అవుతుందని విమర్శలు చేస్తున్నారన్నారు. దాసోజుశ్రవణ్ చేసిన కామెంట్స్ ను ఖండిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలకు ప్రాధన్యత ఉందన్నారు. దాసోజుకు ఓపిక లేక బయటకు పోయారన్నారు. జాతీయ స్థాయిలో చాలా పెద్ద నాయకుడు అవుతావుడు అనుకున్నామన్నారు. బిసిలకు అన్యాయం జరిగిందని అంటున్నారు. సామాజిక న్యాయం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. పిసిసి అధ్యక్షులు రెడ్డి ఉంటే వర్కింగ్ ప్రసిడెంట్లు ఎస్సీ, ఇద్దరు బిసిలు, ఒక మైనార్టీలకు ఇచ్చారన్నారు. ప్రచార కమిటీ చైర్మన్‌గా బిసికి ఇచ్చారన్నారు. చాలా ముఖ్యమైన పోస్టులు ఇతర కులాలకు ఇచ్చి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పార్టీ మారితే మారతున్నారు. కానీ కాంగ్రెస్‌పై విమర్శలు చేయవద్దన్నారు.

## విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

# విధుల బహిష్కరణకు పిలుపు

- టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు పవర్ ఎంప్లాయిస్ జెఏసి ధర్నా
- రేపు విధులకు గైర్హాజరు కానున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశపెట్టినందుకు యత్నిస్తున్నదని, కేంద్రం వైఖరికి నిరసనగా సోమవారం దేశవ్యాప్తంగా అన్ని విద్యుత్ సంస్థల ఉద్యోగులు మూకుమ్మడిగా విధులు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిఎస్‌పిఇ జెఏసి) ప్రకటించింది. ఈ మేరకు శనివారం మింట్ కాంపౌండ్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్‌పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయం ముందు ఉద్యోగులు ధర్నా నిర్వహించి విద్యుత్ సవరణ బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త విద్యుత్ చట్టాలకు నిరసనగా ఈ నెల 8న జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ సంస్థల్లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులంతా విధులకు గైర్హాజరు కానున్నట్లు ప్రకటించారు. నిరసనలో భాగంగా కార్పొరేట్ ఆఫీసు సహా అన్ని ప్రధాన కార్యాలయాల గేట్లకు తాళాలు వేసి నిరసన ప్రదర్శన నిర్వహించన్నుట్లు పేర్కొ న్నారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే సాంకేతిక సమస్యలు సహా కొత్త కనెక్షన్లు జారీ, బిల్లుల నమోదు, వసూళ్లు వంటి కార్యక్రమాలన్నీ నిలిపివేసి కేంద్రానికి తమనిరసనను తెలుపనున్నట్లు ప్రకటించారు. సబ్‌స్టేషన్లలో పనిచేసే ఆపరేటర్లు మినహా ఇతర ఉద్యోగులెవరూ విధులకు హాజరు కావద్దని పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకురాబోతున్న ఈబిల్లు వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ,ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ పరమవుతాయని ఆందోళణ వ్యక్తం చేశారు. ఈచర్యల వల్ల ఇటు సంస్థలే కాకుండా అటు వినియోగ దారులు తీవ్రంగా నష్టపోనున్నారని తెలిపారు. ప్రజలంతా ఉద్యోగు లతో కలిసివచ్చి బిల్లు రద్దుకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈధర్నాలో జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, సదానందం, ముత్యం వెంకన్నగౌడ్, గాంభో నాగరాజు, కరు ణాకర్‌రెడ్డి, భానుప్రకాశ్, సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, గోపాలకృష్ణ, శ్రీనివాస్, సాయిలు, వెంకటేశ్వర్లు, తులసీ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.




మింట్‌కాంపౌండ్‌లో ధర్నా చేస్తున్న జెఏసి నేతలు రత్నాకర్‌రావు, సాయిబాబు, సదానందం, వెంకన్నగౌడ్ తదితరులు

# తగ్గనున్న వంట నూనెల ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** వంట నూనెల ధరలు మరోసారి తగ్గుముఖం పట్టనున్నాయి. లీటరుపై 10 రూపాయల నుండి 15 రూపాయల వరకూ తగ్గుతాయని ఆయిల్ ఫెడ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తగ్గిన ధరలు మరో రెండు వారాల్లో అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే వంట నూనెల ధరలు మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరడంతో సామాన్యులు బెంబే లెత్తుతున్నారు. కరోనా, ఉక్రెయిన్ రష్యా యుద్ద వంటి కారణాలతో వంట నూనెల దిగుమతి తగ్గి వాటి ధరలు భారీగా పెరిగాయని అధికవర్గాలు వెల్లడించాయి. అయితే అంతర్జాతీయ పరిస్థితులు మెరుగుపడుతుండడంతో వంట నూనెల ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. తాజాగా వంట నూనెల ధరలు మరింత తగ్గే అవకాశం ఉన్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి. కాగా ప్రపంచంలోనే అతి పెద్ద పామాయిల్ దిగుమతిదారునిగా ఉన్న భారత్ దేశీయ అవసరాలకు మలేషియా, ఇండోనేషియాపై ఆధారపడుతోంది. ఏటా 13.5 మిలియన్ టన్నుల వంట నూనెను దిగుమతి చేసుకుంటోంది. ఏటా ఇండోనేషియా నుండి 4 మిలియన్ టన్నుల మేర పామాయిల్‌ను భారత్ దిగుమతి చేసుకుంటుంది. ఏప్రిల్ నెలలో పామాయిల్ ఎగుమతులపై ఇండోనేషియా నిషేధం విధించడంతో భారత్‌లోనూ ధరలు పెరిగాయి. అయితే మే నెల 23వ తేదీ నుండి ఇండోనేషియా మళ్లీ ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేసింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో వంట నూనెలు ఇబ్బడిముబ్బడిగా వస్తుండడంతో వాటి ధరలు తగ్గేందుకు అవకాశం ఏర్పడింది.

# చుండూరు దళితుల పోరాటం దేశ దళిత ఉద్యమానికే తలమానికం

- డిబిపి జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 6, ప్రభాతవార్త:** చుండూరు దళితుల ఉద్యమం దేశ దళిత ఉద్యమానికే మార్గదర్శకమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటి అధ్వర్యంలో శనివారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో చుండూరు దళిత మృతవీరుల 31వ సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. ఆత్మగౌరవంతో జీవిస్తున్న దళిత వాడమీద భూస్వామ్య హంతక రెడ్ల ముఠా మారణాయుధాలతో 1991 ఆగస్టు 6న దాడి చేసిందని ఆరోపించారు. ఈ దాడిలో 13 మంది మాలలు హత్యగావించబడ్డారని, వందలాది మంది క్షతగాత్రులైనారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలోనే సంచలనంగా మారిందన్నారు. బాధితుల పక్షాన పార్లమెంట్‌లో 111 మంది దళిత ఎంపిలు రాష్ట్రపతి భవనాన్ని సైతం కదిలించిందని పార్లమెంట్ కూడా స్తంభించిందన్నారు. ఈ మారణకాండ ఘటనపై చుండూరులోనే ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తూ ఆనాటి ప్రధాని పి.వి.నర్సింహారావు ఆదేశాలు జారీ చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కేసును చివరికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి, ఆర్ఎస్ఎస్ ఏజెంట్ కోట్టి వేయడం జరిగిందని, దీనిపైన సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం జరిగిందని, ఈ కేసును సుప్రీంకోర్టు బెంచ్‌మీదకు రానీయకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ధ్వజమెత్తారు. చుండూరు కేసులో పోలీసు, ప్రభుత్వ యంత్రాంగం, న్యాయ వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ సైతం బాధిత కుటుంబాలకు తీరని ద్రోహం చేశాయన్నారు. దళితులకు రాజకీయ అధికారం లేకపోవడం వల్లనే దోపిడీ మనువాద పాలకవర్గాలు దళితుల మానవ హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాధికార సాధన ద్వారానే దళితులకు ఆత్మరక్షణ, ఆత్మగౌరవం, విముక్తి ఉంటుందని చెపా ్పరు. దళితుల ప్రతిఘటనా పోరాటం ద్వారానే దళిత మృతవీరులకు నిజమైన నివాళి అర్పించన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.వసంతరావు, జాతీయ మహిళా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

# నేడు జాతీయ చేనేత దినోత్సవం

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బెంగాల్ విభజనకు నిరసనగా ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభించిన సందర్భంగా దాని జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం 2015 సంవత్సరంలో అదే తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించింది. చేనేత ఉత్పత్తుల ప్రాధాన్యతను గుర్తించి, ఆదరించడం, ప్రోత్సహించడం, నేతన్నకు గౌరవ ప్రదమైన వేతనాన్ని పొందేలా చూడడం దీని ముఖ్య ఉద్దేశం. దీన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతీ సంవత్సరం చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొంటుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని జరుపు చున్నది. ఈ ఏడాది హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా, నెక్లెస్‌రోడ్ నందు పురపాలక, పట్టణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నారు. దీన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు జాతీయస్థాయి చేనేత ప్రదర్శనను ప్రారంభిస్తున్నారు. తెలంగాణతోపాటు, ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత వీవర్‌లకు కూడా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల కాటన్, సిల్క్, సికో జరీ చీరలు, నారాయణపేట్ కాటన్ డిజైన్ నమూనాలు, పట్టు చీరలు, వరంగల్ దర్రీలు, కరీంనగర్ బెడ్ షీట్లు, ఫర్నిషింగ్‌లు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన, అమ్మకాలకు ఉంచు తున్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరు మీద ఏటా ఇస్తున్నట్లుగా 28 మంది ఉత్తమ చేనేత కళాకారులకు అవార్డులను మంత్రి ప్రదానం చేయనున్నారు. ప్రతిభాపత్రం, జ్ఞాపిక, శాలువాతోపాటు, ఇప్పటి వరకూ ఇస్తున్న 10 వేల రూపాయలను 25 వేల రూపాయలకు పెంచి నగదు పురస్కారం ఇవ్వడం జరుగుతుంది. అలాగే తెలంగాణ సాంప్రదాయ, సమకాలీన చేనేత కళాకృతులను ప్రదర్శించడానికి గత ఏళ్ల నుండి ఏర్పాటు చేస్తున్నట్లుగా ఈ అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఫ్యాషన్‌షో కూడా నిర్వహిస్తున్నారు. కాగా చేనేత అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలను అమలు చేస్తోంది. కొత్త సంఘాలకు ప్రభుత్వ వాటా మూలధనాన్ని అందించడం, మగ్గాల ఆధునీకరణ, సంఘాలకు రుణ పరిమితి, పావలా వడ్డీ పథకం, మార్కెటింగ్ ప్రోత్సాహకాలు, శిక్షణ, మౌలిక సదుపాయాలతోపాటు, కొన్ని ప్రత్యేక పథకాలను చేపట్టి, బిసి సంక్షేమ బడ్జెట్ కింద ప్రత్యేక కేటాయింపులు జరుపుతోంది. ప్రధానంగా చేనేత మిత్ర, తెలంగాణ చేనేత వీవర్స్ పొదుపు నిధి, భద్రతా పథకం, చేనేత రంగంలో పరిశోధన, అభివృద్ధి, బ్రాండ్ ప్రమోషన్, మార్కెటింగ్, పావలా వడ్డీ పథకం, 20 శాతం యార్న్ సబ్సిడీ పథకం, మార్కెటింగ్ ప్రోత్సాహకాలు, శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పన పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తోంది.



# పేదలు విద్యకు దూరం కాకూడనే గురుకులాలు

## సాంఘిక సంక్షేమ మంత్రి ఈశ్వర్

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** పేదరికం కారణంగా విద్యకు దూరం కాకూడదనే తెలంగాణలో పెద్దఎత్తున గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన మైనార్టీ విద్యార్థులకు హైదరాబాద్‌లో శనివారం ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్నివర్గాల వారికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను ఉచితంగా అందించేందుకే ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 985 గురుకుల పాఠశాలల్లో దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారాన్ని కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గురుకులాలు దేశ విదేశాలను ఆకర్షిస్తోందన్నారు. అత్యుత్తమ ఫలితాలతో కూడిన విద్యతోపాటు, క్రీడలు, ఇతర రంగాల్లో కూడా గురుకులాల విద్యార్థులు గొప్పగా రాణిస్తున్నారని పేర్కొన్నారు.

# దాసోజు నమ్మకద్రోహి, అవకాశవాది

## మాజీ ఎమ్మెల్యే ఈరవర్తి అనిల్ ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో జాతీయ స్థాయిలో ఏఐసిసి స్పోక్స్ పర్సన్‌గా గుర్తింపు ఇచ్చి జైపాల్‌రెడ్డి తరహాలో కాంగ్రెస్ పార్టీ దాసోజుశ్రవణ్‌ను చూసిందని మాజీ ఎమ్మెల్యే ఈరవర్తి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో దాసోజుశ్రవణ్ మీద ధ్వజమెత్తారు. బలహీన వర్గానికి చెందిన దాసోజుకు ఎక్కడ తక్కువ చేసిందని ప్రశ్నించారు. రేవంత్ వచ్చాక నీ పదవి తక్కువ చేసిందా అంటూ ప్రశ్నించారు. దాసోజుశ్రవణ్ ప్రస్థానం ఎక్కడ మొదలైంది, ప్రజారాజ్యంలో చిరంజీవి అత్యధికంగా ప్రాధాన్యత ఇచ్చాడని, తెలంగాణలో బిసి నాయకుడికి ఎక్స్‌పోజర్ చేశాడరాన్నరు. కానీ సామాజిక న్యాయం లేదని రాళ్లతో దాడి చేయించావన్నారు. అక్కడి నుంచి టిఆర్ఎస్‌లో చేరినావ్, మౌత్ పీస్‌గా మారినవ్ అన్నారు. కెసిఆర్ సైతం బాగా సపోర్టు చేశాడని, భువనగిరి టికెట్ ఇవ్వకపోవడంతో కెసిఆర్‌ను తన్ని బయటకు బయటకు వచ్చావన్నారు. నమ్మకద్రోహి, అవకాశ వాదివి అన్నారు. అప్పుడు చిరంజీవిని, కెసిఆర్‌ను, ఇప్పుడు కాంగ్రెస్‌ను తన్ని బయటకు పోయావన్నారు. నీకంటే సీనియర్ లీడర్‌ను నేను, మాజీ ఎమ్మెల్యేగా, విప్‌గా పనిచేశానన్నారు. పిఆర్‌పి కాంగ్రెస్‌లో విలీనం చేసినప్పటి నుంచి ఎలాంటి పదవులు రాలేదన్నారు. బిజెపిలో ఎందుకు పోతున్నావ్? నిత్యావసర వస్తువులు ధరలు పెంచినందుకా? పెట్రోల్ డీజిల్ ధరలు పెంచినందుకు పోతున్నావా అంటూ ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీటి అందగా ఉండాల్సిపోయి పారిపోయావన్నారు. సీనియర్ నేత రోహిన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి లీడర్లపై గాంధీభవన్‌లో ప్రెస్ మీట్లు పెట్టిన దాసోజు బిజెపిలకే పోతున్నావన్నారు. నియోజకవర్గంలో నిన్ను ఎవరూ గుర్తు పట్టరన్నారు. బిసి నాయకుడికి టికెట్ ఇస్తే డబ్బులు తీసుకోలేదా? అన్నారు. నోరు తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.

# రైతుల బకాయిలతో బ్యానర్లు

## పరువు తీస్తున్న బ్యాంకులు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** లోన్ యాప్ ఏజెంట్లు చేస్తున్న అరాచకాలు చాలవన్నట్లు సహకార బ్యాంకుల సైతం రైతులను వేధింపులకు గురిస్తున్నాయి. మెదక్ జిల్లాలో సహకార బ్యాంక్ అధికారులు పంటల బకాయిల వసూళ్ల కోసం రైతుల పేర్లను సోషల్ మీడియా, బ్యానర్లు, ఫ్లెక్సీలను కట్టి వారి పరువు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు అకాలవర్షాల కారణంగా పంటలు నష్టపోయి దెబ్బతింటుంటే, బకాయిలు మాఫీ కాకపోవడంతో బ్యాంకు అధికారుల వత్తిళ్లు పెరిగిపోతున్నాయి. బ్యాంక్‌ల నుండి తీసుకున్న వ్యవసాయ రుణాలను చెల్లించాలని రైతుల పరువు బజారుకీడ్చుతున్నారు. మెదక్ జిల్లాలోని ఒక కో అపరేటివ్ బ్యాంక్ అధికారులు రుణాలు కట్టని రైతుల వివరాలను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడం వివాదాస్పదమవుతోంది. బ్యాంక్ నుండి రుణం తీసుకున్న రైతులను తిరిగి చెల్లించాలంటూ బ్యాంక్ మేనేజర్ వారిపై వత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాఫీ అవుతుందని ఎదురు చూసిన రైతులు బ్యాంకు అధికారుల ఒత్తిడి తట్టుకోలేక కొందరు అధిక వడ్డీలకు అప్పులు చేసి కొంత మేర రుణాలు చెల్లించారు. అయినా కూడా మొత్తం చెల్లించ లేదని పెద్ద పెద్ద బ్యానర్లు, పోస్టర్లు తయారు చేసి గ్రామ పంచాయితీ కార్యాయాలు, సెంటర్లు, దుకాణాలతోపాటుగా, బాధిత రైతుల ఇళ్లకు కట్టారు. అంతేకాకుండా వాట్సాప్ గ్రూప్‌ల్లో రైతుల పేర్ల జాబితాను ఉంచుతున్నారు. మరోపక్క పొలం వేలం వేస్తామంటూ బ్యాన్లు ఊర్లో కట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఒక రైతు గ్రామంలో కనిపించకుండా పోయినట్లు స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా భూములు వేలం వేస్తున్నట్లు బ్యాంకు అధికారులు ప్రకటించడంతో వాటిని ఆపాలని రైతులు వేడుకుంటున్నారు. అయితే రైతుల నుండి వడ్డీ చెల్లిస్తామని బాండ్లు రాయించుకుంటున్నారు. మరి కొందరు రైతుల నుండి చెక్కులు తీసుకుంటున్నారు. భూముల వేలంను మరికొన్ని రోజుల పాటు ఆపుతామని బ్యాంకు అధికారులు చెప్పి వెళ్లినట్లు పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.



# 'బుల్లెట్ ట్రైన్'తో వస్తున్న బ్రాడ్‌పిట్

అకాడమీ అవార్డు గెల్చుకున్న నటుడు బ్రాడ్ పిట్ మూడేళ్ల తర్వాత మళ్లీ వెండితెరపై కన్పించారు.. ప్రముఖ నటుడు బ్రాడ్ పిట్ పెద్ద స్క్రీన్‌పై మళ్లీ కన్పించిన భారీ అంచనాల యాక్షన్ కామెడీ చిత్రం బుల్లెట్ ట్రైన్... ఈచిత్రం ఆగస్టు 4న విడుదలైంది.. ఊహించిన విధంగా నటుడు మరోసారి ఉత్తేజకరమైన యాక్షన్ సన్నివేశాలు, కామెడీతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన ఉత్తేజకరమైన రైడ్‌లో ప్రేక్షకులను తీసుకెళ్లారు..ట్రాయ్, మిస్టర్ మిసెస్ స్మిత్ వంటి బ్లాక్ బస్టర్ విన్నింగ్ సినిమాల్లో తన మాజీ భార్య ఏంజెలీనా జోలీతో నటించాడు.. ది క్యూరియస్ కేస్ ఆఫ్



బెంజమిన్ బటన్, టరాన్టినోస్ ఇన్గ్లోనియస్ బాస్టర్ట్స, మనీబాల్, ఓషన్స్, ఓషన్స్ ఎలెవన్, వంటి బ్లాక్ బస్టర్ అవార్డు విన్నింగ్ చిత్రాలలో నటించిన ప్రసిద్ధి నటుడు.. క్వెంటిన్ టరాన్టినో యొక్క అపాన్‌ఎటైమ్‌లో అకాడమీ అవార్డు గెలుచుకున్న ప్రదర్శనలను హాలీవుడ్‌లో లియోనార్డో డికాప్రియా , యాడ్ ఆస్టాతో కలిసి అందించాడు.. తన తాజా చిత్రం బుల్లెట్ ట్రైన్‌తో మరోసారి అదే మ్యాజిక్‌ను తెరపైకి తీసుకువచ్చాడు.. దేశవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది.. ఈచిత్రం పూర్తిగా థ్రిల్లింగ్‌గా హాస్యభరితంగా ఉందని ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.. డెడ్‌పూల్ 2 దర్శకుడు డేవిడ్ లీచ్ దర్శకత్వం వహించిన ఈచిత్రం కోటారో ఇసాకా యొక్క బెస్ట్ సెల్లర్ మరియా బీటిల్ ఆధారంగా రూపొందించారు.

# శాంతిటాకీస్ 'మహావీరుడు' స్టార్ట్

హీరో శివకార్తికేయన్ హీరోగా మడోన్ అశ్విన్ దర్శకత్వంలో శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వా నిర్మాణంలో ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న చిత్రం మహావీరుడు.. ఆదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది..



పూజా కార్యక్రమానికి లెజండరీ డైరెక్టర్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరైన చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు.. కాగా ఇటీవలే సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఆవిష్కరించిన ఈసినిమా టైటిల్ వీడియోకు భారీ స్పందన వచ్చింది..భరత్ శంకర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# డైమండ్ రాజా..నుంచి ఆకాశమే నువ్వని...సాంగ్ రిలీజ్

వరుణ్‌సందేశ్, డాలీషా జంటగా శ్రీ ఓబులేశ్వర ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీనివాస్ గుండ్రెడ్డి దర్శకత్వంలో తమటం కుమార్‌రెడ్డి , బి.క్రాంతి ప్రభాత్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం డైమండ్ రాజా.. ఈచిత్రం నుంచి ఆకాశమే నువ్వని... పాటను హీరో నిఖిల్ విడుదల చేశారు.. సిద్‌శ్రీరామ్, చిన్మయి శ్రీపాద అద్భుతంగా ఆలపించారు. రాంబాబు గోశాల సాహిత్యం అందించారు. నిఖిల్ మాట్లా డుతూ, ఈపాట చాలా బాగుందన్నారు.. ఇది పెద్ద విజయం సాధించాలని కోరుకుంటు



న్నానని అన్నారు. వరుణ్ చాలా బాగున్నాడని, ఒక్క హిట్‌తో మళ్లీ కమ్‌బ్యాక్ కావచ్చు అన్నారు.. డైమండ్ రాజాతో వరుణ్‌కూడ ఇండస్ట్రీని రాక్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శక, నిర్మాతలకు ఈచిత్రం యూనిట్ మొత్తానికి ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, నిఖిల్ ఈపాటను విన్నారని, అతనికిచాలా నచ్చిందన్నారు.. మాకు సపోర్ట్ ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. కార్యక్రమలో డాలీషా, తదితరులు మాట్లాడారు. దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, కంప్లీట్ ఎంటర్‌టైనర్ అని , ఫ్యామిలీస్ అంతా హాయిఆ చూడాల్సిన సినిమా అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు . త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటిస్తామన్నారు.

# కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారు: మెగాస్టార్ ట్వీట్



సీతారామం . బింబిసార చిత్రాలపై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించారు.. ఓ సినిమా మాస్ కమర్షియల్ అంశాలతో మాస్ ఆడియెన్స్‌ను మెప్పిస్తుంటే, మరో చిత్రం స్వచ్ఛమైన ప్రేమకథతో పొయెటిక్ లవ్‌స్టోరీతో క్లాస్ ఆడియెన్స్ హృదయాలను కొల్లగొడుతోంది.. ఇలా బింబిసార, సీతారామం రెండూ విజయవంతంగా రన్ అవుతున్నాయి.. ప్రేక్షకులు సినిమా థియేటర్లకు రావటం లేదని బాధపడుతున్న ఇండస్ట్రీకి ఎంతో ఊరటని, మరింత ప్రోత్సాహాన్ని ఇస్తూ కంటెంట్ బాగుంటే ప్రేక్షకులెప్పుడూ ఆదరిస్తారని మరోసారి నిరూపిస్తూ ఈ రెండు చిత్రాలు విజయం సాధించటం ఎంతో సంతోకరం అని పేర్కొన్నారు.. ఈసందర్భంగా యూనిట్‌కు అభినందనలు తెలిపారు.




న్యూ ఫోటో: న్యూయార్క్ నగరంలో 'బుట్టబొమ్మ' పూజా హెగ్డే


# నెగెటివ్ పాత్రలో?..



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజా చిత్రం'పుష్ప' క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఇపుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇపుడు బన్నీ పుష్ప 2కోసం బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా పుష్ప-2 లో నటించే హీరోయిన్ కోసం పలు గాసిప్స్ చోటు చేసుకుంటున్నాయి. .ఇదే విషయం సోషల్ మీడియాలో వెరల్ అవుతోంది.. సీనియర్ హీరోయిన ప్రియమణి పుష్ప-2లో నటించనుందని సమాచారం.. ఇందులో ఆమెది నెగెటివ్ పాత్ర అని తెలిసింది.పుష్ప-2లో మరో పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ ఉందని, ఆ క్యారెక్టర్‌లో విజయ్ సేతుపతి విలన్‌గా కన్పించనున్నారు.. విజయ్ సేతుపతి పుష్ప పార్ట్1లోనే నటించాల్సి ఉంది. అయితే, అపుడు కుదరలేదు.. ఏదిఏమైనా,..అల్లు అర్జున్‌నటన ఓరేంజ్‌లో ఉంటుందని తెలిసింది..

# 'లైగర్' నుంచి మూడో సింగిల్


పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, పాత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ క్రేజీ కాంబినేషన్‌లో పాన్‌ఇండియా ప్రాజెక్టు లైగర్.. ఆగస్టు 25న విడుదల కానుంది.. ది గ్రేట్ మైక్ టైసన్ ఈ సినిమాతో ఇండియన్ సినిమాలో అరంగేట్రం చేస్తున్నారు..ఇటీవల విడుదలైన ట్రైలర్, రెండు సింగిల్స్, భారీ హైప్, అంచాలను పెంచాయి.. దేశం మొత్తం ఎదురుచూస్తున్న ఈచిత్రం ప్రమో షన్స్



ప్రస్తుతం జోరుగా సాగుతూన్నయి.. ఈచిత్రంలో మూడో పాట ఆఫత్ తాజాగా విడు దలైంది.. అందమైన బీచ్ హౌస్ నేపథ్యలో చిత్రీకరించిన ఈ పాట ప్రేక్షకలను మెస్మరైజ్ చేసింది.. రమ్యకృష్ణ తన కొడుకు విజయ్ దేవరకొండకు అమ్మాయిలతో జాగ్రత్తగా ఉండమని చెప్పటం, విజయ్, అనన్య ఇంటి నుంచి బయటకు వచ్చి బీచ్‌కు వెళ్లటం లవ్లీగా ఉంది..విజయ్, అనన్యల కెమిస్ట్రీ సిజిలింగ్‌గా ఉంది.. విజయ్ సూపర్ హ్యాండ్సమ్‌గా కన్పింస్తుంటే అనన్య నాజూకు అందాలు ఆకట్టుకున్నాయి. డాన్స్‌లు కూడ అందంగా ఉన్నాయి. తెలుగు పాటని సింహా, శ్రావణ భార్గవి ఆలపించిన తీరు అద్భుతంగా ఉంది.. పూరి కనెక్ట్స్ , ధర్మప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మించాయి.. పూరి జగన్నాథ్, చార్మీకౌర్, కరణ్ జోహార్ , అపూర్వ మెహతా సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.

# ఘనంగా శ్రీ ఇష్ట కామేశ్వర క్రియేషన్స్ లోగో లాంచ్

దర్శకత్వ శాఖలో మంచి అనుభవం కలిగి, ప్రేమంటే సులువు కాదురా..చిత్రంతో దర్శకుడిగా పరిచయమై తొలి చిత్రంతోనే ప్రతిభను నిరూపించుకున్న యువ ప్రతిభాశాలి చందా గోవిందరెడ్డి. నిర్మాతగా మారుతున్నారు. స్వీయ దర్శకత్వంలో యాక్షన్‌ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. తన సొంతూరులోవిలసిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరస్వామి పేరిట శ్రీ ఇష్ట



కామేశ్వర క్రియేషన్స్ నిర్మాణ సంస్థను ఏర్పాటుచేశారు. లోగోను సంచలన దర్శకుడు వివి వినాయక్ ఆవిష్కరించారు.. సీనియర్ దృకుడు కె.సాగర్ తదితరులు అభినందనలు, ఆశీస్సులు తెలిపారు. ఈసందర్భంగా వినాయక్ మాట్లాడుతూ, ఈబ్యానర్ అంచెలంచెలుగా ఎదిగి టాలీవుడ్‌లో అగ్రనిర్మాణ సంస్థల జాబితాలో చోటు సంపాదించుకోవాలని అన్నారు. ఈచిత్రం వివరాలను త్వరలో తెలియజేస్తామని గోవిందరెడ్డి తెలిపారు.. ప్రముఖ దర్శకులు సుబ్బారెడ్డి, సీనియర్‌కోడైరెక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది: కృతిశెట్టి

నితిన్ తాజా చిత్రం మాచర్ల నియోజకవర్గం.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. శ్రేష్ఠ్‌మూవీస్ పతాకంపై సుధాకర్‌రెడ్డి, నికితా రెడ్డి నిర్మిస్తున్నారు.. రాజశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ కృతిశెట్టితో ఇంటర్వ్యూ విశేషాలు. ఈ ఆదివారం మీకోసం..

**కరోనా తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేయటం ఎలా అన్పిస్తోంది?**

నాలోని ప్రతిభను గుర్తించి అవకాశాలు ఇస్తున్న దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు.. వరుస సినిమాలు చేయటాన్నిచాలా ఎంజాయ్ చేస్తున్నాను..

**వరుస సినిమాలు చేయటం వల్ల మీ కెరీర్‌కు ఉపయోగపడే కథలు ఎంచుకుంటున్నారా?**

నేను వచ్చి ఏడాదే అవుతుంది.. రాంగ్‌చాయిస్ ఉంటుందని అనుకోను..నాకు వర్క్ అంటే ఇష్టం. వర్క్‌లేకపోతేనే రాంగ్ అన్పిస్తుంది.. ఎపుడు షూటింగ్‌కి వెళ్దామా అన్పిస్తుంది.. కథ విన్నపుడే ఒక నమ్మకం వస్తుంది.సినిమా ప్రేక్షకులకు వినోదం పంచుతుందని అన్పిస్తుంది.. అలా అనుకునే నేను చేస్తాను.. ఫలితంపై నాకు ఎలాంటి రిగ్రేట్ ఉండదు. ఏదైనా లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ గానే తీసుకుంటాను.

**మాచర్ల నియోజకవర్గంలో మీ పాత్ర?**

ఈచిత్రంలో నా పాత్ర పేరు స్వాతి.. సింపుల్ అండ్ ఇన్నోసెంట్ ..అలాగే స్వాతి పాత్రలో షేడ్స్ ఉంటాయి.. సీన్‌ను బట్టి ఒక్కో షేడ్ బయటికి వస్తుంది.. నా పాత్ర చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. కథలోనా పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుంది.

**ఈచిత్రం కథ ఎలా ఉండబోతోంది?**

కథ గురించి అపుడే ఎక్కువ చెప్పకూడదు.. కానీ, నేను విన్న వెంటనే ఓకే చెప్పిన స్క్రిప్టు ఇది.. ఇది చాలా అద్భుతమైన కథ. సినిమాచాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. పొలిటికల్ టచ్



తోపాటు మంచి సాంగ్స్ కామెడీ, యాక్షన్ అన్నీ మంచి ప్యాకేజీగా ఉంటుంది.. తెలుగు ప్రేక్షకులు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ ఎంతగానో ఇష్టపడతారు.. ఈచిత్రం ఒక లాంగ్ వీకెండ్‌లో వస్తోంది.. ఫ్యామిలీస్ అంతా థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేస్తారు.

**దర్శకుడు రాజశేఖర్‌రెడ్డి గురించి ?**

రాజశేఖర్ గారు చాలా కూల్ పర్సన్.. ఎపుడూ కోపం రాదు.. చిరాకు పడరు. సీన్ చెప్పటానికి చాలా ఎక్సయిట్ అవుతుంటారు ప్రతిసీన్‌నుచాలా క్లియర్‌గా చెబుతారు. తొలిసారి దర్శకుడిగా అన్పించరు.. ఆయనతో వర్క్ చేయటం మంచి ఎక్స్‌పీరియన్స్ . మరో సినిమా ఎపుడు చేస్తారని అడుగు తుంటాను... ఆయనకి గొప్ప విజయాలు దక్కాలని కోరుకుంటున్నాను.

**లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసే ఆలోచన వచ్చిందా?**

ఇప్పటికి ఆ ఆలోచన రాలేదు. అది చాలా బాధ్యతతో కూడుకున్న అంశం.. దర్శక, నిర్మాతలు బలమైన నమ్మకం కలిగించినపుడు దాని గురించి ఆలోచిస్తాను.. ఉప్పెన తర్వాత అలాంటి రోల్స్ వచ్చాయి. కానీ సిమిలర్‌గా ఉంటాయని చేయలేదు.

**సినిమాలు కాకుండా వేరే లక్ష్యాలు ఏమైనా ఉన్నాయా?**

నాకు చిన్నప్పటి నుంచి ఎన్జీఓ స్టార్ట్‌చేయాలని ఉండేది.. త్వరలోనే మొదలుపెడతానని అనుకుంటున్నాను.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

సూర్య గారితోఒక సినిమా అలాగే నాగచైతన్యతో మరోసినిమా ..ఇంద్రగంటి గారి సినిమా... ఇంకొన్ని కథలు చర్చల్లో ఉన్నాయి.

## మొక్కలకు ఆహార కడ్డీలు..



ఎంతో ఇష్టంగా, ప్రేమగా పెంచుకుంటున్న మొక్కల్ని ఏదో కారణంచేత వారం పది రోజులు పరిరక్షించడం మర్చిపోతే చాలు. తలలు వాల్చేస్తాయి. అలా సమయం లేనప్పుడు మొక్కలను పరిరక్షించడానికి ఇప్పుడు కొత్త పద్ధతులొచ్చాయి. అవేంటో చూద్దాం.

**పోషకాలతో..** మొక్కలకు కావాల్సిన పోషకాలైన ఫాస్ఫరస్, పొటాషియం, నైట్రోజన్ వంటివాటిని కలిపి తయారుచేస్తున్న ఫుడ్ స్టిక్స్ ఇప్పుడు లభ్యమవుతున్నాయి. సహజ సిద్ధమైన పోషకాలు. ఎరువుతో కలిపి రూపొందిస్తున్న ఈ కడ్డీలు మొక్కలను ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తాయి. తోటలోని కాయగూరలు, బాల్కనీలో కుండీల్లో పెంచే క్రోటన్స్‌కూ వీటిని వినియోగించొచ్చు. అంతేకాదు, వంటింటి బాల్కనీల్లో పెంచే ఆకు కూరలకూ ఇవెంతో ఉపయోగపడతాయి. నాలుగైదు కడ్డీలను మొక్క చుట్టూ మట్టి లోపలివరకు ఉండేలా చేస్తే చాలు. నెలన్నర వరకు నీటి మాత్రం అందిస్తే మొక్కకు కావాల్సిన మిగతా పోషకాలన్నీ ఈ కడ్డీల ద్వారా అందుతాయి.

**వీటికి ప్రత్యేకం...** పూల మొక్కలకు ప్రత్యేకంగా బ్లూమ్ స్టిక్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ఈ కడ్డీల్లో మొక్కకు కావాల్సిన నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలన్నీ ఉంటాయి. తొట్టెలో మొక్క పరిమాణాన్ని బట్టి రెండు మూడు కడ్డీలను మట్టిలో ఉంచితే చాలు. మొక్కకు కావాల్సిన పోషకాలను అందించి ఆరోగ్యంగా పూలు విరిసేలా చేస్తాయని ఎక్కువ చెమ్మ లేకుండా ఆయా మొక్కలకు తగినట్లుగా నీటిని అందించి, సూర్యరశ్మిలో ఉంచితే చాలు. పూలు విరబూస్తాయి. రెండు నెలలకోసారి కొత్త కడ్డీలను మొక్క మొదట్లో మట్టిలోపల ఉంచితే నిత్యం మొక్క ఆరోగ్యంగా ఉంటుంది. ❑

# స్నేహబంధం ఎంతో మధురం






'స్నేహానికన్న మిన్న ఈ లోకాన లేదురా/ కడదాకా నీడలా నిన్ను వీడిపోదురా/ నీ గుండెలో పూచేటిది/ నీ శ్వాసగా నిలిచేటిది/ ఈ స్నేహమొకటినురా../ అన్నారు ఓ సినీ మహాకవిగారు నిజమే కదా ఫ్రెండ్స్ స్నేహాన్ని మించిన గొప్ప బంధం మరే బంధం లేదు. మన శ్వాసగా కూడా నిలుస్తుందని సినీ కవిగారు ఎంతో గొప్పగా చెప్పారు. అంతే కదండి మనం ఒక్కసారి ఎవరితోనన్న స్నేహం చేశామంటే వాళ్ళు జీవితకాలం మన గుండెల్లో కొలువై ఉంటారు. మనకే కష్టం వచ్చిన, బాధ అనిపించినా ముందుగా మనం మన స్నేహితులకి చెప్పుకొని ఓదార్పుని పొందుతాము. 'స్నేహితునితో మరో స్నేహితుడు చెప్పెను నేనున్నానని నీకేం కాదని, నీ కష్టాల్ని గట్టెక్కిస్తానని అని చెప్తుంటే మనికి కొండంత బలంగా ఉంటుంది. అదే మన ఆరోగ్యానికి సపానం. అందుకే రెండు అక్షరాల తీయని పదం'స్నేహం', తరతమ బేధాలు లేకుండా అందర్నీ ఒక్కటిగా చేస్తుంది. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగిన మనందర్నీ ఒక్కటిగా కలుపుతుంది. ఈ స్నేహమనే బంధం జీవితాంతం ఒక్కటిగా ఉంచుతుంది. అలా ఒక్కటిగా ఉంచే ఒకే ఒక్క పదం ఈ 'స్నేహం'. ఆ పదమే అలౌకికానందాన్నిస్తుంది. మండుటెండలో చల్లని ఐస్ క్రీమ్ తింటున్నంత మధురానుభూతిని ఇస్తుంది. చల్లని చలిలో వెచ్చని జ్ఞాపకాల్ని అందించే గతమే స్నేహం నిర్వచనానికి అందనంతటి గొప్ప పదమే స్నేహం. అందుకే ఓ సినీ కవి గారు అన్నారు స్నేహమై/ ప్రాణమై/వరించే దైవమై/ ఇదే జీవితం నీకే అంకితం/ ఇదే నా వరం/ నీవే అమృతం/ నిరంతరం సేవించని స్నేహమై.. అందుకే నేను అంటాను అమ్మబడి వీడాక నాన్న చెయ్యి వదిలాక దొరికే గొప్ప తోడు స్నేహితుడు/స్నేహితురాలు. కష్టాల్లో, కన్నీటిలో పంచుకునేది నేస్తమే అడుగడుగునా అండగా నిలిచే ఆత్మ బంధువు స్నేహితుడే. స్నేహితుడు సంతోషాల్ని పంచుకుంటాడు. గతాన్ని గుర్తుచేస్తాడు. వర్తమానాన్ని వడ్డించిన విస్తరిలా చూపిస్తాడు. భవిష్యత్తుకి నేనున్నానంటూ చక్కని భరోసానిస్తాడు. అందుకే ఓ మంచి మిత్రుడు మనతో ఉంటే గొప్ప సంపద మనతో ఉన్నంత ఆనందం కలుగుతుంది. మంచి మిత్రుని కోసం వేటిని లెక్కచేయకుండా అన్నింటిని త్యాగం చేస్తాం. అదే నిజమైన స్నేహమంటే. ఇంత గొప్ప విలువలతో కూడిన ఫ్రెండ్, ఫ్రెండ్‌షిప్ డే ఎలా వచ్చిందో తెలుసుకుందాం. స్నేహితుడు దేవుడిచ్చిన గొప్ప వరం. రక్తం పంచుకొని పుట్టలేదు. బంధువు కాదు, కుటుంబ సభ్యుడు అసలే కాదు. కానీ అవసరానికి మాత్రం స్నేహితునికి 'నేనున్నాను నీకేం కాదని' చెప్పి వచ్చి ఆదుకుంటాడు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో.. అన్న పాట చందాన ఎంటువంటి రిలేషన్ లేని వ్యక్తి మన జీవితంలోకి వస్తాడు. తోడుగా ఉంటాడు. కష్టాల్లో ఓదారుస్తాడు. సంతోషంలో భాగమవుతాడు. అతనే/ఆమె నిజమైన స్నేహితుడు/ స్నేహితురాలు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో మనం స్నేహతుల దినోత్సవం జరుపుకుంటాం. ఆ రోజు స్నేహితులమంతా సరదాగా ఉంటాము. ఈ స్నేహం పది కాలాలపాటు ఉండాలని ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్‌కట్టుకుంటాము. ఇలాంటి స్నేహితుల దినోత్సవం ఎలా వచ్చిందంటే.. 1930వ సంవత్సరంలో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో అప్పటి ప్రభుత్వం ఒక వ్యక్తిని అన్యాయంగా చంపింది. ఈ సంఘటన ఆగస్టు నెలలో వచ్చే మొదటి శనివారం రోజున జరిగింది. అతను మరణించాడని తెలుసుకున్న అతనిప్రాణ స్నేహితుడు ఈ మరణవార్తను తట్టుకోలేక పోయాడు. ఆ మరుసటి రోజు అంటే ఆగస్టు మొదటి



ఆదివారం రోజున అతని స్నేహితుడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనకి అమెరికా ప్రభుత్వం ముందు విస్తు పోయినా ఆ తర్వాత స్పందించి వారి స్నేహ బంధానికి సలాం కొట్టింది. వారి స్నేహం ఇలాగే చిరకాలం పదిలంగా ఉండాలని చెప్పి వాళ్ల స్నేహబంధానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో వచ్చేమొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది. అలా అప్పటి నుంచి కూడా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించాయి. 'స్నేహమేరా జీవితం/ స్నేహమేరా శాశ్వతం/స్నేహమే నాకున్నాది/ స్నేహమే పెన్నిధి../ అన్నారు ఓ సినీ కవిగారు 'ట్రెండు మారినా ఫ్రెండ్ మారదు, ఎందు కానీ బాండ్ పేరే ఫ్రెండ్షిప్‌డే' అని మరో కవి అన్నారు. ఇలా కవులు చెప్పినట్లు ఎప్పటికీ మారనిధి, ఎన్నటికీ మాయనిది, మరుపన్నది లేనిది స్నేహమొక్కటే కాలేజీ చదువులు, ఉద్యోగాలు ఇలా ఎవరి జీవితాల్లో వారు బిజీ అయినప్పటికీ స్నేహబంధం మాత్రం ఒకే రీతిలో కొనసాగుతూనే ఉంటుంది. ఈ లోకమంతా నీన్ను వెలివేసిన ఓటమిలో ఓదార్చేవాడు, మన గెలుపును తనదిగా భావించి ఆనందాన్ని పంచుకునేవాడు. సమస్యల్లో ఓదార్పుగా ఉండే వాళ్లే నిజమైన స్నేహితులు. ఈ సృష్టిలో బంధువులు, నా అనేవారు లేనివారు ఉంటారేమో కానీ స్నేహితులు లేనివారు ఉండరు అంటే అతిశయోక్తి కాదేమో. నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు. స్నేహానికి ఎల్లలు లేవు. సరిహద్దుల్ని చెరిపేస్తుంది. వికాసానికి బాటలు వేస్తుంది. జీవితమనే ఉద్యానవనంలో అందమైన పుష్పం స్నేహం హృదయపు తలుపులు ఒక్కసారి తడితే అందులోని మాధుర్యమంతా గుభాళిస్తుంది. ఫ్రెండ్స్ ఆ గుబాళింపుల్ని స్వాదిస్తూ మీరంతా కూడా మీ ఫ్రెండ్స్‌ని కలిసి శుభాకాంక్షలు తెలపండి. దూరంగా ఉన్న వాళ్లకి ఫోన్ చేసి శుభాకాంక్షలు పంచుతారని ఆశిస్తూ.. ఫ్రెండ్స్ అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

## డ్యాన్సూ ఆరోగ్యమే !

పాట వినగానే పాదాలనూ సంగీతానికి అనుగుణంగా కదిలిస్తాం. డ్యాన్స్ ఏ వయసులోనైనా ఎవరైనా చేయొచ్చు. దీనికి ఆడా, మగా తేడా లేదు. పైగా ఇలా చేస్తే బోలెడు ఆరోగ్య ప్రయాజనాలున్నాయి మరి. అవేంటంటే..

**బరువును నియంత్రిస్తుంది..** డ్యాన్స్ ఆనందాన్ని ఇవ్వడంతోపాటు కెలొరీలనూ ఖర్చు చేస్తుంది. గంట డ్యాన్స్ చేయడం వల్ల దాదాపు 300 నుండి 800 కెలొరీలు ఖర్చు చేయగలుగుతాడు.




**శరీరం విల్లులా..** డ్యాన్స్ వల లకండరాలు, నాడులన్నీ సహజ సిద్ధంగా సాగే గుణాన్ని కోల్పోకుండా ఉంటాయి. దీంతో కీళ్లు, కండరాల నొప్పులు మిమ్మల్ని బాధించవు. అలాగే శరీరం విల్లులా సాగే గుణాన్ని పొందుతుంది.

**మెదడుకూ వ్యాయామమే..** డ్యాన్స్ మీ జ్ఞాపక శక్తిని పెంచుతుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే మతిమరపు నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. విభిన్నమైన కదలికలను నేర్చుకోవడం, వాటి ఓ క్రమ పద్ధతిలో చేయడం.. ఇవన్నీ మెదడుకూ పని కల్పిస్తాయి

**ఒత్తిడి తగ్గిస్తుంది..** ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు సంగీతానికి అనుగుణంగా నాలుగు అడుగులు వేయండి. ఈ మూడ్ ఇట్టే మారిపోతుంది. ఒత్తిడి హాంఫట్ అవుతుంది. ❑

## చెలి చిట్కా



వెల్లుల్లి పొట్టు త్వరగా రావాలంటే వాటిని 20 సెకన్లు అవెన్‌లో పెట్టాలి లేదా గోరువెచ్చని నీటిలో ఐదు నిమిషాలు ఉంచి తర్వాత తీసినా పొట్టు సులువుగా వచ్చేస్తుంది. ❑

# ఆఫీసులో ఆవేశాలొద్దు..

చదువులై పోయి ఇప్పుడిప్పుడే ఉద్యోగంలో చేరారా? ఎవరో ఒకరి మీద ఏదో సందర్భంలో కోపం వస్తోందా? ఒద్దొద్దు! చప్పున చల్లబడండి. కుటుంబసభ్యుల మీదో, స్నేహితుల మీదో చూపినట్లు ఆ ఉద్వేగాలూ ఉద్రేకాలను ఆఫీసులో చూపించేశారో.. వెంటనే ముద్ర లేసేస్తారు. ప్రత్యక్షంగానో పరోక్షంగానో అవమానిస్తారు. ఇంక్రిమెంట్లకు కత్తెర్లు పడతాయి. ఇంకా పరాకాష్ఠకు వెళ్తే ఉద్యోగాలే ఊడతాయి. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. పనిచేసే చోట శాంతం, సహనం ఉండాల్సిందే. అదేమీ కష్టం కాదు, ఈ సూత్రాలు పాటిస్తే సరి..



◆ పై అధికారి మీదో, సహోద్యోగి మీదో కోపమొసూస్తే గబుక్కున వెళ్లగక్కేయక దీర్ఘంగా శ్వాస తీసుకోండి. వందతో మొదలుపెట్టి వెనక్కి లెక్కబెట్టండి. అద్వేగం తగ్గాగానే ఆపిన పని కొనసాగించండి. ఈలోపు పరిస్థితి సర్దుకుంటుంది.

◆ మీ కోపానికి కారణమైన వ్యక్తి, సంఘటన గురించి మీకు బాగా నమ్మకస్థులైన సహోద్యోగితో పంచుకోండి. ఏదైనా పరిష్కారం సూచిస్తారు. లేకున్నా ఔట్‌లెట్‌గా పనిచేసి ఆవేశం తీరుతుంది. ఎవరో ఒకరి ముందు బయటపడ్డారో అది చిలవలు పలవలై వ్యాపిస్తుందని మర్చిపోవద్దు.

◆ కాసేపు ఆ ప్రదేశం వదిలి వేరే విభాగానికో, క్యాంటిన్‌కో వెళ్లి రండి. ఇటు మీ కోపం చల్లారుతుంది, అటు పరిస్థితీ చక్కబడుతుంది. వాతావరణంలో మార్పుకు ఆ మాత్రం ఎడం ఉండాలి.

◆ మీకు ఆ క్షణంలో కలిగిన ఆవేశమంతా మీ పర్సనల్ మెయిల్లో లేదా ఫోన్లో నెచ్చెలితో చెబుతున్నట్లుగా రాయండి. దాన్ని ఎవరికీ పంపించొద్దు. షేర్ చేయొద్దు. ఆవేశమంతా అక్షరాల్లోకి తర్జుమా అయితే కోపం చల్లారుతుంది. దాన్ని తర్వాతెప్పుడో చదివితే మీకే నవ్వొస్తుంది.

◆ కోపావేశాల్ని మర్చిపోవడానికి ఓ ఐదు నిమిషాలు మీ కిష్టమైన వెబ్‌సైట్‌కి వెళ్లండి. వార్తల హెడ్‌లైన్లు చూడండి. వ్యంగ్యోక్తుల్లో ట్విట్టర్ ఖాతానో చూడండి. లేదంటే ఫేస్‌బుక్, వాట్సప్‌లు చూడండి. 5. పెళ్లయితే భాగస్వామికి లేదా ఆత్మీయ బంధుమిత్రులెవరికైనా ఫోన్ చేసి మనసు గాయపడిందని మనసు విప్పి చెప్పాండి. వాళ్లు చూపే ప్రేమ, అనురాగం సేదతీరుస్తాయి. తాటాకు మంట లాంటి కోపావేశం మీద నీళ్ల చలకరించినట్లవుతుంది. ◆. అప్పటికీ మీ కోపం చల్లారలేదంటే మీకు ఎవరి వల్ల ఎందుకు అవమానం జరిగిందో ఉన్నతాధికారం దృష్టికి తీసికెళ్లండి. చెప్పే ధోరణి శాంతంగానే ఉండాలని మర్చిపోవద్దు. ❑

## రాగిపాత్ర ప్రయోజనం..

పాత పద్ధతులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో రాగి పాత్రలోని నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పాత పద్ధతులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో రాగి పాత్రలోని నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ విషయాన్ని చాలా పరిశోధనల్లో వెల్లడైంది. రాగి పాత్రల్లో నీరు సహజం అనే శుద్ధి అవుతుంది. వాటిలోని సూక్ష్మజీవులు నాశనం అవుతాయి. ఆ పాత్రలోని నీరు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలను ఓ సారి చూద్దాం.. రాత్రంతా రాగి పాత్రలో నిల్వ ఉంచి వాటిని ఉదయాన్నే తాగడం వల్ల కఫ, వాత పిత్త దోషాలను రాకుండా ఉంటాయి. శరతరంలోని అవయవాల పనితీరు మెరుగు పడుతుంది. రాగి పాత్రలోని నీరు కడుపులో మంట తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థలో ఏర్పాడే అల్సర్లు




తగ్గడానికి, వాటి పనితీరు మెరుగవడానికి ఇది సహకరిస్తుంది. కాలేయం, కిడ్నీల పనితీరు మెరుగుపరుస్తుంది. ఆహారంలోని పోషకాలు శరీరానికి అందుతాయి. బరువు తగ్గాలనుకునే వారికిరాగి పాత్రలో నిల్వ ఉంచిన నీటిని తాగడం ప్రయోజనకరం. శరీరంలోని కొవ్వు కరగడానికి, జీర్ణక్రియ పనితారు మెరుగుపడటానికి రాగి పాత్ర లోని దోహదం చేస్తాయి. ఆ నీటి ప్రభావం వల్ల తనకు అవసరమైన వాటిన మాత్రమే ఉంచుకొని మిగతా వాటిని శరీరం బయటకు పంపుతుంది. గాయాలు త్వరగా మానడానికి కూడా ఇది ఉపకరిస్తుంది. శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా కాపాడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడే ఔషదం రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీటిలో ఉంటుంది.

**రాగి పాత్రలను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు ....** ◗ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తోంది. బరువు తగ్గటంలో తోర్పడుతుంది. ◗ వేగంగా గాయాలను నయం చేస్తుంది. వృద్ధాప్యం తొందరగా రాదు ◗ గుండె ఆరోగ్యాన్ని పెంచి రక్తపోటును కంట్రోల్ చేస్తుంది. ◗ క్యాన్సర్‌తో పోరాడుతుంది. బాక్టీరియాని నాశనం చేస్తుంది మెదడును చురుకుగా పని చేసేలా చూస్తుంది. ◗ కీళ్లనొప్పులు నివారిస్తోంది. చర్మ ఆరోగ్యం పెంచి మెలనిన్ ఉత్పత్తికి తోర్పడుతుంది రక్తహీనత అరికడుతుంది. ❑

## దేవుడితో అనుబంధం..

'మరియు ఆయన ఇట్లనెను- ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. వారిలో చిన్నవాడు- తండ్రీ, ఆస్తిలో నాకువచ్చు భాగమిమ్మని తన తండ్రి నడుగగా, అతడు వారికి తన ఆస్తిని పంచిపెట్టెను'...'తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని' (లూకా 15:11, 18). తప్పిపోయిన కుమారుడి గురించి మనకందరికీ తెలుసు. ఇందులో పెద్దకుమారుడు ఎక్కడ కూడా తన తండ్రిని తండ్రీ అని పిలిచినట్లుగా మనకు ఈ ఉదంతంలో కనిపించదు.



తమ్ముడు ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కూడా అతడిని తన తమ్ముడు అని సంభోదించకుండా, 'అయితే నీ ఆస్తిని వేశ్యలతో తిని వేసిన యీ నీ కుమారుడు రాగానే వీనికొరకు క్రొవ్విన దూడను వధించితివని చెప్పెను' (లూకా 15:30). తన తమ్ముడు అని చెప్పుకోకుండా నీ కుమారుడు అని తన తండ్రితో చెబుతున్నాడు. అంటే పెద్ద కుమారుడికి తన తమ్ముడితో గాని, తండ్రితోగాని సరైన సంబంధాన్ని కలిగి వున్నట్లుగా మనకు కనిపించదు. నేడు అనేకుల విశ్వాసుల పరిస్థితి కూడా ఇలా ఉంది. ఎంతో గొప్ప పరిచర్యను చేస్తుంటారు. వందలాదిమందికి సువార్తను ప్రకటిస్తుంటారు. స్వస్థతలు చేస్తుంటారు. కానీ దేవుడితో సరైన సంబంధం ఉండదు. మనకు ఏమి ఉన్నా లేకపోయినా పర్వాలేదు కానీ, దేవుడితో అన్యోన్యసంబంధం ఉండాలి. ప్రతి విషయంలోను దేవుడితో కలిసి పయనించాలి. ఆయనతో మనం నిత్యం సంభాషిస్తుండాలి. ప్రతి పరిస్థితిలోనూ దేవుడిపై ఆధారపడి జీవించాలి. చిన్న కుమారుడు తప్పిపోయినా, తన తండ్రిని తండ్రీ అని పిలిచాడు. పాపం చేసినా కూడా తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని తెంచుకోలేదు. అందుకే పరుగులుతీస్తూ, తండ్రీ చెంతకు చేరాడు. తన పాపాన్ని ఒప్పుకున్నాడు. తిరిగి తండ్రి ఇంట్లో స్థానం పొందాడు. మనం కూడా ఎన్ని పాపాలు చేసినా, వెంటనే వాటిని ఒప్పుకుని, విడిచిపెట్టి, దేవుడి చెంతకు చేరి, ఆయన పరిశుద్ధతలో మనం పరిశుద్ధంగా జీవిద్దాం. దేవుడు అట్టి కృప మనకు అనుగ్రహించునుగాక..

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

## ముల్లంగి కోఫ్తా

**కావలసినవి :** ముల్లంగి–అర కెజి, కొబ్బరి తురుము – ఒక టేబుల్ స్పూను, పల్లీలు – అర టేబుల్ స్పూను, వేయించిన సెనగపిండి – 2 టేబుల్ స్పూన్లు, గరం మసాలా–ఒక టేబుల్ స్పూను, ఎండుమిర్చి – 2, పచ్చిమిర్చి – 1, ఉల్లిపాయ–1, కొత్తిమీర–ఒక టేబుల్ స్పూను, ఉప్పు–తగినంత, నూనె–డీప్ ఫ్రైకి తగినంత.

**గ్రేవి కోసం :** ఎండుమిర్చి–4, వెల్లుల్లి ముద్ద – ఒక టీ స్పూను, ధనియాల పొడి – ఒక టీ స్పూను, పసుపు – అర టీ స్పూన్లు, ఉల్లి తరుగు – ఒక కప్పు, ఉల్లి ముద్ద–ఒక టేబుల్ స్పూను, నూనె – 100 మి.లీ. పెరుగు– అరకప్పు, గరం మసాలా – ఒక టీస్పూను, ఏలకులు – 4.

**తయారీ :** • ముల్లంగిని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఒక పాత్రలో వేసి, తగినన్ని నీళ్లుజతచేసి స్టౌ మీద ఉంచి, ఉడికించి, దింపేయాలి. • నీరంతా ఒంపేసి, ముల్లంగి ముక్కలు మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. • ఒక పాత్రలో కొబ్బరి తురుము, పల్లీలు, సెనగ పిండి, గరం మసాలా, ఎండు మిర్చి వేసి బాగా కలపాలి. • పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు, కొత్తిమీర జతచేసి మరోమారు కలపాలి. • ఉప్పు, ముల్లంగి ముద్ద జత చేసి బాగా కలియబెట్టాలి. – స్టౌ మీద బాణలిలో నూనెకాగాక, ఈ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి.

**గ్రేవీ తయారీ :-** మిక్సీలో ఎండు మిర్చి, ఉప్పు, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు వేసి మెత్తగా చేసి, స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె కాగాక ఈ ముద్దను వేసి వేయించాలి. • ఉల్లి తరుగు, ఉల్లి ముద్ద జతచేసి మరోమారు వేయించాలి. • పెరుగు, గరం మసాలా, ఏలకులు, అల్లం తురుము ఒకదాని తరవాత ఒకటి వేస్తూ వేయించాలి. • అర కప్పు నీళ్ల పోసి, మంట బాగా తగ్గించి, రెండు మూడు నిమిషాలు ఉంచాలి. • వేయించి ఉంచుకున్న కోఫ్తాలను ఇందులో వేసి, బాగా మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. • చపాతీలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీ, పూరీలలో రుచిగా ఉంటుంది. ❑



ఆట



# ఇంగ్లండ్‌పై భారత్ సూపర్‌విక్టరీ

# అంపైర్ల నిర్ణయంతో భారత్‌కు ఓటమి!

**బర్మింగ్‌హామ్:** ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్ వేదికగా సాగుతున్న కామన్వెల్త్‌గేమ్స్ 2022లో భారత్ అంచనాలకు మించి రాణిస్తోంది. పతకాల పంట పండిస్తోంది. పతకాల పట్టికలో తొలిఐదు స్థానాల్లో నిలిచిందంటే భారత్‌క్రీడాకారుల దూకుడు అర్థం అవుతోంది. సుమారు అన్ని ఈవెంట్లలోనూ మెడల్స్ కొల్లగొడుతోంది. వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, రెజ్లింగ్‌లలో పతకాలు అందాయి. ఇప్పటివరకూ 26 మెడల్స్ భారత్ తన ఖాతాలో వేసుకుంది. హాకీలో కూడా భారత మహిళాజట్టుకు తిరుగుండదని భావించినా అనూహ్య మార్పులు వెంటాడాయి. ఫైనల్స్‌కుచేరే అవకాశం దూరం అయింది. ఫైనల్స్‌కు చేరి ఉంటే పసిడి లేదా వెండిపతకం ఖాయం అయ్యేది. ఇపుడు ఆఛాన్స్‌లేదు. సెమీఫైనల్స్‌లో గెలిస్తే రజతంతో సరిపెట్టుకోవాలి. భారత్‌ను ఓడించి ఫైనల్స్‌లో అడుగుపెట్టిన ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌తో తలపడాల్సి ఉంది. రెండో సెమీఫైనల్స్‌లోభారత్‌న్యూజిలాండ్‌తో తలపడుతుంది. రజతపతకాన్ని ఖాయంచేసే మ్యాచ్‌ఇది. సెమీఫైనల్స్‌లో ఆస్ట్రేలియా వుమన్స్ హాకీ ఆడిన తీరు అంపైరింగ్ వ్యవహారం వివాదాస్పదమైంది. దీనిపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. పెనాల్టీషూటౌట్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయమే భారత జట్టు ఓటమికి కారణమైందంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. చీటింగ్ అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్‌మీడియాలోట్రెండ్ అవుతోంది. ఆస్ట్రేలియా ప్లేయర్లు తొండాట ఆడారని దానికి అంపైర్లు వత్తాసుపలుకుతున్నారని నెటిజన్లు ఆరోపించారు. పెనాల్టీ షూటౌట్‌లో 3:0 గోల్స్‌తేడాతో భారత్‌ను ఓడించింది. మ్యాచ్ 16వ నిమిషంలో ఆస్ట్రేలియా అటాకింగ్ ప్లేయరక్ష్ రెబెక్కాగ్రేనియర్ తొలిగోల్ సాధించింది. 49వ నిమిషంలో స్టార్‌స్ట్రైకర్ వందన కటారియా గోల్‌సాధించింది. 1:1తో స్కోరును సమంచేసింది. చివరినిమిషంలో ఆసీస్ రెండు పెనాల్టీకర్నార్లను గోల్స్‌గా మార్చడానికిచేసిన యత్నాలను టీమిండియా ప్లేయర్లు అడ్డుకున్నారు. దీనితోమ్యాచ్‌పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. తొలిషూటౌట్‌ను ఆసీస్ గోల్‌చేయలేకపోయింది. బంతిని నెట్స్‌లోనికి నెట్టడంలో స్ట్రైకర్ ఆంబ్రోసియా మలోనే తడబడింది. ఆ బంతిని గోల్‌కీపర్ సవిత పూనియా అడ్డుకుంది.టైమర్‌లో సాంకేతికలోపాలు వచ్చాయన్న కారణంతో రిఫరీ రీటేక్‌కు ఛాన్స్ ఇచ్చాడు. అదే కొంపముంచింది.ఆస్ట్రేలియా డిఫెండర్ కైట్లీన్ నాబ్స్ రెండో షూటౌట్‌ను గోల్‌గా మలిచింది. భారత్ తరపున నేహా గోయల్, నవ్‌నీత్‌కౌర్ పెనాల్టీ షూటౌట్‌లను గోల్స్‌గా మలచలేకపోయారు.



## ఫైనల్స్‌కు ప్రవేశించిన టీమిండియా ఉమన్



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్‌లో టీమిండియా మహిళల జట్టు అద్భుత విజయం అందుకుంది. సెమీఫైనల్‌మ్యాచ్‌లోభారత మహిళల జట్టు నాలుగుపరుగుల తేడాతో విజయం సాధించింది. 165 పరుగుల విజయంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో ఆరువికెట్లకు 160 పరుగులుమాత్రమేచేసింది. భారత్‌సూపర్‌విక్టరీని నమోదుచేసింది. స్నేహ్‌రాణా రెండు వికెట్లతో భారత విజయంలో కీలకంగా నిలిచింది. భారత్ ఆదివారం జరిగే గోల్డ్‌మెడల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఛేదనలో ఇంగ్లండ్ జట్టు దూకుడుగా ఆరంభించింది. సోఫియా డంక్లీ 19, డాని వ్యాట్ 35 దూకుడుగా ఆడారు. సూపర్‌ఫామ్‌లో ఉన్న రేణుకసింగ్ వేసిన తొలి ఓవర్‌లో ఏకంగా 15 పరుగులు రాబట్టారు. సోఫియా ఔట్ అయ్యాక అలైస్ 13 వెంటనే ఔట్ అయింది. అయినా కెప్టెన్ నాట్ స్కీవర్ 41తో కలిసి వ్యాట్ జట్టును ముందుకు నడిపించింది. అయితే అనవసరపు షాట్‌కు యత్నించి డానివ్యాట్ పెవిలియన్‌కు చేరింది. ఇక భారత్ బౌలర్లు కమ్‌బాక్‌తో స్కీవర్,జోన్స్ 31పరుగులతో నెమ్మదించారు. భారత ఫీల్డర్లు మెరుపు ఫీల్డింగ్‌తో వీరిద్దరూకూడా క్రీజును వీడారు. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 14 పరుగులు అవసరం అయితే బౌలింగ్‌కు స్నేహ్‌రాణా వచ్చింది. తొలిబంతికి పరుగులు ఇవ్వని రాణా తర్వాతి బంతికి సింగిల్ ఇచ్చింది. ఇకమూడో బంతికి కేథరిన్‌బ్రంట్‌ను స్నేహ్‌రాణా బోల్తాకొట్టించింది. చివరి మూడు బంతులకు 11 పరుగులు అవసరం అయితే నాలుద్దెగు బంతులకు కేవలం రెండు పరుగులుమాత్రమే ఇచ్చింది. చివరిబంతిని సిక్సర్‌గా మలచిన ఎకెల్‌స్టోన్ ఓటమి అంతరాన్ని తప్పించిందే తప్ప భారత్ విజయం అడ్డుకోలేకోయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా వుమన్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 164 పరుగులుచేసింది. స్మృతి మంధాన 32 బంతుల్లో 61 పరుగులుచేసింది. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సులుసాధించింది. ఆరంభంలో రెచ్చిపోతే చివరిలో జెమీమా రోడ్రిగ్స్ 31 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఏడు ఫోర్లు ఉన్నాయి. సూపర్‌ఫినిష్‌తో మ్యాచ్ గెలిపించింది. కీలకపోరులోభారీ స్కోరును అందుకున్న ఇంగ్లండ్ బౌలర్లలో కెంప్ రెండు వికెట్లు తీసింది.

## లాన్‌బౌల్స్ పురుషుల టీంకు రజతం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత అథ్లెట్లు అంచనాలకు మించి రాణిస్తున్నారు. ట్రాక్ అండ్‌ఫీల్డ్ అథ్లెటిక్స్ నాలుగు పతకాలుసాధించారు. లాన్‌బౌల్స్ ఒకటి, జూడో మూడు, స్క్వాష్ ఒకటి వంటిక్రీడల్లో ఇప్పటికే 8 పతకాలుసాధించిన అథ్లెట్లు తాజాగా లాన్‌బౌల్స్‌లో మరోపతకం సాధించారు. పురుషుల టీమ్ ఈవెంట్‌లో సునీల్‌బహదూర్, నవ్‌నీత్‌సింగ్,ందన్‌కుమార్‌సింగ్‌దినేష్‌కుమార్‌లతోకూడిన భారత జట్టు ఫైనల్‌లో నార్తరన్ ఐర్లాండ్‌చేతిలో 5:18తేడాతో ఓటమిపాలయి రజతంతో సరిపెట్టుకుంది. దీనితో లాన్‌బౌల్స్‌లో రెండోమెడల్ ఓవరాల్‌గా 29వ మెడల్ సాధించింది. మహిళల లాన్‌బౌల్స్ టీమ్ గతంలోనే స్వర్ణం నెగ్గింది. లవ్లీచౌబే, పింకీ, నయన్మోని సైకి,ఆ రూపారాణితోకూడిన భారత మహిళల జట్టు ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికా టీమ్‌పై 178:10తేడాతో విజయం సాధించి స్వర్ణం చేజిక్కించుకుంది. కామన్‌వెల్త్‌క్రీడల తొమ్మిదోరోజు భారత్ ఖాతాలో మొత్తం మూడుపతకాలుచేరాయి. ట్రాక్‌అండ్‌పీల్డ్‌లో రెండు, లాన్‌బౌల్స్‌లో ఒకపతకం భారత్ సొంతం అయ్యాయి. మహిళల పదివేల మీటర్ల రేస్‌లో ప్రియాంక గోస్వామి సిల్వర్‌సాధించింది.పురుషుల మూడువేల మీటర్లరేజ్‌లో అవినాష్ సాబ్లే రజతంసాధించాడు. పురుషులు లాన్‌బౌల్స్ టీమ్‌కూడా రజతం సాధించింది.

## సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించిన పివిసింధు



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్ 2022లో భారత స్టార్‌షట్లర్ పివిసింధు సెమిఫైనల్‌కు దూసుకుపోయింది. శనివారం మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో మలేసియాకు చెందిన గోహ్‌జిన్‌వీపై సింధు గెలిచింది. తొలిసెట్‌లో 19:21తేడాతో ఓటమి పాలయిన సింధు రెండోసెట్‌లో తిరిగిపుంజుకుని 21:14తో అద్భుత విజయం సాధించింది. నిర్ణయాత్మకమైన మూడోసెట్‌లో 21:18తో ప్రత్యర్థిని మట్టికరిపించి సెమీస్‌లో సింధు ప్రవేశించింది. సెమీఫైనల్‌లో సింధు గెలుపొందితే భారత్‌కు మరోపతకం ఖాయం అవుతోంది. ఇక కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భాగంగా తొమ్మిదోరోజు భారత అథ్లెట్లు అదరగొడుతున్నారు. రెండురజతపతకాలు భారత ఖాతాలో చేరాయి.

## ఫాస్టెస్ట్ ఫిఫ్టీగా స్మృతి మంధాన రికార్డ్




**బర్మింగ్‌హామ్:** భారత మహిళల క్రికెట్ జట్టు వైస్‌కెప్టెన్ నేషనల్‌క్రష్ స్మృతి మంధాన అరుదైన ఘనతను సొంతంచేసుకుంది. కామన్వెల్త్ గేమ్స్‌లోభాగంగా ఇంగ్లండ్ జట్టుతో జరుగుతున్న కీలక సెమిఫైనల్‌లో అర్థసెంచరీ బాదిన మంధాన 32 బంతుల్లో 8 ఫోర్లు మూడు సిక్సులతో 61 పరుగులుచేసి మహిళల టి20 క్రికెట్‌లో శరవేగంగా 50 నమోదుచేసింది.ఇన్నింగ్స్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన ఈక్రికెట్ బ్యూటీ 23 బంతుల్లోనే 8 ఫోర్లు, రెండు సిక్స్‌ల సాయంతో అర్థసెంచరీ మార్కు అందుకుంది. ఓవరాల్‌గా టి20 క్రికెట్‌లో నాకౌట్ మ్యాచ్‌లో ఫాస్టెస్ట్‌అర్థశతకం బాదిన బ్యాటర్‌గా మంధాన రికార్డుసాధించింది. మహిళా క్రికెట్‌లో నాకౌట్ మ్యాచ్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్‌లాన్నింగ్ 27 బంతుల్లోనే చేసిన రికార్డు ఆమెపేరిట ఉంది. మంధాన తాజాగా ఆ రికార్డుబ్రేక్‌చేసింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో అత్యధిక సిక్స్‌లు బౌండరీలు బాదిన బ్యాటర్ కూడామంధానాయే. లీడ్‌స్కోరర్‌కూడా ఈ క్రికెట్ బ్యూటీనే. ఈ మ్యాచ్‌కు ముందు 24 బంతుల్లో 25 బంతుల్లో మంధాన రెండుసార్లు వేగంగా అర్థసెంచరీలుచేసింది. తాజాప్రదర్శనతో తన రికార్డును మెరుగుపరుచుకుంది. సెమీస్‌పోరులో కవర్‌డ్రైవ్, ఫ్లిక్, కట్‌షాట్స్‌తోపాటు స్క్వేర్‌డ్రైవ్, పుల్ అండ్ హుక్‌షాట్, స్వీప్ రివర్స్ స ఈప్‌లతో బౌండరీలు బాది క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె బ్యాటింగ్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అవుతుండగా అభిమానులు మంధాన బ్యాటింగ్‌కు ఫిదా అవుతున్నారు.

# రూ.52వేలు దాటిన బంగారం


**ముంబై, ఆగస్టు 6:** బంగారం ధర భారీగా పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు దేశీయ బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపుతోన్నాయి. శనివారం పసిడి ధరలు మళ్లీ 10 గ్రాములకు రూ.160 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో బంగారం 10 గ్రాముల ధర రూ.52వేలను అధిగమించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.10 గ్రాములకు రూ.48,650కి చేరింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.53,070కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,650, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,980గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర రూ.52,140గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980, బెంగళూరులో 22క్యారెట్ల ధర రూ.47,700, 24 క్యారెట్ల ధర రూ.52,040, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర



రూ.51,980, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980గా ఉన్నాయి. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,680, 24 క్యారెట్ల ధర రూ.52,010, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.47,680, 24 క్యారెట్ల ధర రూ.52,010, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,700, 24 క్యారెట్ల ధర రూ.52,040, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర రూ.52,140గా ఉన్నాయి. ఇక విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980గా నమోదు కాగా, విశాఖ పట్నంలో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24క్యారెట్లధర రూ.51,980గా నమోదయ్యాయి.

# బ్రిటానియాకు ధరల భారం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** నిరంతరం పెరుగుతున్న ముడి సరుకుల ధరలు, వ్యయ భారాన్ని అధిగమించడానికి ఉత్పత్తుల ధరలు 6-7 శాతం పెంచనున్నట్లు ప్రముఖ ఎఫ్‌ఎంసిజి, బిస్కెట్ల తయారీ దిగ్గజం బ్రిటానియా ఇండస్ట్రీస్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ధరల పెరుగుదల నిర్ణయం ఉంటుందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. గత కొంతకాలంగా దేశంలో అధిక ద్రవ్యోల్బణం కారణంగా అమ్మకాలు తగ్గుతున్నాయని, త్వరలో సమస్యల నుంచి బయటపడగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతికూల సవాళ్ల మధ్య కంపెనీ లాభదాయకతను పునరుద్ధరించడానికి ధరల పెంపు, ఇతర వ్యయ నియంత్రణ చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో కంపెనీ గోధుమ పిండి ధర 20శాతం పెరిగిందని, ఇండస్ట్రియల్ ఫ్యూయెల్ 15శాతం, పామాయల్ ధరలు 5శాతం పెరిగాయని కంపెనీ పేర్కొంది. దీనివల్ల కంపెనీకి తయారీ భారం అధికమవుతోందని, అందుకే తమ ఉత్పత్తుల ధరలు మరోసారి పెంచనున్నట్లు వెల్లడించారు. కాగా సమీక్షించిన త్రైమాసికంలో కంపెనీ 337.44 కోట్ల రూపాయల నికర లాభాలను ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 389.55 కోట్ల రూపాయలతో పోలిస్తే ఇది 13.37 శాతం పడిపోయింది. అలాగే మొత్తం ఆదాయం 8.74 శాతం పెరిగి 3,700.96 కోట్ల రూపాయలకు చేరుకుంది.



# వాణిజ్యం


## ఎస్‌బిఐ నికర లాభం రూ.6,068 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం స్టాండెలోన్ పద్ధతిన రూ.6,068 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.6,504 కోట్లతో పోలిస్తే 7శాతం తగ్గింది. బ్యాంకు మొత్తం ఆదాయం కూడా స్వల్పంగా పడిపోయింది. గతేడాది ఇదే త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.77,347.17 కోట్లుగా నమోదు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 74,998.57 కోట్లకు చేరినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఎస్‌బిఐ పేర్కొంది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 5.32 శాతం నుంచి 3.91 శాతానికి తగ్గింది. స్థూల ఎన్‌పిఎలు కూడా 1.7 శాతం నుంచి 1.02 శాతానికి చేరినట్లు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది.





# బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులకు కేంద్ర మంత్రి వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ గట్టి హెచ్చరిక పంపారు. సర్కారీ మనస్తత్వాన్ని వదులుకోవాలని సూచించారు. ఇటీవలే బిఎస్‌ఎన్‌ఎల్ పునరుద్ధరణకు రూ.1.64 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీని ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిఎస్‌ఎన్‌ఎల్ సీనియర్ యాజమాన్యంతో మంత్రి సమావేశం నిర్వహించారు. 'ఆశించిన మేర మీరు పనిచేయాలి. లేదంటే ప్యాకప్ చెప్పుకోవాల్సిందే. ఈ విషయంలో మీకు ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఇక మీదట ఇది ఒక సాధారణ నియమం. పనిచేయడమా లేదంటే వెళ్లిపోవడమా' అని మంత్రి బిఎస్‌ఎన్‌ఎల్ టాప్ ఉద్యోగులకు తేల్చి చెప్పారు. ఎంతో పోటీతత్వంతో పనిచేయాలని సూచించారు. టాప్ ప్రైవేటు కంపెనీలతో పోటీపడాల్సి ఉంటుందన్నారు. పని చేయడం ఇష్టం లేని వారు స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని ఇంటికి పోవడమే. వారు విఆర్‌ఎస్ తీసుకోవడానికి ముందుకు రాకపోతే మేమే 56 జే నిబంధన వాడతాం అని మంత్రి పేర్కొన్నారు. బిఎస్‌ఎన్‌ఎల్ ఎక్స్ఛేంజ్‌లు, కార్యాలయాల్లో అపరిశుభ్ర వాతావరణాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. మెరుగ్గా పని చేయకపోతే ఉన్నతోద్యోగులను కూడా తొలగిస్తామని, ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని వారికి మంత్రి తేల్చి చెప్పారు.




# పెరిగిన పేటిఎం నష్టాలు




**ముంబై, ఆగస్టు 6:** డిజిటల్ పేమెంట్స్ సంస్థ, వన్ 97 కమ్యూనికేషన్స్ కన్సాలిడేటెడ్ నష్టాలు జూన్ త్రైమాసికంలో మరింత పెరిగి రూ.644 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే త్రైమాసికంలో సంస్థ నష్టాలు రూ.380 కోట్లుగా ఉన్నాయి. ఆదాయం 89 శాతం పెరిగి రూ.1,680కోట్లుగా నమోదైంది. గ్రాస్ మర్చండైజ్ విలువ రెట్టింపై రూ.3లక్షలకు చేరింది. నెలవారీ లావాదేవీలు నిర్వహించే యాక్టివ్ యూజర్ల సంఖ్య 49 శాతం పెరిగి 7.48 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. పోస్ట్‌పెయిడ్ లోన్లు సంవత్సరానికి 486 శాతం పెరగ్గా, పంపిణీ చేసిన రుణాల విలువ యేడాది క్రితం రూ.447 కోట్లతో పోలిస్తే 656 శాతం పెరిగి రూ.3,383 కోట్లకు చేరుకుంది. ముఖ్యంగా వ్యక్తిగత రుణాల వ్యాపారం బాగా పెరిగిందని పేటిఎం తెలిపింది. జూన్ త్రైమాసికంలో పేటిఎం రూ.5,554 కోట్ల రుణాలను మంజూరు చేసింది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో సంస్థ పంపిణీ చేసిన రుణాలు రూ.632 కోట్లతో పోలిస్తే రుణ వ్యాపారం ఎన్నో రెట్లు పెరిగింది. వార్షికంగా చూస్తే రుణాల పంపిణీ రూ.24 వేల కోట్లుగా ఉంటుందని పేటిఎం పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 92 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 114 |
| విత్ స్కిన్ | (with skin) | 165 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 188 |

# ఓలా విక్రయాలు డల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఎలక్ట్రిక్ వాహన విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ విక్రయాలు మరోసారి మందగించాయి. జూన్‌లో 5,874 వాహనాలు విక్రయించిన ఓలా సంస్థ, జులైలో కేవలం 3,426 యూనిట్లను మాత్రమే విక్రయించింది. గత నెలతో పోలిస్తే విక్రయాలు 42 శాతం తగ్గాయి. కొన్ని నెలలుగా విక్రయాలపరంగా అగ్రస్థానంలో నిలిచిన ఒకినావా ఆటో టెక్‌కు దూకుడుకు హీరో ఎలక్ట్రిక్ బ్రేకులు వేసింది. సేల్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ వెలువరించిన డేటాలో వెల్లడైంది. ఈ యేడాది ఏప్రిల్‌లో 12,691 వాహన విక్రయాలతో ఓలా ఎలక్ట్రిక్ అగ్రస్థానంలో నిలిచిన సంగతి విదితమే. మే నెల నుంచి ఆ కంపెనీ వాహన అమ్మకాలు పడిపోవడం మొదలయ్యాయి. దీంతో ఒకప్పుడు అగ్రస్థానంలో నిలిచిన ఆ కంపెనీ ఇపుడు నాలుగో స్థానానికి పడిపోయింది. ఇక జులై నెలకు సంబంధించిన విక్రయాల్లో హీరో ఎలక్ట్రిక్ అగ్రస్థానంలో నిలిచింది. 8,679 వాహనాలతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. గత నెలతో పోలిస్తే 14.5 శాతం విక్రయాలు పెరగడం విశేషం. ఇదే సమయంలో ఒకినావా ఆటో టెక్ 7,999 వాహనాలను విక్రయించింది. 6,106 వాహన విక్రయాలతో ఏంపియర్ మూడో స్థానంలో నిలిచింది. హీరో మోటోకార్ప్‌కు చెందిన ఏథర్ ఎనర్జీ సేల్స్ కూడా 68.6 శాతం వృద్ధితో 1,192 వాహనాలను విక్రయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.